అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :77 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 09 - నవంబర్- 2025

## ఏడు జన్మలెత్తినా లాలూలా మోదీ కుంభకోణాలు చేయలేరు




- ★ బిహార్ ఎన్నికలు- పూర్ణియాలో అమిత్ షా ప్రచారం
- ★ భారీ ఎన్నికల సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై విరుచుకుపడ్డారు.

ఢిల్లీ : బిహార్‌లో హోరాహోరీగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతల మాటల దాడులు

## గౌరవాన్ని కాపాడుకోని మోదీ- గాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది

బిహార్‌లో ప్రియాంక గాంధీ పర్యటన- మోదీ, బీజేపీపై వ్యాఖ్యలు




ఢిల్లీ : కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన గౌరవాన్ని కాపాడుకోవడం లేదని కాంగ్రెస్ నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఓవైపు ప్రధానమంత్రి అహింసకు నిలయమైన 'వందేమాతరం'ను కీర్తిస్తూనే, మరోవైపు నాటు తుపాకీల గురించి మాట్లాడుతున్నారని ఆమె అన్నారు. బిహార్‌లోని కతిహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రియాంక, ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్, మహాగర్?బంధన్? చేస్తున్నాయని తెలిపారు. కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, ఓటు హక్కుతో సహా పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడే పోరాటంగా వర్ణించారు. ప్రస్తుతం అది ముప్పులో ఉందని ఆమె పేర్కొన్నారు. "కాంగ్రెస్ పార్టీ, మహాగర్?బంధన్? నేడు పోరాడుతున్న యుద్ధం అప్పట్లో మహాత్మా గాంధీ పోరాడిన యుద్ధం లాంటిదే. నేటికీ, మేము మీ హక్కుల కోసం, సత్యం కోసం, ఒక సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. అది నరేంద్ర మోదీ సామ్రాజ్యం. నేడు, ఆయన ప్రజలను అణచివేయడం ద్వారా ఈ దేశాన్ని అదే విధంగా నడుపుతున్నారు. ఆయన పార్టీ వదంతులను, గాలివార్తలను వ్యాప్తి చేస్తోంది" అని ఆమె అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య ప్రక్రియను బలహీనపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు.

## చేపల వేట కోసం చెరువులోకి దిగిన రాహుల్ గాంధీ..

# ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు

- ❖ బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగిన రాహుల్ గాంధీ
- ❖ మత్స్యకారులతో కలిసి చేపలు పట్టి, అనంతరం సరదాగా ఈత కొట్టిన అగ్రనేత
- ❖ ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారని ప్రధాని చురక



ఢిల్లీ : కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకచోట మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవారు వస్తున్నారని, ఎన్నికల్లో మునిగిపోవడానికి ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ గాంధీ చేపలు పట్టేందుకు వెళ్లారు. ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకు సాహ్నీ నీళ్లలోకి దిగి వల వేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ కూడా నీళ్లలోకి దిగి మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. సరదాగా ఈత కొట్టారు. ఈ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి పలు హామీలు గుప్పించారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు




- ★ ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ
- ★ ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందన్న టీపీసీసీ చీఫ్
- ★ మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

- ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు.




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇవాళ (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు వేడుకలు చేసుకుంటున్నారు. ఎక్కడికక్కడ కేక్‌లు కట్ చేస్తూ టపాసులు పేలుస్తూ శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇప్పటికే పలువురు మంత్రులు, పార్టీల ముఖ్య నేతలు సహా సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు రేవంత్ రెడ్డికి బర్త్ డే విషెల్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ముఖ్యమంత్రి

## బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

- రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నారని రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ
- కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పు అని క్షమాపణ చెప్పి నాటి కాంగ్రెస్ పాలన చూసి ఓటేయాలని అడగాలి.



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి నిన్న గంటన్నర సేపు ప్రెస్ మీట్ చూసినవారికి రేవంత్ రెడ్డి మానసిక స్థితిపై సందేహం కలుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డదారులు తొక్కినా ఫలించకపోవడంతో ఆ ఫ్రస్టేషన్?లో గంటన్నరసేపు అడ్డమైన చెత్త వాగారని ఈ ప్రభుత్వం నడపడం మాకు చేతకావడం లేదని ముఖ్యమంత్రి మాటల్లో తేలిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నారని రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడిగారని ఎద్దేవా చేశారు. ఇవాల తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. మిగతా..2లో

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది: కవిత తీవ్ర విమర్శలు

- ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా అని కవిత ఫైర్
- కాలేజీ యాజమాన్యాల తాట తీస్తామనడం దారుణమని విమర్శ
- మాట తప్పింది మీరు, బంద్‌కు కారణమూ మీరేనని ఆరోపణ




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు.

## వర్షం కారణంగా ఐదో టీ20 రద్దు... సిరీస్ టీమిండియాదే!

- ఆస్ట్రేలియాతో ఐదో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దు
- 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా
- వర్షంతో నిలిచిపోయే సమయానికి భారత్ స్కోరు 4.5 ఓవర్లలో 52/0
- భారత ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ దూకుడైన ఆరంభం
- ఈ సిరీస్‌లో వర్షం కారణంగా రద్దయిన రెండో మ్యాచ్ ఇది
- ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్‌లో భారత్ ఘనమైన రికార్డు కొనసాగింపు



ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత జట్టు 2-1 తేడాతో కైవసం చేసుకుంది. నేడు కీలకమైన ఐదో టీ20 మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియంలో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో వర్షం, పిడుగుల కారణంగా ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మిగతా..2లో

## దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఏపీదే




- ★ గత ఐదేళ్లలో విపరీతంగా ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.
- ★ దీని విలువ రూ. 5 వేల కోట్ల ఉంటుందన్నారు.
- ★ దాదాపు లక్షా 30 వేల ఎర్రచందనం చెట్లు నరికేశారని వివరించారు.
- ★ స్మగ్లింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు.

## నా ఆట చూపిస్తా... బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై

# కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వీరికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వ్యాఖ్యలు చేశారు.



కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవరు ఎవరికి బ్రదర్స్ అని ప్రశ్నించారు.

హైదరాబాద్, నవంబర్ 8: కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో చూపిస్తానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదల గూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్ద బ్రదర్ కేసీఆర్, తర్వాత చిన్న బ్రదర్ హరీశ్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలకే తాము బ్రదర్స్ అని చెప్పుకొచ్చారు. మునుగోడులో భారత సైనికులను చైనా సైనికులు కొట్టారని కేసీఆర్ అంటే.. జూబ్లీహిల్స్‌లో భారత సైనికులను ముడ్డి మీద తన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని... అసలు పాకిస్థాన్ ఉగ్రవాదులను భారతదేశం ఏం చేసిందో ప్రపంచం అంతా లైవ్‌లో చూసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారు

- అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో భక్త కనకదాస కాంస్య విగ్రహావిష్కరణ
- రాష్ట్ర పండుగగా కనకదాసు జయంతి
- వేలాదిగా తరలివచ్చిన కురబ సామాజిక వర్గీయులతో నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్




మంత్రి నారా లోకేశ్? చెప్పారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో భక్త కనకదాస కాంస్య విగ్రహ ఆవిష్కరణ, 538వ జయంతి కార్యక్రమానికి నారా లోకేశ్? ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో

అమరావతి : భైరవానితిప్ప జలాశయానికి నీరు తెచ్చే కాలువ పనులు కూటమి ప్రభుత్వంలోనే పూర్తి చేస్తామని

మొదటి పేజీ తరువాయి

# 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వండి'
# సీఎం చంద్రబాబు ఆదేశం

పనిచేసిన కార్యకర్తలను కూడా కలుపుకొని వెళ్లాలని సూచనలు చేశారు. ఎవరైనా పాల్గొనకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వివరణ తీసుకోవాలని, తన దృష్టికి తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి ఉన్న నిధుల కొరతపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## గౌరవాన్ని కాపాడుకోని మోదీ- గాంధీ చేసిన
## పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది

"నేడు, మహాత్మా గాంధీ పోరాడిన హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. అత్యంత ముఖ్యమైన హక్కుల్లో ఒకటి ఓటు హక్కు. నేడు, రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ తమ శాయశక్తులా ప్రయత్నించింది. వారు ఓట్ల దొంగతనం చేయడం ప్రారంభించారు" అని ఆమె జోడించారు. ఎన్డీఏ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకు అప్పగిస్తోందని ఆమె విమర్శించారు. మహిళలకు రూ.10,000 లంచం ఇచ్చి ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ భావిస్తోందని ఆరోపించారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగగా, దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి. అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న మన ముఖ్యమంత్రికి భగవంతుడు గట్టి బలం, సంకల్పం అందించాలి. ఈ రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి ఇవ్వాలి' అని ఆకాంక్షించారు.

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది: కవిత తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

## వర్షం కారణంగా ఐదో టీ20 రద్దు...
# సిరీస్ టీమిండియాదే!

దీంతో సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న భారత్ విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కేవలం 4.5 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 52 పరుగులు జోడించారు. అభిషేక్ శర్మ 13 బంతుల్లో 23 పరుగులు (ఒక ఫోర్, ఒక సిక్సర్), శుభ్‌మన్ గిల్ 16 బంతుల్లో 29 పరుగులు (6 ఫోర్లు) చేసి అజేయంగా నిలిచారు. భారత్ భారీ స్కోరు చేసేలా కనిపించిన దశలో వర్షం మొదలైంది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు కూడా రావడంతో ఆటను నిలిపివేశారు. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో, మైదానం ఆటకి అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షార్పణం అయింది. రెండో మ్యాచ్ లో ఆస్ట్రేలియా గెలవగా, ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌లలో భారత్ అద్భుత విజయాలు సాధించి 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, ఇప్పుడు చివరి మ్యాచ్ కూడా రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందారు. ఈ సిరీస్ విజయంతో ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్‌లలో తమ ఘనమైన రికార్డును భారత్ కొనసాగించింది. గత 17 ఏళ్లుగా ఆస్ట్రేలియా గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ ను కూడా కోల్పోలేదు.

## రూ.50వేల పెట్టుబడితో
## పుట్టగొడుగుల సాగు- ఏటా రూ.7 కోట్ల రాబడి

పుట్టగొడుగుల సాగులో అదరగొడుతున్న రైతు- ఏటా భారీగా లాభాలు

హరియాణాలోని కురుక్షేత్రకు చెందిన ఓ వ్యక్తి పుట్టగొడుగుల సాగులో అదరగొడుతున్నాడు. 11 ఏళ్ల క్రితం రూ.50,000 పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించి, ఇప్పుడు ఏటా రూ.7 కోట్ల వార్షిక టర్నోవర్ సాధిస్తున్నాడు. చదివింది ఎనిమిదో తరగతే అయినా తన తెలివితేటలతో పుట్ట గొడుగుల సాగులో మంచి లాభాలను గడిస్తున్నాడు. ఈ క్రమంలో మష్రూమ్ పెంపకంలో రాణిస్తున్న యద్వీందర్ సింగ్ గురించి ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం.

డంకీ రూట్?లో విదేశాలకు వెళ్లాలనుకుని!

కురుక్షేత్ర జిల్లాలోని తల్హేరి గ్రామానికి చెందిన యద్వీందర్ సింగ్ ఎనిమిదో తరగతి వరకు మాత్రమే చదివాడు. 2006లో డంకీ రూట్?లో కొరియా వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే దారి మధ్యలో సమస్యలు ఎదురవ్వడంతో వెనక్కి తగ్గాడు. దీంతో దేశంలోనే ఉండిపోయాడు. (విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే డంకీ రూట్ అని పిలుస్తారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు తీసుకుంటారు). అక్రమంగా విదేశాలకు వెళ్లాలనుకున్న యద్వీందర్ ఆగిపోవడమే, అతడి జీవితాన్ని సమూలంగా మార్చేసింది. పుట్టగొడుగుల సాగును ప్రారంభించేటట్లు చేసింది.

యద్వీందర్ సింగ్? పుట్టగొడుగుల బిజినెస్?

2008లో యద్వీందర్ తమ గ్రామంలోని పుట్టగొడుగుల ఫార్మ్?లో పనిచేయడం ప్రారంభించాడు. అప్పుడు అతడి జీతం నెలకు రూ.3,200. అక్కడ పనిచేస్తున్నప్పుడు పుట్టగొడుగుల పెంపకంలో యద్వీందర్ నైపుణ్యం సాధించాడు. ఈ క్రమంలో సూపర్ వైజర్?గా పదోన్నతి పొందాడు. ఆ తర్వాత తానే సొంతంగా పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. ఆపై ఉద్యోగాన్ని మానేసి సొంతంగా మష్రూమ్ సాగు చేపట్టాడు. 2014లో మూతపడిన తన కోళ్ల ఫామ్?లో రూ.50వేలు పెట్టుబడితో మష్రూమ్ సాగును మొదలుపెట్టాడు. ఈ 11 ఏళ్ల కాలంలో అంచెలంచెలుగా ఎదిగి పుట్టగొడుగుల పెంపకం ద్వారా మంచి ఆదాయాన్ని అర్జిస్తున్నాడు. ప్రస్తుతం పుట్టగొడుగుల సాగు ద్వారా ఏటా రూ.7 కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాడు. అయితే ఈ సాగులో యద్వీంజర్?కు సక్సెస్ అంత ఈజీగా రాలేదు. చాలా ఆటుపోట్లు, సవాళ్లను ఎదుర్కొన్నాడు.

యద్వీందర్ సింగ్? పుట్టగొడుగుల బిజినెస్?

"2006లో డంకీ రూట్ ద్వారా విదేశాలకు వెళ్లాలని అనుకున్నాను. కానీ ప్రయాణం మధ్యలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను. అందువల్ల స్వదేశానికి తిరిగి వచ్చాను.

# కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారు

మొదటి పేజీ తరువాయి



అధికారికంగా తొలి జయంతిని కళ్యాణదుర్గంలో నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన కురబ సామాజిక వర్గీయులతో నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్?, బీసీ వర్గీయుల అభివృద్ధికి పెద్దపీట వేశామని చెప్పారు. బీటీ ప్రాజెక్టును ప్రారంభించింది తామేనని, పూర్తి చేసేది కూడా తామేనని రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రాంత రైతులకు హామీ ఇచ్చారు. కరవుసీమలో కార్లు పరుగులు పెట్టించిన చరిత్ర టీడీపీదని లోకేశ్? తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. కురబ సోదరులు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారని, వారిని ఎప్పుడూ తన గుండెల్లో పెట్టుకుంటానని చెప్పారు.

### కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారు: నారా లోకేశ్

భక్త కనకదాస ప్రజలను చైతన్యం చేయడానికి ఎన్నో కీర్తనలు పాడారని లోకేశ్ అన్నారు. కనకదాస జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని తెలిపారు. నందమూరి బాలకృష్ణ మూడు సార్లు గెలిపించి అసెంబ్లీకి పంపిన గొప్ప నేల అనంతపురమన్న లోకేశ్, మా జీవితాంతం అనంతపురం నేలకు రుణపడి ఉంటామన్నారు. కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారని, 2019 నుంచి 2024 వరకు చీకటి రాజ్యం చూశామని తెలిపారు. చేయాల్సిన అన్నీ పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నామన్న లోకేశ్, కురబలకు గతంలో అనేక కమ్యూనిటీ భవనాలు నిర్మించామని గుర్తు చేశారు. ఆదరణ పథకం కింద కురబలకు పనిముట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్న ఆవుల కోసం ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కురబలకు అవసరమైన షెడ్ల ఏర్పాటుపై పవన్‌తో చర్చిస్తానని లోకేశ్ అన్నారు. భైరవానితిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీనే, పూర్తి చేసేది కూడా టీడీపీనే అని మరోసారి స్పష్టం చేశారు. "కనకదాస జయంతిని ఈరోజు నుంచి ప్రభుత్వ పండుగగా నిర్వహించుకోవడం జరుగుతుంది. కనకదాస తన పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారు. ఆయన జీవితం మన అందరికీ ఒక స్ఫూర్తి. ఆయన చూపించిన మార్గం సమాజానికి ఆదర్శం". - నారా లోకేశ్, మంత్రి

బీసీలకు పెద్దపీట వేసి రాజకీయ అధికారం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని మంత్రి సవిత చెప్పారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో తన తండ్రి రామచంద్రారెడ్డి పద్నాలుగు శాఖలకు మంత్రిగా పనిచేసిన రికార్డు నేటికీ అలాగే ఉందన్నారు. కురబ సామాజిక వర్గమైన తన తండ్రికి రాజకీయ అధికారం ఇచ్చి పెద్దపీట వేసి మంత్రిని చేసిన గొప్ప పార్టీ టీడీపీ మాత్రమేనని ఆమె తెలిపారు. మరోవైపు భక్త కనకదాస జయంతి సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగానూ మంత్రి నారా లోకేశ్? శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా సమాజ చైతన్యానికి ఎంతో కృషిచేశారని లోకేశ్? కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారన్నారు. కళ్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి కనకదాస జయంతిలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని లోకేశ్? ట్వీట్ చేశారు.

# దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఏపీదే

మొదటి పేజీ తరువాయి



తిరుపతి, నవంబర్ 08: దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్ నుంచే వెళ్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యా వెల్లడించారు. పొరుగునున్న నేపాల్‌లో సైతం శేషాచల అడువుల్లో పెరిగిన ఎర్రచందనం పట్టుబడిందని తెలిపారు. శనివారం తిరుపతిలోని మంగళంలో ఎర్రచందనం గోడౌన్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రేడ్ల వారీగా ఎర్రచందనం వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లు విపరీతంగా ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందన్నారు. దీని విలువ రూ. 5 వేల కోట్లు ఉంటుందని స్పష్టం చేశారు. దాదాపు లక్షా 30 వేల ఎర్రచందనం చెట్లు నరికేశారని వివరించారు. స్మగ్లింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. ఎర్రచందనం చెట్లను మనమే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సూచించారు. అందుకోసం అధికారంలోకి రాగానే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఏపీ, కర్ణాటక మధ్య ఒప్పందం అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఏ రాష్ట్రంలో ఎర్రచందనం పట్టుబడినా.. దానిని మనకే అప్పగించేలా ఒప్పందం ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అంతకుముందు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతంలో ఉన్నతాధికారులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం పర్యటించారు. తిరుపతి కొండల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్ష జాతి.. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురు తదితర మొక్కలను పరిశీలించి.. అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్దనున్న వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతాన్ని బైనాక్యులర్స్‌తో ఆయన పరిశీలించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధించేందుకు చేపడుతున్న చర్యలు, ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ సిబ్బంది చేపడుతున్న కుంబింగ్ వివరాలను ఉన్నతాధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పవన్ కల్యాణ్ మొక్కలు నాటారు.

# ఏడు జన్మలెత్తినా లాలూలా మోదీ కుంభకోణాలు చేయలేరు

మొదటి పేజీ తరువాయి

మరింత తీవ్రమయ్యాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం పూర్ణియాలో జరిగిన భారీ ఎన్నికల సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై విరుచుకుపడ్డారు. సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు ఇద్దరూ కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. "బిహార్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలా? లేక అవినీతి, కుటుంబ రాజకీయాలకు ఓటు వేయాలా? అన్నది ఇప్పుడు నిర్ణయించే సమయం వచ్చింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని అక్రమ వలసదారుల అడ్డాగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తాం. వారిని వారి దేశాలకు పంపిస్తాం" అని అమిత్ షా తెలిపారు. తేజస్వీ యాదవ్ ఇటీవల ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ అమిత్ షా కౌంటర్ ఇచ్చారు. "ఏడు జన్మలెత్తినా మోదీ లాలూ ప్రసాద్ యాదవ్‌లా కుంభకోణాలు చేయలేరు. లాలూ రైల్వేలో చేసిన అవినీతిని దేశం మరచిపోలేదు. కానీ మోదీ ప్రజల కోసం పనిచేస్తున్నారు, దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు" అని తెలిపారు. బిహార్‌లో 160 స్థానాల్లో ఎన్డీఏ విజయం సాధించి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో సగం ప్రాంతం కాంగ్రెస్%-%ఆర్జేడీ కూటమికి తలుపులు మూసేసిందని అన్నారు. మరోవైపు, రాహుల్ గాంధీ ఆరోపణలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, "బిహార్‌లో ఓట్ల చోరీ జరుగుతోందని రాహుల్ గాంధీ అంటున్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారం. నిజంగా ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని సంప్రదించండి" అని సూచించారు. కాంగ్రెస్‌పై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం లేదు. అందుకే తప్పుడు ఆరోపణలతో ఓటర్లను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. కులం, మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోంది" అని దుయ్యబట్టారు. రక్షణ దళాలను రాజకీయాల్లోకి లాగొద్దని రాహుల్ గాంధీకి హితవు పలికారు. బిహార్ ఎన్నికల మొదటి దశలో 65 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదుకావడంతో అన్ని పార్టీలూ రెండో దశకు బరిలోకి



దిగాయి. ఈ క్రమంలో నాయకుల మాటల సమరం మరింత వేడెక్కింది. ఒకవైపు ఎన్డీఏ అభివృద్ధిని ప్రధాన అజెండాగా తీసుకుంటే, మరోవైపు మహాగర్?బంధన్ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతు సమస్యలను ప్రధానంగా ఎత్తి చూపుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సీమాంచల్ ప్రాంతం ముస్లిం జనాభా ఎక్కువగా ఉండటంతో, చొరబాటుదారుల అంశాన్ని ప్రస్తావించడం ఎన్నికల వ్యూహాత్మక కదలికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

మొదటి పేజీ తరువాయి

2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటేయమని అడిగారు. ఆనాడు టీడీపీలో ఉండి వైఎస్?ఆర్ పావురాల గుట్టలో పావురం అయ్యాడు అని ఎలా అన్నావని ప్రశ్నించారు. ఆరోజు కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పు అని క్షమాపణ చెప్పి నాటి కాంగ్రెస్ పాలన చూసి ఓటేయాలని అడగాలి.

మావోయిస్టుల వరుస లొంగుబాట్లు.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

### నోరు తెరిస్తే అబద్ధాలు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని అప్పుల విషయంలో సీఎందో మాట భట్టి విక్రమార్క మరో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏది పడితే అది మాట్లాడటానికి రేవంత్ రెడ్డి దారిన పోయే దానయ్య కాదని ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అన్నారు. కేసీఆర్ పాలనలో మొత్తం చేసిన అప్పులు 2,80,000 కోట్లు అని పార్లమెంట్లో బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎందుకు తిరోగమనం పాలవుతోందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేధింపులు, భూదందాల వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిందన్నారు. వీటిపై రివ్యూ చేసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి తినే కంచంలో ఊంచే రకం అని హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కట్టిన కమాండ్ కంట్రోల్ రూమ్, సచివాలయంలో కూర్చునేది నువ్వే కదా రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు మల్లన్న సాగర్ ద్వారా మూసీకి



తెస్తానని చెప్పింది నువ్వే కదా? అని నిలదీశారు. హైదరాబాదుపై కేసీఆర్ ముద్రను చెరపడం నీ జేజమ్మతో కూడా కాదని జూబ్లీహిల్స్ ప్యాలెస్ కిటికీలో నుండి చూస్తే నీకు కనపడే తీగల వంతెన కట్టింది కేసీఆర్ కాదా? అన్నారు. నాలాల్లో పూడిక తీయకపోవడం వల్ల హైదరాబాదులో వరదలు వచ్చాయని వరదలకు కారణం రేవంత్ రెడ్డే అన్నారు.

### బీఆర్ఎస్‌కు సొంత వ్యూహం లేదు.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కీలక వ్యాఖ్యలు

ఉద్యోగాల నోటిఫికేషన్లపై ఊకదంపుడు ఉపన్యాసమే తప్ప ఏమి లేదని అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక నోటిఫికేషన్ అయినా ఇచ్చావా రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. రుణమాఫీ, రైతుబంధు మీద చర్చిద్దాం అంటే ఒక్కరోజు అసెంబ్లీ పెట్టి పారిపోయాడు ఈ ముఖ్యమంత్రి మీరని ఇప్పుడు పది రోజులు అసెంబ్లీ పెట్టు. ఆరు గ్యారెంటీలపై చర్చిద్దామన్నారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ఈ ముఖ్యమంత్రి ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడం లేదన్నారు. కామారెడ్డిలో వరద బాధితులకు ఒక రూపాయి అయినా విడుదల చేశారా? ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు అడిగినందుకు ప్రైవేట్ కాలేజీలపై దాడులు చేస్తారా? అని మండిపడ్డారు. ఫీజు బకాయిలపై బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డి? అని సవాల్ విసిరారు. పోయిన నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద కాంట్రాక్టర్లకు విడుదల చేసిన బిల్లులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హర్యానా, మహారాష్ట్ర, బీహార్ ఎన్నికల ముందు పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులను ఈ ప్రభుత్వం విడుదల చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులను బ్లాక్మెయిల్ చేసి భయపెడుతున్నారుని దొంగే దొంగ అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు.

పత్తి కొనుగోళ్లపై పరిమితి ఎత్తేయండి.. సీసీఐకి మంత్రి తుమ్మల రిక్వెస్ట్

### వారిది ఫెవికాల్ బంధం:

కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం అని ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదని ప్రశ్నించారు. బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్స్ జరిగాయని గుర్గావ్?లో భట్టి విక్రమార్క ఇల్లు, ఆయన అత్తగారిల్లు ఉంది. ఈ విషయం ఎందుకు బయటకు రాలేదు. బీజేపీకి కాంగ్రెస్ కి మధ్యలో ఉన్న ఒప్పందం ఏమిటి? అని ప్రశ్నించారు. పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు. ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్మెంట్ ఇవ్వలేదన్నారు. బీజేపీతో రేవంత్ రెడ్డికి చీకటి ఒప్పందాలు ఉన్నాయన్నారు.

# జూబ్లీహిల్స్ తీర్పు మేలుకొలుపు కావాలె

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలు రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రధానంగా రెండేండ్ల రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికల తీర్పు దిక్సూచి కానున్నది. పాలనా వైఫల్యాలు, కుమ్ములాటలు, అనైక్యత, అవినీతి ఆరోపణలు, బుల్డోజర్ కూల్చివేతల నేపథ్యంలో ఈ ఎన్నికలు రాష్ట్ర మంత్రిమండలి భవితవ్యంతో ముడిపడి ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తున్నది. జూబ్లీహిల్స్‌లో మూడు దఫాలు గెలిచి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి, అన్ని వర్గాల మన్ననలు పొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉప ఎన్నికలు వచ్చాయి. సాధారణ పరిస్థితుల్లో ఎమ్మెల్యే చనిపోతే సానుభూతితో ఏకగ్రీవం చేయాలనే వాదన వస్తున్నది. మానవతా దృక్పథం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధి కావడంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. గోపీనాథ్ సేవలకు గుర్తుగా బీఆర్ఎస్ పార్టీ ఆయన సతీమణి సునీతను పోటీలో నిలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిలు ప్రధాన పార్టీల వారు కాగా, ఇతర అభ్యర్థులూ బరిలో ఉన్నారు. హైదరాబాద్‌కు గుండెకాయ: జూబ్లీహిల్స్ హైదరాబాద్‌కు గుండెకాయ వంటిది. సకల సమాహారాల సమ్మేళనంగా ఉన్నది. ఒకవైపు మిద్దెలు, మేడలు. మరోవైపు బస్తీలు, కాలనీలున్నాయి. ప్రముఖుల నివాస ప్రాంతమే కాకుండా సామాన్య ప్రజలకు ఆలవాలంగా నిలుస్తున్నది జూబ్లీహిల్స్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. అందులో భాగంగానే అభివృద్ధిలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపింది. ప్రధానంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రహదారులతో పాటు గల్లీల్లోనూ సిమెంట్ కాంక్రీట్ రోడ్లు వచ్చాయి. ఫ్లై ఓవర్లు, పేదల కోసం రెండు పడక గదులను నిర్మించింది. మెట్రో రైలు వచ్చింది. రూ.900 కోట్లతో ఎయిమ్స్ తరహాలో టిమ్స్ నిర్మాణం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డలో మొదలైంది. దేశంలో తొలిసారిగా బోరబండలో దళితుల కోసం సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఏర్పాటైంది. పార్కుల సుందరీకరణ, మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలతో జూబ్లీహిల్స్ అన్నివిధాలుగా అభివృద్ధి చెందింది. గోపీనాథ్ పనితీరు వల్ల ఆయన మూడుసార్లు అక్కడ గెలిచారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా గోపీనాథ్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ముందునిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపుతో ఈ నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. అయినా, తన పోరాట పంథాతో గోపీనాథ్ ముందుకుసాగారు. ఆయన మరణం తర్వాత ఉప ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆ నియోజకవర్గంపై దృష్టి సారించింది. హడావుడిగా శంకుస్థాపనలు మొదలయ్యాయి. గత రెండేండ్లుగా ఏ మాత్రం పట్టించుకోకపోయినా ఇప్పుడు మాత్రం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు దూరంగా పాలన: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. అభివృద్ధి పూర్తిగా పడకేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలైన దళితబంధు, బీసీ బంధు రద్దయ్యాయి. బతుకమ్మ చీరల పథకాన్ని ఎత్తేసింది. ముస్లింలకు రంజాన్ కానుకలు, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు నిలిపివేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీని గాలికి వదిలేసింది. బీఆర్ఎస్ తెచ్చిన ఆసరా పింఛన్లు మాత్రమే లబ్ధిదారులకు వస్తున్నాయి. వాటిని రెట్టింపు చేస్తామన్న కాంగ్రెస్ హామీ బూటకమైంది. రెండు పడక గదుల ఇండ్లను రద్దు చేసింది. పేదల ఇండ్లను కూల్చివేసేందుకు హైడ్రాను దించింది. ఇందిరమ్మ ఇండ్ల జాడలేదు. జూబ్లీహిల్స్ సహా అన్ని నియోజకవర్గాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి.వాటి పునరుద్ధరణ లేదు. కొత్త రోడ్ల నిర్మాణం జరగడం లేదు. కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు పథకాలను అటకెక్కించింది. మరోవైపు పాలన గతంలో ఎప్పుడూ లేనంత అధ్వాన్నంగా మారింది. కమీషన్లు, లం చాలు, పైరవీలు లేనిదే

## ఘనంగా సి ఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మ%శీ%త్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి వారునిండునూరేళ్లుఅష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించాలని కోరిన ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి . ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యాసురేష్నాయక్,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి, రమేష్, కిరణ్, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

### అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి

### జిల్లాలో ఎక్కడా గన్నీ సంచుల కొరత లేదు.

### ధాన్యం కొనుగోలు కోసం గన్ని సంచుల సరఫరాపై పత్రిక ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్



**అక్షర విజేత ఖమ్మం :** ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ -2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్ని సంచులు అందించడం జరుగుతుందని, రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ఘనంగా ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ లు పాల్గొని ప్రత్యేకంగా 57 కిలోల కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అన్నివర్గాల ప్రజల ఆశీస్సులు ఉన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని గట్టి బలం, సంకల్పం అందించి ఈ రాష్ట్రానికి ప్రజలకు మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆ బగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ, రెడ్డి శ్రీనివాస్, గధ్వల అంజి, రమేష్, శేఖర్ యాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత ఖమ్మం:-** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) 75 చెక్కులను సుమారు ఇరవై ఏడు లక్షల యాభై వేల రూపాయల విలువ చెక్కులను ఖమ్మం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెక్కులను డాక్టర్ తుమ్మల యుగంధర్ తన చేతుల మీదుగాఖమ్మంనియోజకవర్గంలోని డివిజన్ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, మండల నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి చెక్కులను స్వయంగా అందజేయమని కార్పొరేటర్లు, నాయకులను కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ ప్రజలకు మరింత చేరువ అవుతుందని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి శరత్ పల్లెబోయిన చంద్రం ఖమ్మం మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , నాగండ్ల దీపక్ చౌదరి,మండల ఇంచార్జి వాంకుడోత్ దీప్ల నాయక్ , నగర నాయకులు మహమ్మద్ ఆశ్రిఫ్ ఖాదర్ బాబా మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## గజ వాహనంపై అనంతపద్మనాభుడు

### పెద్ద ఎత్తున గజ వాహన సేవలో పాల్గొన్న భక్తులు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కార్తీక మాసం జాతర ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న అనంతగిరి కొండలలో వెలిసిన అనంత పద్మనాభ స్వామి శుక్రవారం గజ వాహన సేవలో దర్శనం ఇచ్చాడు. భక్తులు మెట్ల మార్గంలో గుండంలో స్నానం ఆచరించి స్వామివారినీ దర్శనం చేసుకున్నారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో వివిధ గ్రామాలకు చెందిన భజన భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంత పద్మనాభుని దర్శించుకోవడం వల్ల తమ తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం లో తొలి సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ప్రారంభం



తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4డి ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ మెషిన్.





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం మరియు పరిసర జిల్లాల్లో క్యాన్సర్ చికిత్స కోసం ప్రత్యేక ఆసుపత్రి లేకపోవడంతో, రోగులు ఇప్పటివరకు హైదరాబాద్ లేదా విజయవాడకు వెళ్లి చికిత్స పొందాల్సి రావడాన్ని దృష్టి లో పెట్టుకొని, జెమ్ కేర్ సంస్థ , జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను ఖమ్మంలో ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4డి ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ మెషిన్ ను జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఖమ్మం లో (ఆరోగ్య హాస్పిటల్ ప్రాంగణంలో) అందుబాటులోకి తెచ్చామన్నారు . ఇది ప్రపంచ స్థాయిలో అత్యాధునిక రేడియేషన్ ట్రీట్ మెంట్ టెక్నాలజీలలో ఒకటిగా నిలుస్తుందని, అదేవిధంగా అధునాతన పెట్ -సీటి స్కాన్ కూడా ఏర్పాటు చేశామని దీని ద్వారా ఖచ్చితమైన నిర్ధారణ తో , వైద్యులు ఖచ్చితత్వం తో చికిత్సను అందించగలుగుతారని డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి వివరించారు. ఆరోగ్య హాస్పిటల్స్ , చైర్మన్ డాక్టర్ సుమంత్ బాబు.ఏం , %ొ%, మాట్లాడుతూ ఖమ్మం లో క్యాన్సర్ సేవలు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ధనార్జనే లక్ష్యంగా కాకుండా, సేవ భావంతోనే వైద్యం అందిస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలకు ప్రాముఖ్యత ఇస్తామని అన్నారు. ప్రపంచ స్థాయి వైద్యానికి ఏ మాత్రం తీసిపోకుండా పేద, ధనిక తావులేకుండా చికిత్సలు అందించడమే మా లక్ష్యం అన్నారు. అనంతరం జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ అండ్ హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ రేడియేషన్ ఆంకాలజి డాక్టర్ సుధాకర్ కె మాట్లాడుతూ ... క్యాన్సర్ కు అవహగానే ప్రధమ ఆయుధం అని ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయవచ్చని ఆయన అన్నారు. అవగాహన లేమి వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వలన చాలామంది రోగులు మూడో లేదా నాలుగో దశలో మాత్రమే ఆసుపత్రులకు వస్తున్నారు , దీనితో వారికిచికిత్సకష్టతరమవుతుందని , ఇకపై ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందన్నారు .ప్రతి జిల్లాలో తరచూ స్క్రీనింగ్ క్యాంపు లు ఏర్పాటుచేసి ప్రజల్లో మరింత అవగాహనా పెంపొందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు అనంతరం జెమ్ కేర్ సంస్థ కర్నూల్ సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫీజిషన్ అండ్ డాక్టర్ ఎస్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ ..ఇది ఖమ్మం లో తొలి సమగ్ర క్యాన్సర్ కేంద్రంగా నిలుస్తుందన్నారు. స్టేట్ -అఫ్ -ది -ఆర్ట్ ఫెసిలిటీస్ , కటింగ్ -ఎడ్జి-టెక్నాలజీ , అనుభవజ్ఞులైన వైద్య బృందం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాల కు ఏమాత్రం తీసిపోకుండా క్యాన్సర్ సేవలను అందిస్తామని తెలిపారు . అతి త్వరలో కర్నూల్ లో సైతం ప్రారంభిచనున్నట్లు తెలిపారు .అనంతరం సంస్థ సి ఓ ఓ శ్రీకాంత్ నంబూరి, సి యం ఓ దినేష్ డి లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ రోగి-కేంద్రిత దృక్పథంతో పనిచేస్తుందని, ఆధునిక సాంకేతికతను ప్రతి ప్రాంతానికి చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నగరాల్లో ఇలాంటి సమగ్ర క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. మరిన్ని వివరాలకు : సాయి %-% 96765 87770 సంప్రదించాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పాపన్నపేట నేతల సందడి మాగంటి సునీతకు మద్దతుతో ప్రచారం వేగం




**అక్షయ విజేత మెదక్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో ప్రచారంలో ఉత్సాహం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలో మెదక్ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పాపన్నపేట మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హైదరాబాదుకు చేరుకుని మాగంటి సునీతకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీలు, అపార్ట్‌మెంట్‌లు, మార్కెట్లు, ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ ఇంటి ఇంటికీ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారంలో పాల్గొన్న పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల నమ్మకం అంటే వాగ్దానాలు కాదు, చేసిన పనుల బలం. రాష్ట్రంలో నీరు, విద్యుత్, సంక్షేమం, పేదల అభివృద్ధి కోసం అమలు చేసిన పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పును తెచ్చాయి. దీనిని కొనసాగించాలంటే మాగంటి సునీత గెలవాలి” అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ ద్వారా పట్టణాలకే కాదు, గ్రామాలకు కూడా శుద్ధమైన నీరు చేరిందని, రైతు బంధు రైతు బీమా పథకాలు ఆర్థిక భరోసా కలిగించాయని వివరించారు. మండల నాయకులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల్లో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ చర్యలు ప్రజల స్థాయిని మెరుగుపరిచినట్లు చెప్పారు. మహిళా శ్రేయస్సు కోసం జరుగుతున్న పథకాల వల్ల అనేక కుటుంబాల్లో ఆర్థికబలం పెరిగిందని తెలిపారు. “ఇంటి ఖర్చు, పిల్లల చదువు, వైద్యం ప్రతి విషయంలో ప్రభుత్వం నిలబడి సహాయం చేసింది. అలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ బలపరచడం ప్రజల బాధ్యత” అని నాయకులు పేర్కొన్నారు. ప్రచారంలో మహిళల స్పందన విశేషంగా కనిపించింది. మాగంటి సునీత మహిళా నాయకత్వం, సున్నితమైన ప్రవర్తన, ప్రజల్లో కలిసిపోయే ధోరణి తమకు దగ్గరగా అనిపిస్తోందని పలువురు పేర్కొన్నారు. యువత కూడా ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ, డిజిటల్ వేదికల ద్వారా ప్రచారం సందేశాలను విస్తరింపజేస్తోంది. ప్రచారం కోసం రూపొందించిన బృందాలు ప్రాంతాల వారీగా విభజించబడి, ప్రతి ఇల్లు చేరి ఓటు విలువను వివరించారు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పాపన్నపేట మండల నాయకులు జగన్, సాయి రెడ్డి . అనిల్ రెడ్డి , బాబా గౌడ్, మల్లేశం, వెంకటేశం, నవీన్ గౌడ్, సాయి రెడ్డి, సామెల్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరకాల పట్టణ కేంద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల నియోజవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మరియు పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యంగా “ప్రజల పాలన %-% ప్రజా సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు,పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం,కళ్యాణ లక్ష్మి,రైతు రుణ మాఫీ,రైతు భరోసా,తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6కిలోలు సన్న బియ్యం, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి,”200 యూనిట్ ఉచిత విద్యుత్,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు”ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డులు, కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన వంటి వివిధ అనేక సంక్షేమపథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని,ఆయనకు దీర్ఘాయుష్మత్త్వం కలగాలని కోరుకుంటున్నాము” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ జన సమితి సదస్సు. హాజరుకానున్న కోదండరాం






**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అనే అంశంపై తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఈరోజు సూర్యాపేట పట్టణంలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించనున్నట్లు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సామాజిక తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన లక్ష్యం గా ఏర్పడిన ఏర్పడిన తెలంగాణ జన సమితి ఆవైపుగా ప్రజలను చేతన అంతులు చేస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్నదని ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్లు సామూహిక తెలంగాణకు ఒక అడుగుల ఉంటాయని ఆ రిజర్వేషన్ సాధన కొరకు ఇప్పటికే వివిధ రూపాల్లో ఉద్యమాల్లో పాల్గొంటున్న తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ చంద్రకుమార్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం . రాష్ట్ర ఉపాధ్యక్షులుప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తదితరులు ప్రసంగించనునట్లు ఆయన తెలిపారు జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు

## ఆటో బైక్ ను ఢీకొనడంతో ఒకరు మృతి మరొకరికి గాయాలు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్

### చనిపోయిన వ్యక్తికి నలుగురు కూతుర్లు, ఒక కొడుకు



**అక్షర విజేత ఏదుల :** వనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని అనంతపురం గ్రామానికి చెందిన బోయ రాములు (50) తన మూడవ శిరీష (18) తో కలిసి తన బైకు %ూ 32 జ% 6441 పై ఎక్కించుకొని అనంతపురం గ్రామంలో నుండి వనపర్తికి షాపింగ్ కి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న గా సాయంత్రం అందాల 7 గంటలకు చెన్నారం గ్రామం టర్నింగ్ దగ్గర వారికి గోపాల్పేట మండలం పరిధిలోని అప్పయిపల్లి గ్రామానికి చెందిన ఆటో TS 32 T 0376 లో ఏదుల మండల కేంద్రం నుండి పాలకేన్లు వేసుకొని అతివేగంగా, ఆ జాగ్రత్తగా రాములు బైకు డి కొనడంతో రాముడు తలకు కుడి కాలికి, అలాగే శిరీష కుడి కాలికి బలమైన గాయాలు కాగా నిమ్స్ ఆస్పత్రి, హైదరాబాద్ లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8:40 నిమిషాలు కు రాములు మృతి చెందాడని భార్య తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని పోలీసులు తెలిపారు. చనిపోయిన వ్యక్తికి నలుగురు కూతుర్లు, ఒక కొడుకు సంతానం ఉన్నారని వారు తెలిపారు.

## విద్యుత్ ఘాతకంతో వ్యక్తి మృతి

### ఇంటి నిర్మాణం పక్కనే 11 కేవీ విద్యుత్ తీగలతో ప్రమాదం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** విద్యుత్ ఘాతకంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మాల్ గ్రామంలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్ తో ఎం.వెంకటేష్ గౌడ్ (40) మృతి చెందారు. భవన్ పై ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు క్రిందకు ఉండటం, ఇటీవలే భవన నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టారు. భవన నిర్మాణానికి నీళ్లు కొడుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది అంటూ బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనతో మాల్ గ్రామంలో విషాద ఛాయలు ఏర్పడ్డాయి.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ఐకెపి కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కాంట వెయ్యాలి.

వరి, పత్తి, మిర్చి, ఇతర వాణిజ్య పంటలు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి.

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిపులను వెంటనే విడుదల చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి....




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని కాంట వేసి లిఫ్ట్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతాంగం ఆరు గాలాలపాటు వ్యవసాయం చేసి ఐకెపి కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి లిఫ్ట్ చేసి రైతాంగానికి వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐకెపి కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న వాటిని నేటి వరకు కాంటాలు వెయ్యలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాలకు లారీలను చేసి వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టుగా కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నారు. ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఇతర వాణిజ్య పంటలతో పాటు కూరగాయలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. పత్తి పంటకు ఎకరాకు 50 వేలు, ఇతర వాణిజ్య పంటలకు 70 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతాంగానికి సహాయం అందించాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిపులును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిపులును మరింత పారదర్శకంగా అమలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలు పేర్కొన్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు వీటిని చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతుందన్నారు. పెండింగ్ బకాయిలను చెల్లించి ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనారిటీ పేద విద్యార్థులకు చదువు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ని 1800 ప్రైవేట్ కాలేజీలో చదివే,14 లక్షల మంది విద్యార్థులకు 8,042 కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్,రూ. 1924 కోట్లు స్కాలర్ షిప్ లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా మొత్తంరూ. 9,966 కోట్లు పెండింగ్ పెట్టిందని పేర్కొన్నారు. వీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేసింది అన్నారు. వీటి విడుదల కోసం గత 20 రోజులుగా విద్యార్థి సంఘాలు యాజమాన్యాలు ఆందోళన చేస్తున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మిగతారూ. 900 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం అన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పద్మశాలి భవనం కోటగల్లిలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ముందుగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్ జెండా ఆవిష్కరించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. టియుసిఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యం, ఎస్.ఎల్ పద్మ లు భారత కార్మికోద్యమం, కార్మిక హక్కులు, చట్టాలపై క్లాసులు బోధించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడీ ఇప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. పైగా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలను అప్పగిస్తున్నారన్నారు. కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూల చట్టాలను తీసుకొస్తున్నారనీ ఆరోపించారు. అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లనీ అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటుఇటుగా కేంద్ర ప్రభుత్వం వైఖరిని అవలంబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గంపైనే ఉన్నదన్నారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు తమ పాటలతో చైతన్యపరిచారు. ఈ శిక్షణా తరగతుల్లో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా కోశాధికారి సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, లింగం, కిరణ్,రవి,రెహానా వివిధ ప్రజాసంఘాల నాయకులు గోదావరి, కే.గణేష్, సాయిబాబా, అమూల్య, పద్మ, ఈశ్వరి, శోభ, సుమలత, సుజాత, లత, లాలయ్య శాంతి కుమార్, విజయ్, శ్రీధర్, రాజేశ్వర్, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు

హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

రండి కదలి రండి పార్టీ శ్రేణులు పిలుపు.

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




అక్షర విజేత, చేవెళ్ల : శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన చేవెళ్ల నియోజకవర్గ నాలుగు మండలాల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ భారత గడ్డ పైన 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతోమంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు రైతులు పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు జాతలుగా బయలుదేరాయని రంగారెడ్డి జిల్లాకు ఈనెల 17వ తేదీన శంకర్పల్లి మండలంలోకి బస్సు జాత ప్రవేశిస్తుందని 18వ తేదీ చేవెళ్ల మొయినాబాద్ మండలాలకు చేరుకుంటుందని పార్టీ శ్రేణులకు సూచించారు త్యాగాల, పోరాటాల చరిత్రను కార్యకర్తలు నడుము బిగించి గడపగడపకు ప్రచారం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ నాలుగు మండలాల కార్యదర్శులు చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పి శ్రీశైలం ఇన్సాబు జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జిల్లా కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ప్రజా సంఘాల నాయకులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

# జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ మొదటి వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

ఇండియన్ లెజెండరీ లీడర్ జార్జిరెడ్డి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడాలని జార్జిరెడ్డి పి.డి.ఎస్.యు పిలుపు.




అక్షర విజేత ఖమ్మం:- జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ (ఆవిర్భావ దినోత్సవం) మొదటి వార్షికోత్సవం. సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల దగ్గర జార్జిరెడ్డి పి.డి ఎస్.యూ జండా ను జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల కో కన్వీనర్ మహంకాళి రాణి లు ఎగురవేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికిముఖ్య అతిథిగా జార్జిరెడ్డి పిడిఎసు యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్,జిల్లా నేత రాము లు పాల్గొని మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి ఆశయాల సాధనకు జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ పోరాడుతుందని అన్నారు దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వ్యతిరేకంగా, సమానత్వ సమాజ స్థాపనకు జార్జిరెడ్డి స్ఫూర్తితో యువత ఉద్యమ బాట పట్టాలని అన్నారు. తెలంగాణలో 42 శాతం బి.సి. రిజర్వేషన్లు అంశం ప్రజాస్వామిక మైనదని ఈ ఉద్యమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రత్నాలు జార్జ్ రెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా రంగ బలోపేతం కోసం విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నూతన ప్రభుత్వంలో ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ పై ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం పై ప్రశ్నించారు తక్షణమే జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుకి చొరవ తీసుకోవాలని కోరారు. మరోవైపు రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్షిప్ లు, రియంబర్స్ మెంట్ లు కోట్ల రూపాయలలో పెండింగ్ లో ఉన్నాయని, విద్యార్థి సంఘాలు విద్యార్థులు యాజమాన్యాలు అనేక మార్లు పోరాట రూపాలు తెర మీదకు తెచ్చిన విజిలెన్స్ దాడులు అంటు బ్లాక్మెయిల్ చేస్తూ బెదిరించడం మే కాకుండా ఇస్తా అని పలు మార్లు మాట తప్పిన సందర్భాలను గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రివిద్యా రంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు కృష్ణవేణి, వేలాద్రి నవీన్, సౌమ్య, హెచ్చి,రూప, ఉమెన్స్ కాలేజ్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు



జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

సిఐటియు జిల్లా నాయకులు గ్యార పాండు.




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- మంచాల మండల కేంద్రంలోని కృష్ణమూర్తి భవన్ లో శనివారం సిఐటియు అనుబంధ సంఘాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గ్యర పాండు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలు నవంబర్ 10, 11 తేదీలు రాజేంద్రనగర్ లోని కాటేదాన్ లో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 10వ తేదీ జరిగే బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరారు. ప్రభుత్వ స్కీమ్ వర్కర్లు అయిన ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన, ఐకెపి కార్మికులతో పాటు మున్సిపల్, గ్రామ పంచాయితీ, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం సీఐటీయూ కృషి చేస్తుందని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నాలుగు రెబల్ కోళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనేక రూపాల్లో కార్మికులకు తీవ్రమైన నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు పోరాడుతున్నదని అన్నారు. అన్ని కార్మిక సంఘాలతో ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తు భవిష్యత్తులో మరిన్ని మహోద్యమాలను నిర్వహించడానికి సిఐటియు సన్నద్ధమవుతున్నదనీ పేర్కొన్నారు. అనంతరం మండల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా పోచమోని కృష్ణతో పాటు 19 మంది సభ్యులతో కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో గ్రామపంచాయతీ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం భవన నిర్మాణ కార్మికులు ఇతర సంఘాల సభ్యులతో అనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు భాస్కర్, నాయకులు కృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకులు ఐలమ్మ, సుశీల మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ నాయకులు పెంటమ్మ భారతమ్మ, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు అమృత తదితరులు పాల్గొన్నారు.

# "సంపూర్ణవందేమాతరగీతాలాపన" ప్రతిపాఠశాలలలో అమలు చేయాలని భారతప్రధానమంత్రి నరేంద్రమోడీ కి వినతి




TELANGANA YADAVA MAHASABHA EMPLOYEES UNION (TYMSEU) STATE COMMITTEE, H.O. KHAMMAM, REGD NO:254/2015; tymseu2015@gmail.com

(P.M.O NEW DELHI)

అక్షరవిజేత,రాయికల్ : ప్రతిపాఠశాలల్లో వందేమాతరం సంపూర్ణ గీతాలాపన అమలు చేయాలని భారతప్రధానమంత్రి నరేంద్రమోడీ కి తెలంగాణ యాదవ మహాసభ (టి.వై.ఎం.ఎస్.ఈ.యు) ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ పక్షాన మేయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్రశాఖ అధ్యక్షులు వేల్పులస్వామి యాదవ్ తెలిపారు. వందేమాతరం నినాదం భారత స్వాతంత్ర్య సమరానికి ప్రాణం పోసిన నినాదంగా నిలిచిందని, భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి రగిలించినదని, వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతప్రభుత్వం సంవత్సరకాలం పాటు వందేమాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం హర్షణీయని, "వందేమాతరం" పదం బంకిమ్ చంద్రచటర్జీ రాసిన ఆనందమఠం నవలలో 1882సం:లో మొదట కనిపించిందని,మాతృభూమిని దేవతగా, భారతమాతగా భావించి ఆమెకు అర్పించిన గీతమని, ఈ గీతం దేశమంతటా విస్తరించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయుల్లో ఏకత్వం, త్యాగం, ధైర్యం పెంచిందని, బాల గంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, అరవిందఘోష్ వంటి నేతలు ప్రతి సభలో "వందే మాతరం" నినాదాన్ని వినిపించేవారని, బ్రిటిష్ ప్రభుత్వం ఈ గీతాన్ని ప్రజలను ఉద్రేకపరిచే నినాదమని భావించి కొన్ని చోట్ల నిషేధించిందని అయినా ప్రజలు ధైర్యంగా పాడారని, 1905లో బంగాళ విభజన సమయంలో జరిగిన ఉద్యమంలో "వందే మాతరం" నినాదం ప్రధానంగా వినిపించి, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపిందని, 1947 సం:లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత "వందేమాతరం"ను జాతీయ గీతంగా ప్రకటించారని, గీతం భారత స్వాతంత్ర్యోద్యమానికి హృదయధ్వనిగా మారిందని, ఇది ప్రజలలో దేశభక్తిని, ఏకతను, త్యాగస్ఫూర్తిని రగిలించి స్వాతంత్ర్యం సాధించడానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర సంపూర్ణ గీతాలాపన ప్రతి పాఠశాలలలో అమలు చేయాలని పేర్కొంటూ, వందేమాతరం అంటే మాతృమూర్తికి, భారతమాత పాదాలకు వందనమని ఆయన తెలిపారు.

# అభయ హస్తం కాలనీలో సీఎం జన్మదిన వేడుకలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ ల ఆధ్వర్యంలో నర్మదా బాణా శివలింగం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ ల ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీని అధికార పార్టీగా మార్చిన ఘనత రేవంత్ రెడ్డి కి చెందుతుంది అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలకు అభయహస్తం అని పెట్టడం వల్ల ఆయన స్ఫూర్తితోనే నిజామాబాద్ నగరంలో నివాస ప్రాంతానికి అభయహస్తం కాలనీ అని నామకరణం చేసుకోవడం జరిగిందని అన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే, కాకుండా, సన్న బియ్యంతో ప్రజలకు కడుపు నింపుతున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, 500 కే సబ్సిడీ సిలిండర్, ఇలాంటి పథకాలు అమలు చేయడంవల్ల పేద ప్రజలపై ఆర్థిక భారం తగ్గిందనన్నారు. రేవంత్ రెడ్డి ఆయు ఆరోగ్యాలతో, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందే విధంగా వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ, అభయ హస్తం కాలోని నాయకులు రాజారాం తిమ్మయ్య, జమీర్, సునీత, షబానా, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ లో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




అక్షర విజేత పెబ్బేరు : పెబ్బేర్ లో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సీఎం రేవంత్ రెడ్డి 57వ జన్మదినం పురస్కరించుకొని కేకు కట్ చేయడం జరిగింది,ఈ సందర్భంగా పరమయ్య సాయిరెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో కలుపుకుని 60,000 పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహానేత రేవంత్ రెడ్డిఅదేవిధంగా ఒకవైపు ప్రజా సంక్షేమం, మరొకవైపు అభివృద్ధిని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నరేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయుస్సు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమనికి పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ , సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శివ,లక్ష్మణ్ యాదవ్,నరేష్ నాయుడు శివ శంకర్, కిషోర్,తోమలపల్లి ప్రెసిడెంట్ శ్రీనివాసులు,శ్రీరామ్ వరప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల బస్సు ప్రమాదంలో అనాథలైన ఇద్దరు చిన్నారులుకు సహాయం

గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కందికొండ విగ్నేష్ గౌడ్.



అక్షర విజేత చేవెళ్ల : చేవెళ్ల మండలం మిర్జగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బస్సు ప్రమాదంలో మృతిచెందిన బందప్ప, లక్ష్మీ, తమ చిన్నారుల అనాథగా మారిన చిన్నారులు భవానీ, శివలీలను చేరదీసిన చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కందికొండ విగ్నేష్ గౌడ్. స్పందించి వారికి సహాయం అందించినందుకు గ్రామస్తులు ధన్యవాదములు.తెలిపారు వారు మాట్లాడుతూ.ఇటీవల రెండవ తారీకు రోజున చేవెళ్ల మిర్జాగూడ సమీపంలోని లారీ బస్సు ప్రమాదం చాలా బాధాకరమైనటువంటి విషయం అందులో తల్లి తండ్రి చనిపోయి ఇద్దరు ఆడపిల్లలు ఒంటరిగా అవ్వడంతో మాకు తోచినంత సహాయం అందించాము ఆ చిన్నారుల భూషణ్ కోసం మీరంతా కూడా ముందుకు వచ్చి సహాయమందించి మానవత్వంతో వారిని భవిష్యత్తును ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. సహాయం గొల్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఒక లక్ష రూపాయలు అందించారు. గొల్లపల్లి కందికొండ విగ్నేష్ గౌడ్.20,000 అందించారు. ఒక క్వింటా బియ్యం. నిత్య అవసరాన్నికి పప్పు దినుసులు అందించారు. ఈ కార్యక్రమంలోని ఊరెళ్ళా మాజీ సర్పంచ్ ఎండి.జంగిర్, మహేష్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన డేగల దేవమ్మ గత వారంరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కూక్ మండల్ బిఆర్ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్ శనివారం రోజు మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు పాములపర్తి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ డేగల పద్మ నర్సింలు,తాడేం గణేష్ బాలనర్సు, కొట్టాల మహేష్, తదితరులు ఉన్నారు.

# చదువుతో పాటు కళలు, క్రీడాల్లో రాణించాలి

వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి

యువత కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వేదిక యువజనోత్సవాలు







**అక్షర విజేత సూర్యాపేట :** ప్రతినిధిజి జిల్లా స్థాయి యువజనోత్సవాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషినల్ కలెక్టర్ సీతా రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం యువజన ఉత్సవాలకు శ్రీకారం చుట్టిందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు కళలు, కళా ప్రదర్శనలు ఆటల్లో యువతను ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగా ఏడు కేటగిరీల్లో ప్రదర్శనలకు అవకాశం ఇస్తూ జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని, లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా, స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై యాదయ్య గౌట్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ సూర్యాపేట్ ప్రిన్సిపాల్ హెచ్వోడీస్ రామా జ్యోతి హ్యూమానిటీ డిపార్ట్మెంట్ ఉప్పు మానస రుబీనా సివిల్ డిపార్ట్మెంట్ శంకర్ నాయక్ ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్ సైదమ్మ క్లాసికల్ డాన్స్ ఫస్ట్ ప్రైస్ శ్రీవల్లి సి ఎస్ ఈ ఫస్ట్ ఇయర్ స్పీచ్ సెకండ్ ప్రైజ్ కృషిత్ సి ఎస్ ఈ ఫస్ట్ ఇయర్ డ్రాయింగ్ సెకండ్ ప్రైజ్ సి ఎస్ ఈ కీర్తన ఫస్ట్ ఇయర్ స్టోరీ రైటింగ్ సెకండ్ ప్రైజ్ హర్షిని సి ఎస్ ఈ ఫస్ట్ ఇయర్ ఫ్యాషన్ డాన్స్ గ్రూప్ సి ఎస్ ఈ ఈ సి ఈ ఫస్ట్ ఇయర్ త్రాడ్ ప్రైస్ ప్రీతి సాక్షి సుహాని ఉష నిక్షిత చందన సుచిత సిరి వెన్నెల దక్షయిని బేబీ నిషా పోయెట్రీ సెకండ్ ప్రైజ్ కె శ్రీ ప్రియ సి ఎస్ ఈ సెకండ్ ఇయర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో నాయకులు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను అంతమొందించి కాంగ్రెస్ పాలన తీసుకువచ్చిన ఏకైక నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు ఆయన మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొంగల శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, పట్టణ అధ్యక్షులు సాహెల్ సెట్, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, నాగ్నాథ్, గౌస్ సెట్, జిల్లా ఉపాధ్యక్షులు యోగేష్ సేట్, భాస్కర్ రెడ్డి, బొగడ మీద సాయిలు, దర్పల్ సంతోష్, బండ అయ్యప్ప పటేల్, సాయిని బస్వరాజ్, మునీర్, నౌష నాయక్, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మహిళా మండల అధ్యక్షురాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు









**అక్షర విజేత వైరా:-** 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు వైరాస్థానికటి .జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్.జూనియర్కళాశాల (బాలికలు)లో ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు, ఆటల ప్రాముఖ్యతను వివరించారు. విజయం సాధించాలనే ప్రయత్నం చేయాలని, అపజయంలోనూ ధైర్యంగా ఉండాలని, జీవితంలో ధైర్యం ఎప్పుడూ వదిలి పెట్టకూడదని విద్యార్థులకు సూచించారు. లక్ష్య సాధనలో కృషి, నిబద్ధత, పట్టుదల ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ సందర్భంగా అండర్-14, 17, 19 విభాగాల్లో గెలిచిన విజేతలకు, రన్నర్ అప్స్‌కు బహుమతుల ప్రదానం చేశారు. ప్రతి విద్యార్థి భాగస్వామ్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్, పి.ఈ.టి. లను, స్కూల్ టీమ్ కృషిని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ అధికారి కె.అలివేలు, డిసిఓ ఎం. రాజ్యలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సమత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలోని అన్ని రంగాల ప్రజలకు మోసం..



**అక్షర విజేత నిజామాబాద్ సిటీ :** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర రవికుమార్ విమర్శించారు. ప్రజారాజ్యం ప్రజారాజ్యం పార్టీతోనే యువతకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని, అందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే దిశగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీళ్లు,నియమకాలు, నిధులు అంటూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాటు తెలంగాణ ప్రజలను అన్ని రంగాల్లో మోసం చేసిందని రవికుమార్ విమర్శించారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు, తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుందన్నారు. అత్యధికంగా యువత కలిగిన తెలంగాణ రాష్ట్ర%శీ% లో చాలామంది యువకులు వారి విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగాలంటే రాజకీయరంగ ప్రవేశం చేయాలని, తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ పార్టీ అని అన్నారు. లోకల్ యువతను చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చుని, ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మార్పు అనేది పల్లె నుంచి పట్టణం వరకు చేరాలి గల్లీ నుండి ఢిల్లీ వరకు చేరాలన్నారు. ఈ విలేకరు ల సమావేశంలో రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కూనప రెడ్డి హరిప్రసాద్, రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజంట్లకు అడ్డాగా డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ కార్యాలయం








సామాన్యులకు కార్యాలయంలోకి నో ఎంట్రీ

నిబంధనలకు విరుద్దంగా డీటీసీ కార్యాలయం ఎదుట ఏజంట్ల అడ్డాలు

ఆన్ లైన్ సేవల కంటే ఆఫ్ లైన్ సేవలకు ప్రాధాన్యత పట్టించుకోని అధికారులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రవాణా శాఖ పరిధిలోని చెక్ పోస్టులను ఇటీవల ప్రభుత్వం ఎత్తివేసింది. నిజామాబాద్ డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ పరిధిలోని సాలూరా, సలబత్ పూర్, జంగంపల్లి చెక్ పోస్టులను ఎత్తివేశారు. అక్కడ పని చేస్తున్న ఏంవీఐ మొదలుకుని ఏంవీఐలను, సిబ్బందిని విజిలెన్స్ విధులను అప్పగించారు. దానితో అధికారులు రవాణా శాఖ లక్ష్యం నెరవేర్చేందుకు రోడ్డు బాట పట్టారు. అంతా మంచిగానే ఉంది కానీ రవాణా శాఖ యూనిట్ కార్యాలయాల పరిధిలో ఏజంట్ల హవా పెరిగింది. నిజామాబాద్ డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కార్యాలయం మొదలుకుని ఆర్మూర్, బోధన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి , బాన్సువాడ యూనిట్ల కార్యాలయాల వద్ద రవాణా శాఖ ఏజంట్లు చెప్పిందే వేదంగా మారింది. ఒకప్పుడు చెక్ పోస్టుల వద్ద ఉన్న ఆర్టీఏ ఏజంట్ల దుకాణాలు నిబంధనలకు విరుద్దంగా ఉన్నాయని తొలగించారు. ప్రధానంగా రెవెన్యూ శాఖ పరిధిలోని భూములలో, షాప్ లలో ఏజంట్ల దుకాణాలు పెట్టవద్దని వాటిని (కోకా)లను ఎత్తివేశారు. ప్రస్తుతం ఆర్టీఏ కార్యాలయాల వద్దనే బహిరంగంగా ఏజంట్ల దుకాణాలు కుప్పలు కుప్పలుగా ఏర్పాటు చేశారు. డీటీసీ కార్యాలయం మొదలుకుని అన్నీ యూనిట్ కార్యాలయాల వద్ద ఏజంట్ల సందడి కనిపిస్తోంది. రవాణా శాఖ కార్యాలయంలోకి ఏజంట్లకు అనుమతిలేదని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు నేరుగా కార్యాలయంలో పనులు చేయించుకోవాలని అధికారులు చెబుతున్నా మాటలు నీటిమూటలయ్యాయి. ఏజంట్ల కార్యాలయాల్లో రాచమార్గంలో వస్తుంటే ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్న వారు క్యూలో నిలబడి స్లాట్ వచ్చినప్పటికీ ఆన్ లైన్ బిజీ, సర్వర్ డౌన్ అంటూ ఇబ్బందులు తప్పడం లేదు. అందులో ప్రధానంగా లైసెన్స్ ల జారీ, రెన్యూవల్, పర్మిట్ల జారీ కూడా ఇదే ప్రాతిపదికన జరుగుతుంది. యజమాన్య మార్పులకు సవాలక్ష నిబంధనలు అడ్డంకిగా మారాయి. దానితో ప్రజలు ఆన్ లైన్ బదులు ఆఫ్ లైన్ లో ఏజంట్లను ఆశ్రయిస్తున్నారు. వారే దగ్గరుండి పనులను చక్కబెడుతున్నారు. ఇటీవల కాలంలో రవాణా శాఖ కార్యాలయాల్లో ఇంచార్జి పాలనలో ఇదే ఒరవడి కొనసాగుతుంది. ప్రధానంగా ఇంచార్జి అధికారులు లేకపోవడంతో అక్కడ ఎంవీఐలు, ఏఎంవీఐలు కనుసన్నుల్లోనే ఏజంట్లు దర్జాగా పనులు చేస్తున్నారు. ఏజంట్ల ద్వారా చేతులకు మట్టి అందకుండానే కాసులు వస్తుండడంతో ఆర్టీఏ అధికారులు కూడా రైట్ రైట్ అంటున్నారు. ఆర్టీఏ కార్యాలయాల వద్ద నిబంధనలకు విరుద్దంగా ఉన్న ఏజంట్ల దుకాణాలను ఎత్తివేయడం అటుంచి వారి వద్దనే నెలవారీగా మామూళ్ళు వసూల్ చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రవాణా శాఖ కార్యాలయం కంటే ఏజంట్ల దుకాణాలే ప్రజలతో కిటకిటలాడుతున్నాయి. నేరుగా వెళ్తే కాలయాపనతో పాటు పని జరుగుతుందో లేదోననే అనుమానంతో ఆన్ లైన్ కంటే అధికంగా ఆఫ్ లైన్ లో చెల్లింపులు చేసి సామాన్యులు పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

# కారుఆటో ఢీకొన్న యాక్సిడెంట్ లో ప్రమాదానికి గుర్తైన





**అక్షర విజేత పెబ్బేర్ :** ప్రతి కూలీకి 25వేల రూపాయల పరిహారం చెల్లించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో వ్యవసాయ కూలీలకు పనులు లేక ఆటోల ద్వారా బోరెల్లి గ్రామానికి దళిత పేద కూలీలు పనులు చేసుకొనుటకై గురువారం నాడు వెళుతున్న సందర్భంగా పెబ్బేరు హైవేపై గద్వాల నుంచి మైనర్ బాలిక కుటుంబ సభ్యులతో కలిసి కారు నడుపుకుంటూ వస్తూ అవగాహన లేని మైనర్ బాలిక సడన్ గా కారును క్రాస్ చేస్తూ ముందుకెల్లగా అట్టుగా వస్తున్న కూలీల ఆటో ను ఢీ కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న కూలీలందరూ హైవేపై గాయాలతో చెల్లాచెదురుగా పడ్డారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించడం జరిగిందిఇందులో తీవ్రంగా గాయపడ్డ అక్కమ్మ మహిళను మహబూబ్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు దీన్ని తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మరియు పెబ్బేరు మండల కార్యదర్శి ఆర్.దేవన్న గ్రామస్తులు శ్రీనివాసులు, ఆనందు ఈరోజు తోమాలపల్లి గ్రామాన్ని సందర్శించిజరిగిన సంఘటనను మరియు గాయపడిన కూలీలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గాయపడ్డ దళిత పేద కూలీలు తమ గోడును,తమ దీనస్థితిని ఘటన జరిగిన తీరును ప్రతికూలి వర్ణనాతీతంగా తెలిపారు వీరమ్మ భాగ్యమ్మ చెన్నమ్మ చామంతి వీరమ్మ నసీర్ బేగం సునీత భారతమ్మ శాంతమ్మ సత్యమ్మ మన్నెమ్మ ఎల్లమ్మ మొగులమ్మ బూచమ్మల కూలీలకు చేతులు, కాళ్లు,తలలకు నడుములకు తీవ్ర గాయాలయ్యాయి . ఆటో డ్రైవర్ రవికి తలపగలడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న వారు మాత్రం ప్రమాదానికి గురి కాలేదు. ఈ సందర్భంగా గాయపడ్డ కూలీలను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ భూముల్లో పనులు చేయడానికి యంత్రాలు రావడం మరియు కలుపు నివారణ మందులు రావడం మూలంగా కూలీలకు పనులు లభించకపోగా ఆటోల ద్వారా పనుల కోసం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న బోరెల్లి గ్రామానికి పత్తి తీతకై రోజు 300 రూపాయల కూలిపనికై పనికి వెళుతుంటే ఎదురుగా మైనర్ బాలిక కారును నడుపుకుంటూ ఎదురు వచ్చి కారు, ఆటో ఢీ కొట్టుకోవడం మూలంగా 15 మంది కూలీలు ప్రమాదానికి గురైతే అందులో 8 మందికి తీవ్ర గాయాలపాలై హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్నారు. ఇట్టి ప్రమాదానికి గురైన దళిత పేద కూలీలను ఇప్పటికి కూడా వనపర్తి జిల్లా పిడి గాని పెబ్బేరు మండల తహసిల్దారు గాని కూలీల యోగక్షేమాలను గాని ఆ గ్రామాన్ని సందర్శించడం గాని చేయలేదు. పనులు కల్పించాల్సిన బాధ్యత మరియు పేద కూలీలు ప్రమాదానికి గురైతే వారి యోగక్షేమాలను కూడా తెలుసుకోవడానికి సిద్ధపడకపోవడం సరైనది కాదు. కాబట్టి తక్షణమే తోమాలపల్లి గ్రామ కూలీలను సందర్శించి తీవ్రంగా గాయపడ్డ కూలీల కుటుంబాలకు 50 వేల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని స్వల్పంగా గాయపడ్డ వారికి 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలి. జిల్లా పిడి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ప్రతి కూలీకి పనులు కల్పించాలని , గత పెండింగ్ కూలీ డబ్బులను కూడా వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. అవగాహన లేని మైనర్ బాలిక కారును నడిపిన వీరిపై సీసీ ఫుటేజీల ద్వారా పరిశీలన చేసి చట్టపరంగా చర్య తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరుతున్నాము. రెవెన్యూ యంత్రాంగం మరియు జిల్లా పిడి గారు స్పందించకుంటే కూలీలను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.

# ఉప ఎన్నికల్లో గులాబీ గెలుపు ఖాయం-ఎమ్మెల్యేలు ఎంకేఆర్, పల్లా

## భారీగా తరలి వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కారు జోరు తప్పదని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి చూసి ప్రజలు గులాబీ పార్టీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించా రు. మహిళలు మైనార్టీలు అన్న తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ గులాబీ పార్టీ అని బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీపై నేతలు ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. కల్యాణ లక్ష్మిలో భాగంగా కులం బంగారం ఇవ్వలేదని, మహిళలకు 2500 ఎక్కడని, 4000 రూపాయల పింఛన్ లేదని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని కొనసాగి స్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు బుద్ధి చెప్తారని జోస్యం చెప్పారు. కేటీఆర్ రోడ్ షోల్ అంటే కాంగ్రెస్ పార్టీ నేతల్లో రైళ్లు పరిగెడుతున్నాయని విమర్శించారు. ఇక ఉప ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు తెరలేపిందని ఓటర్లకు తైలాలు పంచి ఓట్లు దండుకునే పనిలో ఉందని చెప్పారు. ఇదిలా ఉంటే టిఆర్ఎస్ నేతల ఇండ్లలో సోదాలు నిర్వహించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలా సోదాలు చేశారని మండిపడ్డారు.ఎన్నికల నియమాలను సైతం ఉల్లంఘిస్తున్నట్లు పేర్కొన్న ఆయన ఇదే విషయమై ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కేవలం ఓటమి భయంతో నే అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని వెల్లడించారు. ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ 50 వేల మెజారిటీతో గెలుస్తుందని పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నివాళులు అర్పించారు







**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని రాజేందర్ రెడ్డి మెమోరియల్ స్టేడియం వద్ద పట్నం రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్టేడియంలో ఉన్న రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% "రాజేందర్ రెడ్డి ప్రజల సేవ కోసం జీవించారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తి. ఆయన కలలు నెరవేర్చడం మనందరి బాధ్యత," అన్నారు. మాజీ ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% "రాజేందర్ రెడ్డి ప్రజలతో మమేకమై పనిచేశారు. అభివృద్ధి, సేవలే ఆయన జీవిత లక్ష్యం. ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ మార్గదర్శకం," అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింమయ్య, షాబాద్ మాజీ జడ్పీటీసీ జడల రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కు విశ్వం మాదిగ, బీఆర్ఎస్ యువనేత ముక్కు సంజీవ్, అలాగే కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ రమేష్ పాల్గొని రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు రాజేందర్ రెడ్డి ప్రజా సేవా తపనను స్మరించి, ఆయన చూపిన విలువలను కొనసాగించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజేందర్ రెడ్డి మెమోరియల్ స్టేడియం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, పేదలకు బట్టల పంపిణీ మరియు చెట్ల నాటకం కూడా చేపట్టారు. జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, భావోద్వేగంగా ముగిశాయి.

# భోదాపురంలో ఏనుముల రేవంత్ రెడ్డి. 57వ జన్మదిన వేడుకలు





**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం. మండలంలోని బోధపురం గ్రామంలో సీఎం. రేవంత్ రెడ్డి 57. వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ. సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు కారం. వీర్రాజు. కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు. ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేశారు. అని అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు.అని పేదింటి మహిళలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని కొని ఆడారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి. ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలు బాకా మరియు బాధాపురం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. పూజారి సమ్మయ్య. నాని. జిమిడి. లక్ష్మణరావు. పొడెం నవజీవన్. కారం మధుసూదన రావు. కోర్స. ధని కుమార్. కారం సతీష్. జాడి కృష్ణ. కారం సురేష్. కంతి.సంతోష్ కుమార్. మడకం. వెంకటేష్.

# జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా సిహెచ్ యాదయ్య, మల్లేష్ యాదవ్



**అక్షర విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఆదేశాల మేరకు.. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా.. 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. మహేశ్వరం నియోజకవర్గం నాయకులు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు మల్లేష్ యాదవ్,అల్లే కుమార్ మంత్రి బాలరాజ్,బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్, రాజు నాయక్,లోకేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యము కూడా మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనరు,

# జవహర్ నగర్ లో మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న అపర దురందరుడు మన ఎనుముల రేవంత్ రెడ్డే నని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దినం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ కార్పొరేషన్లు సర్వతో ముఖాభివృద్ధి చెందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు కార్పొరేషన్లకు అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ కు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి అభివృద్ధి లో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయికుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి, దళిత కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గండి సునీత, సేవాదళ్ నాయకురాలు విజయరాయి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత విజయ, అధ్యక్షులు సాయికృష్ణ, సీనియర్ నాయకులు కన్నయ్య రాజు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రాజు యాదవ్, నాయకులు నర్సింగరావు, బూడిద వెంకటేష్, సత్యనారాయణ , వీర్ల బుజ్జి, అజయ్ కుమార్, నా యొక్క భాస్కర్ పటేల్, మిట్టు, గార ఉపేందర్, నర్సింగ్ రావు, మహిళా కాంగ్రెస్ నాయకులు లతా, సరిత, జోగి సునీత ,నాయకులు సుబ్బారావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాప్రా లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొబ్బరి నాగ శేషు ఆధ్వర్యంలో..

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాప్రా మండల ఆఫీస్ వద్ద జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేయడం జరిగింది. కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు కొబ్బరినూరి నాగశేషు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి , మేడ్చల్ మల్కాజిగిరి ఎస్ఎల్ చైర్మన్ పత్తి కుమార్ గారు,మేడ్చల్ మల్కాజ్గిరి వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఏఎంసి మజీ డైరెక్టర్ కొబ్బరినూరి నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ పూర్ణ యాదవ్ ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, ఓ శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ మురళి, వినోద్, రాజు, జగదీష్ గౌడ్, సతీష్ యాదవ్, షాబుద్దీన్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ గౌడ్, మల్లారెడ్డి, బాబురావు, శ్రీహరి, జ్యోతి, లక్ష్మి, కమలాకర్, నరేంద్ర గౌడ్, రిజ్వాన్ ఖాన్, జీవన్, శివ సంతోష్ చారి, ముర్తుజా, నాగరాజు, ప్రదీప్ , సత్యం,ఇమ్రాన్, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు జరిగింది.

# వనపర్తి జిల్లాలో ప్రభుత్వ వైద్యం పై ప్రత్యేక దృష్టి

## ప్రైవేట్ మెడికల్ షాప్ లపై ప్రత్యేక దృష్టి

## నూతన జిల్లా వైద్యాధికారి సాయినాథ్ రెడ్డి వెల్లడి.

## వైద్య అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా వైద్య అధికారిగా డాక్టర్ సాయినాథ్ రెడ్డి నియామకం పట్ల సీనియర్ జర్నలిస్టు రవిశంకర్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా వైద్యాధికారి డిఎం హెచ్ ఓ సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్యరంగంలో నూతన వరవడిని చేస్తానని జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ ఆసుపత్రిలో టీ హబ్ తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ లో అన్ని రకాల రక్త పరీక్షలు ఇతర పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని అనేక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. అంతేకాక జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల మందులను డాక్టర్లను ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ప్రభుత్వ వైద్యంపై పూర్తి నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించే విధంగా వైద్య సేవలు అందించేందుకు జిల్లాలోని వైద్య సిబ్బందిని జాగృతం చేసి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అంతేకాక జిల్లాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని తమ దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లు మెడికల్ షాపుల లో జరుగుతున్న అక్రమాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ప్రజల ఫిర్యాదు మేరకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు అధునాతన పరికరాలను అందుబాటులోకి కేవలం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ వైద్యం పైన ప్రజా ప్రతిభ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు జిల్లా వైద్యాధికారి సాయినాథ్ రెడ్డి స్పందిస్తూ నూతన బాధ్యతలు తీసుకున్న తాను పకడ్బందీగా విధులు బాధ్యతలు నిర్వర్తిస్తూ దశలవారీగా వైద్యరంగంలో నూతన మార్పులు నూతన ఒరవడి తీసుకువస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సాయినాథ్ రెడ్డిని పూల బొకేంతో మర్యాద పూర్వకంగా సన్మానించారు.

# బిచ్కుంద ఖండ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో బిచ్కుంద ఖండ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శతాబ్ది ఉత్సవం సందర్భంగా పథ సంచాలన్ కార్యక్రమం స్వయం సేవకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సోమలింగ శివాచార్య మహారాజ్, వక్త వెంకట శివ కుమార్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ప్రపంచంలో అతిపెద్ద సంస్థ ఆర్ఎస్ఎస్ సంస్థ అని తెలిపారు. హిందూ సమాజం యొక్క క్రమశిక్షణ, బలం మరియు సంస్కృతిని ప్రోత్సహించడమే సంస్థ ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. హిందువులను బలోపేతం చేయడానికి ఈ సంస్థ పూర్తిగా పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంస్థలో పాల్గొని సంస్థ అభివృద్ధికి మరింత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డులు, కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన వంటి వివిధ అనేక సంక్షేమపథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ప్రాధాన్యత ఇస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఆయనకు దీర్ఘాయుష్మత్త్వం కలగాలని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు ప్రజల తరఫున ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలుపరచినందుకు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాసాయిపేట కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ రేడియాలజీ డే వేడుకలు





**అక్షర విజేత ,గణపురం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ రేడియాలజీ డే వేడుకలను సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ లో రేడియాలజీ సృష్టికర్త విల్హెల్మ్ కాన్రాడ్ రోంట్జెన్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి రేడియాలజీ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, ప్రవీణ్,అనురూప్, రేడియోగ్రాఫర్స్ వెంకటేష్, తిలక్, వెంకట్ మనీషా తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు

## కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు.



**అక్షర విజేత షాద్నగర్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ ఘనంగా నిర్వహించారు సీనియర్ నాయకులు,కార్యకర్తలు అందరి ఆధ్వర్యంలో కేశంపేట చౌరస్తా లో ఘనంగా కేక్ కట్ చేసి ఘనంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు,రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత కృషి ఇవ్వాలని భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు %గ్రూజ% విశాల శ్రవణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గిరి,డైరెక్టర్లు భాస్కర్ గౌడ్,కరుణాకర్, శ్రీకాంత్ రెడ్డి వెంకటేష్,పర్వతాలు, రావులపెంటయ్య, నర్సింలు, మనోహర్, రాములు, జంగయ్య, కృష్ణయ్య, అమీర్, రాగవేందర్, నాగేష్, పాండు, భీమయ్య,ప్రకాష్, గోపాల్,శ్రీకాంత్,హరీష్, నరేందర్, రాజేష్,ముత్యాలు, మహిళా అధ్యక్షురాలు రాణి, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతర



కళ.. "రోజు మారిపోద్ది.. రోజు మారిపోతే లోకం మారిపోద్ది. నిన్న సూసినవన్నీ కలలైపోతాయి. కతలన్నీ గుండెల్లో జ్ఞాపకాలు అయిపోతాయి. కట్టె కాలినప్పుడు ఆ జ్ఞాపకాలన్నీ కాలిపోతాయి.."చదువురాని అప్పన్న తాత, కవిలా మాట్లాడుతుంటే కళ్లార్పకుండా చూస్తున్నాడు ఆదిత్య. తాత ఎప్పుడూ తాత్వికుడుగానే కనిపిస్తాడు ఆదిత్యకి. తాత ఊరు విడిచిరాడు. నాన్న పట్నం వదిలిరాలేడు. తాతతో గడిపే ఆ కొద్దిరోజులను, దొరికే ఆ కొద్ది సెలవులను జ్ఞాపకాలుగా.. జ్ఞానంగా దాచుకుంటాడు ఆదిత్య. "నిజంరా సిన్నా! నా సిన్నప్పుడుకీ, ఇప్పుడికీ ఎంత మారిపోయింది జాతర! నెలముందు నుండే పనులు మొదలెట్టీవోళ్లు. డబ్బుల ఊసే లేదసలు. తలో సెయ్యేస్తే అదే పోగయ్యేది. మనూరి పండగ మనం సేసుకోవాలంతే! మాకు-పిల్లలకైతే సందడే అసలు. మూడు రోజులూ ఎవుడుకీ బడీ లేదు. పనీ లేదు. పులి వాలకాలోళ్లు వస్తుంటే, ఆ సప్పుడుకి సెట్లెక్కి సూసివోళ్లం. రాత్రల్లా కూకోని తోలుబొమ్మలాటలు సూసివోళ్లం. తప్పెడుగుళ్లు, పగటేషాలు, పందిరి పాటలు, హరికథలు.. ఇలా పూటకో పోగ్రాముండేది. సాయంకాలం నాలుగింటికి జాతరకెళ్తే, మళ్లీ తెల్లారే తిరిగి ఇంటికిరాడం. జాతరలోనే తిండి, పోగ్రామేదో సూసుకుని ఏ ఏలకో అక్కడే పడుకొనివోళ్లం!" తాత మాటల ప్రవాహానికి అడ్డు రాకూడదని మౌనంగా వింటున్నాడు ఆదిత్య. "పోనీ నా సిన్నప్పుడంటే ఎప్పుడి కథో! మీ నాన్న సిన్నప్పుడు కూడా జాతర కళగానే ఉండీది. హరిశ్చంద్ర నాటకవేస్తే తెల్లార్లూ ఎవుడూ కదిలీవాడు కాదు. పందిరి పాటలూ, తోలుబొమ్మలు తగ్గిపోనాయి గానీ, హరికథలు, బుర్రకథలూ ఉండీవి. వాలకోలు ఉండీవి. ఇప్పుడన్నీ పోనాయి. ఒక సాంఘిక డ్రామా ఏసి కానిచ్చేస్తునారు" అప్పన్న తాత మాటలోని వేగం, ఉత్సాహం, జాతరలో జానపద కళలు తగ్గినట్లే తగ్గిపోయాయి. "మొదటిసారి పులివేషం ఎప్పుడేశావు తాత. నా వయసుంటుందా అప్పుడు..?" అడిగాడు ఆదిత్య. "నీకన్నా కొంచెం పెద్దే, పద్దెనిమిదో ఏడు అప్పుడు" మళ్లీ అలలా ఎగసింది తాత మా"ఏడాదిపాటు నేర్చుకున్నాం. మా గురువు పొలాల గట్లెంబడ పరుగెత్తించీవోడు. మమ్మల్ని రోజుకి వంద దండీలు కొట్టమనీవాడు. 'అడుగులోన, సేతి ఊపులోన, మెడ నులుపులోన అన్నింటా పులి అవుపించాలి' అనీవోడు. జాతర రోజు వరకూ అలాగే సాధన సేసీవోళ్లం. నాకు బాగ గుర్తుంది, జాతరరోజు నేను, నా ఈడోల్లు జాతరెనకాల షెడ్డులో నిల్చొని రంగు పూయించుకొంటున్నాము. ఒకరిద్దరిని ఒగ్గేసి, మిగిలినందరికీ అదే మొదటిసారి ఏషం కట్టడం. అప్పుడు సన్యాసన్న వచ్చాడక్కడికి. సన్యాసన్న పందిరిపాట పాడీవోడు, కత్తిసాము సేసీవోడు, సదువుకున్నోడు. అప్పట్లోనే రంగూనెల్లొచ్చాడు. అందుకే సన్యాసన్న అంటే ఊళ్లో అందరికీ గౌరవం. ఊళ్లో ఏ ఉత్సవమైనా సన్యాసన్న కత్తి తిప్పి, ఒక ఉదామేసి కొబ్బరికాయ కొడితేనే మొదలయ్యేది. అలాటి సన్యాసన్న మా దగ్గరికి వచ్చి ఓ మాటన్నాడు.. 'అబ్బాయిలూ! పులి వాలకోలు అంటే మూడడుగుల స్టెప్పో, డప్పుల చప్పుడో కాదర్రా.. నైవేద్యం! వేదం తెలిసినోడు మంత్రం చదువుతాడు, అది తెలీనోడికీ దేవుడున్నాడు, పాడే పాటలోనో, ఆడే ఆటలోనో ఉన్నాడు. ఒకరిద్దరికి శాస్త్రమైతే, జనానికి జానపదం, మన పదం. అడుగు దేవుడికోసం అనుకొండి, మనసు మండపమనుకొండి, సత్తువంతా భక్తిగా చేసి ఆడండి'.. అని. సన్యాసన్న మాటలు మంత్రంలా పనిసేశాయి మామీద. దేవుడు ఆడిస్తున్నట్లే ఆడామారోజు. అది మొదలు గౌరీ పున్నమైనా, రాములోరి జాతరైనా, అమ్మోరి పండగైనా ఏషం కట్టకుండా ఉన్నది లేదు, మాకది బక్తి, దేవుడికి సేసే పూజ, ఊరి పండుగకి మేవిచ్చే కానుక" క్షణమాగి.. మళ్లీ అన్నాడు, "అన్నీ మారిపోనాయిప్పుడు"మాట నిర్వేదమయింది. ఉత్సాహం ఉద్వేగమయింది. రెండు నిముషాలపాటు ఏం మాట్లాడాలో తెలియలేదు ఆదిత్యకి. తర్వాత అడిగాడు.. "ఇప్పుడు వేషం కట్టచ్చుగా తాత?"అని. "ఇప్పుడా..?" కథ.. "ఇప్పుడా..?" అన్నాడు ప్రెసిడెంట్, ఎదురుగా కూర్చున్న అప్పన్న మాటలు వింటూ.బల్లపై అప్పన్న పక్కనే ఆదిత్యా కూర్చున్నాడు. "పులుముకొని పాతికేళ్లు అయినాది, ముడుకుల్లో సత్తువ పోతాంది. వచ్చేఏడికి ఉంటానో, పోతానో తెల్దు, ఈ ఏడికి ఏషం కట్టనీ" అన్నాడు అప్పన్న. ముసలోడు, తెలిసిన మనిషి, చిన్నప్పటి నుండి చూసిన మనిషి, పదేపదే అదేమాట చెబుతుంటే ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు ప్రెసిడెంటుకి. "అప్పన్నా! పులివేషాలు ఎవరూ చూడట్లేదిప్పుడు. పాత కళలకు కాలం కాదిది. ఈఏడు సాంఘిక డ్రామా కూడా వద్దన్నారు కమిటీ సభ్యులు. టీవీ యాంకరుని, కమీడియన్లను పిలిచి ప్రోగ్రాం పెట్టిస్తున్నాం. కాలంతోపాటూ మనమూ మారాలి కదా" అన్నాడు నచ్చచెబుతున్నట్లుగా. "కాలంకి అన్నీ ఒగ్గేస్తే, నాగావళికి ఒగ్గేసినట్లే, కొట్టుకుపోతాయి అన్నీ. మీలాటి బాబులే సూసుకోవాలి, ఏది ఒగ్గేయాలో, ఏది ఒగ్గకూడదో" అన్నాడు అప్పన్న. "ఒకరి చేతిలోని పనా అప్పన్న! కమిటీలో పది మందున్నారు, మా తలమీద ఇంక స్పాన్సర్లు. ఇచ్చినోడు నచ్చిన ప్రోగ్రాం పెట్టమంటాడు. ఖర్చులా ఏటికేడూ పెరిగిపోతున్నాయి. గతేడాది ఫ్రీగా దొరికింది, ఈ ఏడు కొనుక్కోవల్సి వస్తుంది. కేవలం మంచినీళ్లకే ఈ ఏడాది పాతికవేలు అయింది. ఇంక లైట్లు, సౌండ్లు, శాలువలు, సన్మానాలు అంటూ చేతి ఖర్చుకీ తగిలేస్తుంది. పది ప్రోగ్రాములు పెట్టి వందమందిని పోషించే అవకాశం లేదిప్పుడు" అన్నాడు ప్రెసిడెంట్. "కళతోటి పోషణ రోజులు పోనాయిలే బాబు! ఆడినోళ్లు, పాడినోళ్లు రెండు రకాలోల్లే మిగిలారు దేశంలో. డబ్బు అవసరం లేదనుకుని కళతోటి ఉన్నోళ్లు, డబ్బు రాదని తెలిసినా కళతోటే ఉన్నోళ్లు. ఆ రెండో కోవకే సెల్లుతానేమో నేనున్నూ! ఏషం కట్టి మనవడికి సూపించాలనుంది.. అంతే! నాకు డబ్బులొద్దు, టేజీ వద్దు, టేజీ ముందు, జనం మధ్యల ఓ పావుగంట ఏషం కట్టి ఆడటానికి అవకాశమివ్వు.. సాలు!" అన్నాడు అప్పన్న. అవునన్నట్లు తలూపాడు ఆదిత్య. ఇద్దరినీ తేరిపారా చూశాడు ప్రెసిడెంట్. ఇంకో గంట కూర్చోబెట్టి మాట్లాడినా.. 'సరే' అన్నమాట దగ్గరకే తీసుకొస్తారని అర్థమయింది. అందుకే.. "సరే" అన్నాడు. "రేపు సాయంత్రం ఆరు నుండి ఆరుంపావు! టీవీ వాళ్లు స్టేజ్ ఎక్కడానికి అరగంట ముందు" అన్నాడు ప్రెసిడెంట్."చాలు!" అనుకుంటూ లేచాడు అప్పన్న. అప్పన్నతోపాటే ఆదిత్య. ఒకే వయసు వాళ్లలా ఉత్సాహంగా అడుగు బయటపెట్టిన వాళ్లకి.. "మరి డప్పుల సంగతి ఏంటి?" అని ప్రెసిడెంట్ అడుగుతున్న ప్రశ్న వినిపించింది. "అది నేను సూసుకుంటానులే!" అన్నాడు అప్పన్న, ఉత్సాహంగా. అన్నాడే గానీ, బయటకొచ్చి ఆలోచిస్తే ఏం చెయ్యాలో తెలియలేదు. 'రేపు రవణగాడి ట్రూపు ఉత్సవ విగ్రహాల ఎనకాల ఉంటారు, ఆళ్లు రాలేరు. లక్ష్మణ, ఆడి బ్యాచు టవునులో పెళ్లికెళ్తున్నారు, ఆళ్లూ రాలేరు' అనుకుంటూ ఇంటికొచ్చాక, పక్కూరి ప్రసాదుకి ఫోను కలిపాడు. రెండు అడిగాడు. "రెండు వేలా!" అంటూ నిలువునా నీరుగారిపోయాడు అప్పన్న. "రంగుడబ్బాలు కొనుక్కోవాలి, ఏసిన రంగు వదిలించుకోవడానికి డీజిలు కొనుక్కోవాలి, ఒంటికి రంగులేసినోడికీ ఎంతో కొంత ఇచ్చుకోవాలి, ఇది తేలేలా లేదు సిన్నా!" అన్నాడు అప్పన్న. "ప్రెసిడెంట్ తెలివైనోడు, కాదనకుండా దెబ్బనప్పించేండు" అన్నాడు మళ్లీ. "నాన్నను అడుగుదామా?" అన్నాడు ఆదిత్య. "సీరేస్తాడు ఇద్దర్నీ కలిపి. సంపాదించక్కర్లేదు, కానీ తగలేసే పనులేవీ సెయ్యకని ముందే సెప్పాడు" అన్నాడు అప్పన్న. "సరే! ఓ పనిచేద్దాం తాత, ముందు మిగతా ఏర్పాట్లన్నీ చూసుకుందాం. కావల్సినవన్నీ కొందాం. డప్పులకు ఇంకేమైనా దారుందేమో వెతుకుదాం, రేపు సాయంత్రం వరకూ టైమ్ ఉంది కదా!" అన్నాడు ఆదిత్య. ఆ సాయంత్రం తాతా మనవళ్లు ఇద్దరూ కావల్సిన సామాన్లన్నీ కొనుక్కొని వచ్చారు. తెలిసిన పెయింటర్ ఒకరిని రంగు వేయడానికి బెత్తాయించుకున్నారు, రంగులెలా వెయ్యాలో అప్పన్న చెప్పాడు. ఇంటికొచ్చాక పెట్టెలో ఉన్న పాత పులిచెవుల టోపీని, రబ్బరు తోకను చూపిస్తూ అన్నాడు అప్పన్న..

**"ఓసారి రంగేస్తే మునుపటి మెరుపొస్తాదీటికి" అని.**

రాత్రికి అప్పన్న మరికొన్ని జాతర కథలు చెప్పాడు, ధ్యాసగా విన్నాడు ఆదిత్య. తాత కథల మాటున, రేపటి సంగతేమిటన్న చింత, అంతా సవ్యంగా జరిగితే బావుణ్ను అన్న ఆత్రుతా కనిపించాయి ఆదిత్యకి. తెల్లారింది. స్నానాలు చేసుకుని గుడికి వెళ్లారు ఇద్దరూ. రాములవారి కల్యాణం చూడటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా పోటెత్తారు. మంత్రాలు, మంగళవాయిద్యాలు మైకులో మారుమోగుతున్నాయి. గుడి ప్రాంగణమంతా పండగ వాతావరణంతో కనిపిస్తున్నది. ఆభరణాలతో, అలంకరణలతో అందంగా ఉన్నారు సీతారాములు. దర్శనమయ్యాక మేళం వాయిస్తున్న వాళ్లను చూపిస్తూ అన్నాడు అప్పన్న.. "అదుగో! ఆ డోలు వాయిస్తున్నోడు రవణగాడు. ఆ పక్కన మృదంగంతోటి ఉన్నోడు సూరి. సన్నాయి వాయిస్తున్నోడు శ్యామలు. పులేషానికి మృదంగం, సన్నాయి అక్కర్లేదు. డోలుతోపాటూ డప్పు, బిగేలు ఉంటే సరిపోద్ది. అవన్నీ ఆలదగ్గర ఉంటాయి. మనకైతే ముందు వాయించినోళ్లే కావాలి" అని. తాత ఆలోచనలన్నీ అక్కడే ఉన్నాయి అనిపించింది ఆదిత్యకి. ఇప్పుడైతే ఇంక టైమ్ కూడా దగ్గర పడుతుంది, నిర్ణయం తీసుకోవాలి అనుకున్నాడు. "తాతా! నిన్న సామానుకి పోను, మన దగ్గర వెయ్యి రూపాయిల వరకూ ఉంది. ఊరెల్లాక, నాన్నని ఎలాగోలా ఒప్పించి డబ్బు పంపిస్తాను, అందాకా వెయ్యి ఎవరిదగ్గరైనా అప్పు తీసుకో! నువ్వు వెయ్యి అప్పడిగితే లేదనేవాళ్లు ఉండరు. ఆ ప్రసాదుకి ఫోన్ చేసి సాయంత్రం రమ్మని చెప్పు" అన్నాడు. నవ్వాడు అప్పన్న. "మా సత్తెం మేష్టారుకి నాటకాల పిచ్చి. గతేడాది వారాలకి సొంత డబ్బులతో సాంఘికడ్రామా వేసి, అప్పులపాలయిపోనాడు. ఈయేడు నా వంతులాగుంది" అన్నాడు. అందుకే నేనొక నిర్ణయానికి వచ్చాను. ఇకపై జాతరంటే మన కళలే ఉంటాయి, మన కళాకారులే ఉంటారు. దానికి మీ అందరి సహాయ సహకారాలు కావాలి. అప్పన్న గారికి పంచాయితీ తరుపున ప్రతినెలా రెండువేలు భత్యం ఇద్దామని నిర్ణయించుకున్నాను, వచ్చే ఏడాదికి ఆసక్తి ఉన్న ఓ అరడజను కుర్రాళ్లను పులివేషం వేయించేలా సన్నద్ధం చేసే బాధ్యతను అతనికి అప్పగిస్తున్నాను. అలానే సత్యం మాష్టారుగారికి ఒక నాటకం ట్రూపుని తయారుచేసే బాధ్యతను ఒప్పజెబుతున్నాను. దానికి అయ్యే ఖర్చునీ పంచాయితీ పెట్టుకుంటుంది. జాతరకు మనమిచ్చే విరాళాలను, మన కళలకు మనమిచ్చే ప్రోత్సాహకాలుగా ఉపయోగిద్దాం. ఈ చైతన్యం ఇక్కడితో ఆగిపోకూడదు. మనదైనదేదీ వదులుకోవద్దు. మన నిర్ణయం, మన గ్రామం మరో పదిమందికి ప్రేరణగా నిలవాలి" ప్రెసిడెంట్ మాటలకు, జాతరంతా కరతాళ ధ్వనులతో నిండిపోయింది. ఆ చప్పుడు, ఓ కొత్త సంస్కృతిని స్వాగతిస్తున్నంత అందంగా వినిపిస్తున్నది.

# ఆ హోటల్ కి భోజనం కోసం వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త...!







## జిల్లా కేంద్రంలో అత్యంత

## ఓ హోటల్లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన..?లి

**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అత్యంత రద్దీగల ఖలీల్ వాడి ప్రాంతంలో గల పాత డీఈఓ కార్యాలయం పక్కన ఉన్న ఓ హోటల్లో ఆ భోజనాలయానికి వెళ్లారు. అయితే హోటల్ నిర్వాహకులు తినడానికి వెళ్లిన వారి ఆర్డర్ తీసుకొని ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఇక్కడితోనే అసలు కథ మొదలైంది. ఆ రోగి బంధువులు హోటల్లో తినేసి బయటకు వెళ్లిన కొద్దిసేపట్లోనే వాంతులు విరోచనాలతో రోగి కోసం వచ్చిన బంధువులు వారు కాస్త ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఘటన నిజామాబాద్ నగరంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. జిల్లాలోని ఓ తండాకు చెందిన సదరు మహిళకు కలుషిత ఆహారం తినడంతో ఆమె పరిస్థితి ప్రస్తుతం సీరియస్ గా ఉందని ఆమె తరపు బంధువులు తెలిపారు. ఆహార భద్రత విషయంలో ఏమాత్రం ఫుడ్ సేఫ్టీ అధికారుల నియమాలు పట్టించుకోని సదరు హోటల్ యాజమాన్యం కటక్ కొన్ని రోజులుగా కుళ్ళిపోయిన ఆహారం పెడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. పలు హోటల్లో అడపాదప తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ రెగ్యులర్గా ఇలాంటి హోటళ్లలో తనిఖీలు చేయకపోవడం వెనక అంతర్యం ఏంటోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. చదరు హోటల్ యాజమాన్యానికి పార్కింగ్ స్థలం సైతం లేకపోవడం, పాత డీఈవో కార్యాలయాన్ని యదేచ్ఛగా వాడుకుంటున్నప్పటికీ ఇటు నగరపాలక సంస్థ అధికారులు గానీ, ఈ హోటల్లో ఎలాంటి ఆహార భద్రత నియమాలు పాటిస్తున్నారో సంబంధిత అధికారుల తెలవాలి. చదురు హోటల్ యజమాని నగరంలోని కొందరు రాజకీయ ప్రముఖులు, అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఆ హోటల్ యాజమాన్యం



ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# క్రీడలతో విద్యార్థుల మేధాశక్తి పెరుగుతుంది

















## నారాయణ పాఠశాల ప్రీమియర్ లీగ్ క్రీడల పోటీలను ప్రారంభించిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్

విశ్వాసం హాస్పిటల

డాక్టర్ కె విక్రమ్ రెడ్డిలి

స్కానింగ్ సెంటర్ డాక్టర్ కె స్వాతి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** క్రీడలతో విద్యార్థుల మేధాశక్తి శారీరక ఔన్నత్యాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శనివారం కూడా కూడా క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవెల్ క్రీడల పోటీలను డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఫ్లాగ్ హొస్టింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ఏజియంలు రమేష్ రెడ్డి, వెంకటరమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవెల్ క్రీడల పోటీలను సూర్యాపేట నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి 8 బ్రాంచీలు క్రీడల పోటీల్లో పాల్గొన్నట్లు తెలియజేశారు. సూర్యాపేట ఈ ఎన్ సి ఎస్ ఓఎంసిఎస్ మిర్యాలగూడ ఓ ఎం సి ఎస్, ఈ ఎన్ సి ఎస్ నల్గొండ ఈఎంసిఎస్, ఓఎంసీఎస్, కోదాడ ఈఎంసిఎస్ చౌటుప్పల్ ఎంసిఎస్ నకిరేకల్ ఈ ఎం ఎస్ బ్రాంచీలోనే జోనల్ లెవెల్ క్రీడలు నిర్వహించి ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుందని ఈ క్రీడల వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి శారీరక మానసిక ఉల్లాసంగా ఎంతో ఉత్సావంతంగా ఉంటారని నారాయణ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందు వసతులు ఉంటుందని ఈ క్రీడల వల్ల విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుటకు మానసిక ఉల్లాసంతో అల్లాదకరంగా ఉంటారని వీరి యొక్క మనసులో ఎలాంటి ఆలోచనలు ఉండకుండా క్రీడల వల్ల ప్రశాంతమైన నిచ్చల స్థితిలో మనసును నిమగ్నమై ఎంతో చురుకుగా పాల్గొంటారని ఈ విధంగా ఉండటం వల్ల విద్యార్థు లు చదువుల్లో అన్ని రంగాల్లో బాగా రాణిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వివిధ బ్రాంచీల నుంచి వచ్చిన పిఈటిలు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో..

**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చౌరస్తాలో ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పరామారావు గారు. ఈ సందర్భంగా వృద్ధులతో కేక్ కట్ చేయించి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి , దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి గారు, బాల్ రెడ్డి , గోవింద్ సింగ్ ,ఈరోజు మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ





శ్వేత రాజు ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చౌరస్తాలో ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమంలో మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పరామారావు గారు. ఈ సందర్భంగా




వృద్ధులతో కేక్ కట్ చేయించి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి , దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి , బాల్ రెడ్డి , గోవింద్ సింగ్ , మాదిరెడ్డి రాజిరెడ్డి , దిలీప్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.దిలీపు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కుళ్ళిన గుడ్డును ఎలా గుర్తించాలో తెలియడం లేదా.? ఇది మీ కోసమే..











చాలామంది మార్కెట్ల నుంచి ఒకేసారి డజన్ల కొద్దీ గుడ్లు కొనుగోలు చేసి ఇంటికి తీసుకొస్తారు. దీని వెనుక రెండు కారణాలు ఉండవచ్చు. మొదట గుడ్లు చౌకగా లభిస్తాయి. రెండవది మార్కెట్‌కు మళ్లీ మళ్లీ వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ ఆలోచన మంచిదే అయినప్పటికీ ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల కొన్నిసార్లు గుడ్లు చెడిపోతాయి. దీనికి ప్రధాన కారణం వాటిని నిల్వ చేసే విధానం. పాడైపోయిన గుడ్లు తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ కథనంలో, ఫ్రిజ్‌లో గుడ్లు ఎంతసేపు ఉంచాలి.. అదేవిధంగా పాడైపోయిన గుడ్లను ఎలా గుర్తించవచ్చో తెలుసుకుందాం రండి.

ఆరోగ్యం కోసం రోజుకు కనీసం ఒక గుడ్డైనా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తుంటారు. గుడ్డులో పలు ప్రోటిన్లు, శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు అనేకం ఉంటాయి. అందుకే గుడ్డు శరీరానికి మల్టీ విటమిన్‌గా ఉపయోగపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచడానికి దోహదపడుతుంది. పైగా పెద్దలతో పాటు పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటారు.

గుడ్లను ఫ్రిజ్‌లో ఎన్ని రోజులు ఉంచాలంటే: సుమారు నెల రోజుల పాటు ఫ్రిజ్‌లో గుడ్లను నిల్వ ఉంచవచ్చు. అదే బయటైతే మాత్రం ఒక వారం పాటు ఉండవచ్చు. అంతకుమించి నిల్వ ఉంచితే మాత్రం గుడ్లు చెడిపోతాయి.

నీటిలో ముంచడం: చాలా రోజుల పాటు గుడ్లను నిల్వ ఉంచి అవి బాగున్నాయా? లేదా? అని గుర్తించాలంటే ఓ సింపుల్ చిట్కాను అనుసరించవచ్చు.

## ఇంకా ప్రజల వద్దే రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు : ఆర్బీఐ



ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. నాటి నుంచి నవంబర్‌లో వ్యాపారం ముగిసే సమయానికి చలామణి నుంచి దాదాపు 98.08 శాతం మేర రూ.2వేల నోట్లు (%=ం 2,000 తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని తెలిపింది. ప్రస్తుతం రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది. కాగా, 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది. అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

## మరింత పెరగనున్న సిగరెట్లు, పొగాకు ధరలు!

### 21న జీఎస్టీ కౌన్సిల్ భేటీ



సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులతోపాటు శీతలపానియాల ధరల మరింత పెరగబోతున్నాయి. జీఎస్టీ పన్నురేటు హేతుబద్దీకరణలో భాగంగా ప్రస్తుతం వీటిపై విధిస్తున్న 28 శాతం జీఎస్టీని 35 శాతానికి పెంచాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ అధ్యక్షతన సోమవారం జీవోఎం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. జీవోఎం నిర్ణయానికి అనుగుణంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ ఈ నెల 21న సమావేశమైన తుది నిర్ణయం తీసుకోనున్నది. వీటితోపాటు దుస్తులపై పన్నును సవరించింది. రూ.1,500 లోపు రెడీమేడ్ గార్మెంట్‌లపై 5 శాతం పన్ను విధించనుండగా, అలాగే రూ.1,500 నుంచి రూ.10 వేల లోపు రెడీమేడ్ గార్మెంట్‌లపై 18 శాతం, రూ.10 వేలకు పైబడి గార్మెంట్‌లపై 28 శాతం విధించాలని జీవోఎం సూచించింది. కొత్తగా 148 ఉత్పత్తులపై పన్ను విధించాలని జీవోఎం సూచించగా, దీనిపై జీఎస్టీ నిర్ణయం తీసుకోనున్నది.

**కొత్తగా 35 శాతం**

ప్రస్తుతం జీఎస్టీ పన్నుల్లో నాలుగు స్లాబ్‌లు ఉండగా, కొత్తగా 35 శాతం రేటును కూడా చేర్చాలని జీవోఎం సూచించింది. కొత్త స్లాబ్‌లో పొగాకు, ఇందకు సంబంధించిన ఉత్పత్తులతోపాటు శీతలపానియాలు చేర్చాలని పేర్కొంది. ప్రస్తుతం 5, 12, 18,28 శాతం రేట్లలో పన్నులు విధిస్తున్నది. లగ్జరీ ఉత్పత్తులైన కార్లు, వాషింగ్ మెషిన్లు, పొగాకు ఉత్పత్తులు 28 శాతం స్లాబ్‌లో ఉన్నాయి.

## భారత్‌లో పాగాకు పావులుకదుపుతున్న స్కోడా మార్కెట్లోకి సరికొత్త కైలాక్ మాడల్

### గరిష్ఠ ధర రూ.14.40 లక్షలు




చెక్‌రిపబ్లిక్ వాహన సంస్థ స్కోడా.. భారత్‌లో పాగవేయడానికి పావులుకదుపుతున్నది. ఇప్పటికే పలు మాడళ్లను విడుదల చేసిన సంస్థ..తాజాగా మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయంగా అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న కాంప్యాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ సరికొత్త మాడల్‌ను పరిచయం చేసినట్లు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్ జనేబా తెలిపారు. రెండు రకాల్లో లభించనున్న ఈ కైలాఖ్ మాడల్ రూ.7.89 లక్షల నుంచి రూ.14.40 లక్షల ధరల శ్రేణిల్లో లభించనున్నదన్నారు. ఈ నూతన మాడల్‌తో వచ్చే ఏడాది 80 వేల యూనిట్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తొలి 33,333 కస్టమర్లకు కాంప్లిమెంటరీ కింద మూడేండ్లపాటు స్టాండర్డ్ మేంటనెన్స్ ప్యాకేజీ అందిస్తున్నది. ఇప్పటికే బుకింగ్‌లు ఆరంభించిన సంస్థ..వచ్చే నెల చివరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ప్రకటించింది.

## రూ.59కే ఫోన్‌పే ఆరోగ్య బీమా




ప్రముఖ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే.. సరికొత్త ఆరోగ్య బీమా ప్లాన్‌ను పరిచయం చేసింది. కేవలం రూ.59కే ఏడాదిపాటు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర 10కిపైగా అనారోగ్య సమస్యలు, వ్యాధులకు రూ.5వేలదాకా ఇన్సూరెన్స్ కవరేజీనిస్తున్నది. అలాగే రూ.99కి రూ.10వేలు, రూ.199కి రూ.25 వేలు, రూ.299కి రూ.50వేలు, రూ.499కి లక్ష రూపాయల వరకు బీమా కవరేజీని పొందవచ్చు. ఈ ప్లాన్ల ద్వారా పరిమితిలోపు దవాఖాన సదుపాయం, వైద్య పరీక్షలు, ఐసీయూ/రూమ్ అద్దె ఖర్చులను పాలసీదారులు క్లెయిం చేసుకోవచ్చు. ప్రధానంగా దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనివారే లక్ష్యంగా ఈ బీమాను తీసుకొచ్చామని ఫోన్‌పే చెప్తున్నది. ఉద్యోగులు సైతం తమ కంపెనీలు అందిస్తున్న గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు దీన్నో సప్లిమెంటరీగా వాడుకోవచ్చంటున్నది. చౌకగా ఆరోగ్య బీమాను పొందలేకపోతున్నవారికి ఈ ప్లాన్లు ఉపయుక్తంగా ఉంటాయని ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సీఈవో విశాల్ గుప్తా అంటున్నారు. యూజర్లు తమ ఫోన్‌పే యాప్ ద్వారానే ఈ ప్లాన్‌ను కొని ఉపయోగించుకోవచ్చు. అలాగే క్లెయిం ఫైలింగ్ చేసుకోవచ్చు. ఫోన్‌పే యూజర్లు తొలుత తమ ఫోన్‌పే యాప్‌లో ఇన్సూరెన్స్ సెక్షన్‌లోని 'వ్యూ ఆల్'పై క్లిక్ చేయాలి. కింద అదర్ ఇన్సూరెన్సెస్‌లో డెంగీ అండ్ మలేరియా ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత అక్కడ కనిపించే ప్లాన్లలో మీకు నచ్చినదాన్ని సెలెక్ట్ చేసుకొని కంటిన్యూపై క్లిక్ చేయాలి. కొత్తగా వచ్చే పేజీలో మీ పేరు, ఈ-మెయిల్ ఐడీ, పుట్టిన తేదీ తదితర వివరాలను టైప్ చేయాలి. చివరగా నిబంధనలకు లోబడి ఉంటామన్నదానిపై టిక్ చేసి, పేమెంట్ చేస్తే పాలసీ కవరేజీ మొదలైపోతుంది.

# రూపాయి గింగిరాలు.. మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి పతనం

### 12 పైసలు దిగజారి 84.72 వద్దకు క్షీణత



ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి గింగిరాలు తిరుగుతున్నది. డాలర్ ముందు ఏమాత్రం నిలువలేక భారతీయ కరెన్సీ అంతకంతకూ చతికిలపడిపోతున్నది మరి. సోమవారం మరో 12 పైసలు క్షీణించి మునుపెన్నడూ లేనివిధంగా 84.72 వద్దకు పతనమైంది. అంతర్జాతీయంగా అమెరికా కరెన్సీ డాలర్‌కు డిమాండ్ పెరిగి బలపడటం, దేశీయంగా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్న సంకేతాలు జీడీపీ గణాంకాలతో రావడం దెబ్బతీసింది. నిజానికి ఉదయం ఆరంభంలో రూపాయి పెరుగుతున్నట్టు కనిపించినా.. ఆఖరుకు నిరాశే మిగిలింది.

**ట్రంప్ సెగ...**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్ట్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. ఇక బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) దేశాల కరెన్సీలూ తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయని చెప్తున్నారు. బ్రిక్ సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం.

**4 రోజుల్లో...**

వరుసగా గత 4 రోజుల్లో జరిగిన ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఏకంగా 43 పైసలు కోల్పోవడం గమనార్హం. శుక్రవారం 13 పైసలు పడిపోగా, అంతకుముందు రెండు రోజులు 7 పైసలు, 11 పైసలు చొప్పున నష్టపోయింది. దేశీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దాదాపు గత రెండు నెలల్లో దేశంలోని ఫారెక్స్ నిల్వలు సుమారు 50 బిలియన్ డాలర్ల మేర హరించుకుపోయాయి.

**ప్రమాద ఘంటికలు...**

ఓవైపు దేశ జీడీపీ పతనం.. మరోవైపు రూపాయి విలువ క్షీణత.. ఇంకోవైపు పెట్టుబడుల ఉపసంహరణలు.. కలిసి ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. నానాటికీ పడిపోతున్న రూపాయి విలువ.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా.. ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నది. ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లో ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే కీలక రంగాల్లో వృద్ధి పడిపోవడం ఖాయం.

# దేశంలో భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ వినియోగం ఇది దేనికి సంకేతం?




దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆరు మాసాల గరిష్ఠ స్థాయికి చేరాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న సానుకూల పరిస్థితులకు సంకేతంగా ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. పండుగల సీజన్.. ఆ తర్వాత వెంటనే వచ్చిన పెళ్లిళ్ల సీజన్ కారణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ వినియోగం భారీగా పెరిగింది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ డేటా మేరకు.. ఈ ఏడాది నవంబర్ మాసంలో పెట్రోల్ అమ్మకాలు 3,418 వేల మెట్రిక్ టన్నులకు చేరాయి. గత ఏడాది నవంబర్ మాసంలో నమోదైన పెట్రోల్ అమ్మకాలతో పోలిస్తే.. ఈ ఏడాది నవంబర్ మాసంలో పెట్రోల్ అమ్మకాలు 9.2 శాతం పెరిగింది. అటు దేశంలో అత్యధికంగా అమ్ముడుపోతున్న ఇంధనమైన డీజిల్ అమ్మకాలు కూడా నవంబర్ మాసంలో పెరిగాయి. నవంబర్ మాసంలో 8.4 శాతం వృద్ధితో 8,158 వేల మెట్రిక్ టన్నుల డీజిల్ విక్రయాలు జరిగాయి. వర్షాకాలంలో పెట్రోల్, డీజిల్ విక్రయాలు తగ్గినా.. ఆ తర్వాత డిమాండ్ పెరగడంతో విక్రయాలు ఆరు మాసాల గరిష్ఠ స్థాయికి చేరాయి. అటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) సెగ్మెంట్ కూడా బలంగా ఉంది. ఏటీఎఫ్ వినియోగం నవంబర్ మాసంలో 7.7 శాతం వృద్ధితో 743 టీఎంటీలకు చేరుకుంది. ఏవియేషన్ రంగంలో నెలకొన్న అనుకూల పరిస్థితికి ఇది సంకేతంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. విమాన ప్రయాణాలు పెరగడంతో ఆ మేరకు ఏటీఎఫ్ వినియోగం పెరిగింది. అలాగే ఎల్పీజీ గ్యాస్ వినియోగం కూడా 7.3 శాతం పెరిగి 2,765 టీఎంటీ పెట్రోల్, డీజిల్ వినియోగం పెరగడం పట్ల దేశ పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. ఇతర దేశాల్లో మాంద్యం ప్రభావం మన దేశంపై లేదని.. దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని అనడానికి ఇదే తార్కాణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ డిమాండ్ మెరుగ్గా ఉండడం దేశ ఆర్థిక వ్యవస్థ పట్ల మరింత సానుకూల వైఖరి ఏర్పడేందుకు దోహదపడుతుందని చెబుతున్నారు.

# భారత కార్ల కంపెనీలు ఫుల్ ఖుషీ..! పెళ్లిళ్ల సీజన్‌లో కార్ల విక్రయాల జోరు



పండుగల సీజన్ ముగిసినప్పటికీ భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీలో జోష్ తగ్గలేదు. పెళ్లిళ్ల సీజన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మంచి గిరాకీ నెలకొనడంతో కార్ల విక్రయాలు నవంబర్ మాసంలో జోరందుకున్నాయి. మారుతి సుజుకీ ఇండియా, టాటా మోటార్స్, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ తదితర దిగ్గజ వాహన సంస్థ దేశీయ అమ్మకాలు పెరిగాయి. 2024 నవంబర్ మాసంలో దాదాపు 3,50,000 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గత ఏడాది (2023) ఇదే నెల నవంబర్ మాసంతో పోల్చితే కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధి నమోదయ్యింది. 2023 నవంబర్‌లో 3,35,954 యూనిట్ల విక్రయాలు జరిగాయి. పలు కారణాలతో నవంబర్ మాసంలో విక్రయాల జోరు కొనసాగడంతో భారత ఆటోమొబైల్ పరిశ్రమలో ఉత్సాహం నెలకొంది. పెళ్లిళ్ల సీజన్ , గ్రామీణ ప్రాంతాల నుంచి డిమాండ్ నెలకొనడంతో పాటు (స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్) అమ్మకాలు పెరగడం, లిమిటెడ్ ఎడిషన్ మోడళ్లకు డిమాండ్ నెలకొనడం వాహన విక్రయాల పెరిగేందుకు దోహపడినట్లు మారుతి సుజుకీ ఇండియాకు చెందిన మార్కెటింగ్ అండ్ సేల్స్ విభాగ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. ఫలితంగా ఫెస్టివల్ సీజన్ కారణంగా అక్టోబర్ మాసంలో ఏర్పడిన కార్ల విక్రయాల జోరు నవంబరు మాసంలో కూడా కొనసాగిందన్నారు.

**మారుతీ సుజుకీ కార్ల విక్రయాల్లో వృద్ధి..**

మారుతీ సుజుకీ నవంబర్ మాసంలో దేశీయ మార్కెట్‌లో 1,41,312 యూనిట్ల విక్రయాలను నమోదు చేసుకుంది. గత ఏడాది నవంబర్ మాసంలో నమోదైన 1,34,158 యూనిట్ల విక్రయాలతో పోల్చితే 5 శాతం వృద్ధిని సాధించింది. మారుతీ మొత్తం పోర్ట్ ఫోలియోలో ఎస్‌యూవీల వాటా 29 శాతంగా ఉన్నట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదట్లో ఇది 25.2 శాతంగానే ఉంది. యుటిలిటీ వాహనాల విక్రయాల్లో వృద్ధి నమోదుకాగా.. చిన్న కార్ల విక్రయాలు స్వల్పంగా తగ్గాయి. ఇటీవల స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ అయిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దేశీయ విక్రయాలు 2 శాతం తగ్గాయి. 2024 నవంబర్‌లో 48,246 యూనిట్ల విక్రయాలను హ్యుందాయ్ ఇండియా నమోదుచేసుకుంది. టాటా మోటార్స్ నవంబర్ మాసంలో 47,117 యూనిట్ల విక్రయాలతో 2023 నవంబర్ మాసంతో పోల్చితే 2.1 శాతం వృద్ధిని నమోదుచేసుకుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ 24,446 యూనిట్ల విక్రయాలతో 44.4 శాతం వృద్ధిని సాధించింది. 2023 క్యాలెండర్ ఇయర్‌లో మొత్తం 41.08 లక్షల యూనిట్ల కార్ల విక్రయాలు జరిగాయి. 2024 క్యాలెండర్ ఇయర్‌లో భారత ఆటోమొబైల్ పరిశ్రమ గత ఏడాదితో పోలిస్తే 4.2 శాతంగా ఉండే అవకాశముందని అంచనావేస్తున్నారు.

# కలిసొచ్చిన పెళ్లిళ్ల సీజన్.. సుజుకీ మోటార్ సైకిళ్ల విక్రయాల జోరు..!




పెళ్లిళ్ల సీసన్ కావడంతో సుజుకీ మోటార్ సైకిల్ విక్రయాలు నవంబర్ మాసంలో జోరందుకున్నాయి. 2024 నవంబర్ మాసంలో 94,370 యూనిట్లు అమ్ముడుపోయాయి. 2023 నవంబర్ మాసం (87,096 యూనిట్ల విక్రయాలు)తో పోల్చితే 2024 నవంబర్ మాసంలో సుజుకీ మోటార్ సైకిళ్ల విక్రయాల్లో 8 శాతం వృద్ధి నమోదయ్యింది. ఆ మేరకు జపాన్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో గత నెల నవంబర్‌లో దేశీయ వాహన విక్రయాలు 78,333 యూనిట్లుగా నమోదయ్యింది. గత ఏడాది ఇదే నెలలో జరిగిన 73,135 యూనిట్ల విక్రయాలతో పోల్చితే 7 శాతం వృద్ధి నమోదయ్యింది.

**నవంబర్‌లో పెరిగిన ఎగుమతులు..**

అలాగే నవంబర్ మాసంలో 16,037 యూనిట్ల సుజుకీ మోటార్ సైకిళ్లు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. 2023 నవంబర్ మాసంలో 13,961 యూనిట్లు ఎగుమతితో పోలిస్తే.. ఈ ఏడాది నవంబరు మాసంలో ఎగుమతుల్లో 15 శాతం వృద్ధి నమోదయ్యింది. పెళ్లిళ్ల సీజన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న గిరాకీ కారణంగా మోటార్ సైకిళ్ల విక్రయాలు నవంబర్ మాసంలో వృద్ధిని నమోదు చేసుకున్నట్లు ఆ సంస్థ వర్గాలు తెలిపాయి. మోటార్ సైకిళ్ల విక్రయాలు పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందనడానికి సంకేతమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో డిసెంబర్‌లోనూ విక్రయాల జోరు కొనసాగే అవకాశముందని అంచనావేస్తున్నారు.

# గుండె చప్పుడు వినదాం



మనిషి శరీరంలో అన్నీ ప్రధాన అవయవాలే! అయితే గుండె తర్వాతే మరేదైనా అనిపిస్తుంది. లయ తప్పకుండా కొట్టుకుంటూ మనిషి ప్రాణాన్ని నిరంతరం కాపాడేది గుండెకాయే! అయితే, హృదయం చుట్టూ ఎన్నో అపోహలు ఉన్నాయి. హృద్రోగానికి సంబంధించి ఎన్నో అభిప్రాయాలు మనలో పేరుకుపోయాయి. గుండె జబ్బు ముప్పు ఎవరికి, ఎంత వరకు ఉంటుందో తెలుసుకుంటే.. కాస్త గుండె దిటువు చేసుకోవచ్చు. గుండె వేగంగా కొట్టుకోవడంగుండెపోటుకు సూచనా? కాదు! వ్యాయామం, ఇతర కఠినమైన శారీరక శ్రమ చేస్తున్న సందర్భాల్లో గుండె వేగంగా కొట్టుకోవడం సహజమే.

### మాంసాహారులకు హృద్రోగాల ముప్పు ఎక్కువా?

హృద్రోగాలను నియంత్రించడంలో మంచి ఆహారానిది ప్రధాన పాత్ర. సరైన పోషకాలు ఉన్న ఆహారం తీసుకుంటే గుండె వ్యాధుల ముప్పును తప్పించుకోవచ్చు. మొత్తానికి మంచి జీవనశైలితో సంపూర్ణమైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటే, అది ఊపిరితిత్తుల వ్యాధికి సంకేతమా? శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అంటే, అది గుండెకు సంబంధించిన, గుండెకు సంబంధించని వ్యాధులకు సంకేతం. వీటిలో సీఓపీడీ, న్యుమోనియా, ఎనీమియా, ఆందోళన, గుండె లయలో తేడాలు (ఎట్రియల్ ఫైబ్రిలేషన్) లాంటివి ఉంటాయి. కానీ అత్యంత సాధారణమైంది మాత్రం గుండెపోటు. గుండెపోటు గురించి తెలుసుకోవడానికి ఏకైక మార్గం ఛాతీలో నొప్పి రావడమేనా? సినిమాల్లో చూసినట్లు ఛాతీనొప్పి అన్నివేళలా గుండెపోటుకు దారితీయదు. ఛాతీలో నొప్పితోపాటు బలహీనంగా ఉండటం, తలలో తేలికగా అనిపించడం, లేదంటే మూర్ఛ వచ్చినట్లుగా ఉండటం గుండెపోటు లక్షణాలు. ఇంకా చల్లటి చెమటలు పట్టడం, నొప్పిగా అనిపించడం, దవడల్లో ఇబ్బందిగా ఉండటం, మెడ లేదా వెన్నులో నొప్పి, ఒకటి లేదా రెండు చేతులూ, భుజాల్లో ఇబ్బందిగా ఉండటం, శ్వాస తక్కువ కాలం కొనసాగడం కూడా గుండెపోటుకు సంకేతాలు.

### బలమైన శరీరం బలమైన గుండె నిజమేనా?

భారీ కండరాలు ఉన్నవాళ్లను చూసి ఫిట్‌గా ఉన్నారని అనుకోవడం సహజం. ఇది అన్నిసార్లూ నిజం కాదు. పైపెచ్చు కండరాల నిర్మాణం కోసం శరీరానికి సరిపడని సప్లిమెంట్లను తీసుకుంటే కనుక, గుండెపోటు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లే.

### ఆటల్లో ఉన్నవారికి గుండెపోటు రాదా?

షేన్‌వార్న్ లాంటి ఆటగాళ్లు, సిద్ధార్థ శుక్లా లాంటి ఫిట్ సెలెబ్రిటీలు, గాయకుడు కేకే గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. కాబట్టి, ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యానికి సంబంధించి వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకుంటేనే మంచిది.

### గుండె మీద నిద్ర ప్రభావం చూపించదా?

ఆటంకాలు ఎక్కువగా ఉన్న నిద్ర, గురక ఫలితంగా రక్తపోటు పెరుగుతుంది. దాంతో గుండెపోటు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువే ఉంటాయి. కనీసం 6 నుంచి 8 గంటల నిద్ర తప్పనిసరి.

### గుండెపోటు ముప్పు పట్టణవాసులకు ఎక్కువగా ఉంటుందా?

ఇది చాలా మందిలో నెలకొన్న అపోహ. చాలా అధ్యయనాల్లో కూడా గత కొన్నేళ్లుగా గుండెపోటు ముప్పు ఇంతలంతలైనట్లు తేలింది. దీనికి అనారోగ్యకరమైన జీవనశైలి ప్రధాన కారణం. జీవితంలో ఎదురయ్యే వాస్తవాల నుంచి పాఠాలు నేర్చుకోకపోతే, ప్రమాదాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సి వస్తుంది. కాబట్టి, వాస్తవాలను తెలుసుకుంటే ఎప్పటికీ మంచిది.

# మాఫీ హామీకే మాఫీ



దగా అంటే ఏమిటో.. మోసం ఎలా చేయవచ్చో.. రాష్ట్ర రైతాంగానికి తెలిసివచ్చినట్టుగా మరెవరికీ అనుభవంలోకి రాలేదు. నమ్మి నానపోస్తే పుచ్చి బుర్రలైన కాంగ్రెస్ సర్కారు తీరే అందుకు కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అరచేతిలో స్వర్గం చూపినట్టు అన్నదాతలకు రైతు భరోసా ఆశచూపి అసలు రైతుబంధుకు ఎసరుపెట్టింది. ఈ కీలక హామీ అమలుపై అర్హులెవరో, అనర్హులెవరో తేలుస్తామనే సాకుతో మోకాలడ్డుపెట్టి ఏడాది కావస్తున్నది. ఇంకా మార్గదర్శకాలు, విధివిధానాలు, కమిటీలు, నివేదికలంటూ తాత్సారం చేస్తూనే ఉన్నది. టింగ్ టింగ్‌మని మోగే సెల్‌ఫోన్లు మూగబోయాయి. వడ్డీ వ్యాపారుల నుంచి రైతులను విముక్తం చేయాలన్న సమున్నత లక్ష్యం తో నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధుతో పాటు ఆపద కాలంలో ఆదుకునేందుకు రైతుబీమా పథకాన్ని కూడా అమలు చేసింది. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కాలాలు మారుతున్నా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం మాత్రం పడుతున్న దాఖలా కనిపించడం లేదు. లెక్కాపత్రం ఖరారు కాని కారణంగా కాంగ్రెస్ ఇచ్చిన మరో హామీ అయిన పంటల బీమా ఇంకా పట్టాలెక్కనే లేదు. ఇక మూడోది, రైతు కు అతి ముఖ్యమైనదీ అయిన రుణమాఫీ ఓ ప్రహసనంలా తయారైం ది. ఏడాదికాలంలో సర్కారు రుణమాఫీపై వేసినన్ని కుప్పిగంతులు మరి దేనిమీదా వేయలేదేమో. రేపుమాపనే బుకాయింపులకు ఇక తెరపడినట్టే. సర్కారు తీరును పసిగట్టినవారు ఎప్పుడో ఆశలు వదులుకున్నారు. ఇంకా ఆశలు పెట్టుకున్నవారికి ఇంతే సంగతులు అని చావుకబురు చల్లగా చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. వందరోజుల్లోనే రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎవరూ అప్పు తిరిగి కట్టరాదని, సోనియాగాంధీ కడతారని పీసీసీ అధ్యక్షుడి హోదాలో నాడు రేవంత్‌రెడ్డినే స్వయంగా అన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సవాలక్ష సాకులతో ఎగ్గొట్టాలని చూశా రు. ఇప్పుడు సినిమా పూర్తి కాకుండానే సీఎం రేవంత్ 'ఎండ్ కార్డు' వేశారు. మొదట్లో రూ.39,000 కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పిన సర్కారే క్రమంగా అంచనాలను రూ.31 వేల కోట్లకు తగ్గించింది. మళ్లీ ఇప్పుడు రూ.20 వేల కోట్లతో సరిపెట్టి కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసుకున్నది. పంచపాండవుల సామెతను గుర్తు చేస్తూ హళ్లికి హళ్లి, సున్నకు సున్న అని సరిపెట్టి చివరి విడత పూర్తయిందని దబాయించడం, బ్యాంకర్ల తప్పిదాలతో అంచనా రూ.11 వేల కోట్లు పెరిగిందని బుకాయించడం సీఎం రేవంత్‌కే చెల్లింది. తెల్ల రేషన్‌కార్డు లేని వాళ్లు, రూ.2 లక్షల పైచిలుకు రుణాలు కలిగినవాళ్ల మాటేమిటనేది ప్రశ్నగానే మిగిలింది. రైతులు నల్లచట్టాలపై ఢిల్లీని ముట్టడించినప్పుడు వారి పక్షాన ఉన్న ట్టు కల్లబొల్లి కబుర్లు చెప్పిన కాంగ్రెస్‌కు రైతులపై ప్రేమ ఏ మాత్రం ఉందో రాష్ట్ర సర్కారు హామీలపై వేసిన కుప్పిగంతులే తెలియజేస్తున్నాయి. మరోవైపు భూముల స్వాధీనం పేరిట సాగిస్తున్న పోలీసు రాజ్యాన్ని మనం ఇప్పుడు చూస్తున్నాం. రైతన్నలు తిరగబడి విరగపోట్లు పొడిస్తే ప్రభుత్వం పలాయనం చిత్తగించడమూ జరుగుతున్నది. అమలు సాధ్యం కాని హామీలు, ఆపై గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న గారడీ తేటతెల్లమైపోయింది. అలవిమాలిన హామీలు ఇవ్వొద్దంటూ ఆ పార్టీ పెద్దలే సన్నాయి నొక్కులు నొక్కడం విడ్డూరం. కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి ఇది నిదర్శనం. ఎడాపెడా హామీలు ఇచ్చేసి, కొర్రీలతో కోతలు పెట్టే మోసకారి ధోరణిపై అన్నదాత కన్నెర్రజేసే రోజులు ఎంతో దూరంలో లేవని రేవంత్‌రెడ్డి సర్కార్ గుర్తిస్తే మంచిది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సవాలక్ష సాకులతో ఎగ్గొట్టాలని చూశా రు. ఇప్పుడు సినిమా పూర్తి కాకుండానే సీఎం రేవంత్ 'ఎండ్ కార్డు' వేశారు. మొదట్లో రూ.39,000 కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పిన సర్కారే క్రమంగా అంచనాలను రూ.31 వేల కోట్లకు తగ్గించింది. మళ్లీ ఇప్పుడు రూ.20 వేల కోట్లతో సరిపెట్టి కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసుకున్నది. పంచపాండవుల సామెతను గుర్తు చేస్తూ హళ్లికి హళ్లి, సున్నకు సున్న అని సరిపెట్టి చివరి విడత పూర్తయిందని దబాయించడం, బ్యాంకర్ల తప్పిదాలతో అంచనా రూ.11 వేల కోట్లు పెరిగిందని బుకాయించడం సీఎం రేవంత్‌కే చెల్లింది.

# మళ్లీ కల్లోలితం తెలంగాణ కకావికలం

రోజువారీ అలవాటులో భాగంగా సోమవారం దినపత్రిక చేతిలోకి తీసుకోగానే పతాకవార్తగా తుపాకుల మోత కంటపడింది. ఏటూరునాగారం అడవుల్లో ఏడుగురికాల్చివేత దుర్వార్తను చదవాల్సి రావడం బాధాకరం. పదేండ్ల కిందట ప్రతి ఉదయం మోసుకొచ్చే నెత్తుటి సమాచారమే మళ్లీ పునరావృతమైపోయింది. వినకూడని,కనకూడని, కలలో కూడా రాకూడదనుకునే రాజ్యం రాసే రక్త చరిత్రను, మళ్లీ తెలంగాణ చదువుకోవాల్సిన దుస్థితి దాపురించింది. పాత దుర్దినాలు మరిచి, పదేండ్ల పాటు ప్రగతి వార్తలకు అలవాటు పడిన సమాజం, ఏడాదిగా ప్రభుత్వం నోటి నుంచి జాలువారుతున్న అబద్ధాన్ని, విసురుతున్న చేతి వాటాన్ని, మోపుతున్న నిర్బంధాన్నిచవిచూస్తున్నది. ఏడాదిలోనే అంతటా అలజడి, అన్ని వర్గాల్లోనూ ఆందోళన అలుముకున్నది. రాష్ట్రాన్ని వెనక్కి నడిపిస్తూ, ప్రజలను నిర్బంధంలోకి నెడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ సాగిస్తున్న అమానవీయ పరిపాలనపై అందరిలో ఆవేదన నిండుకున్నది. రాష్ట్ర ఆవిర్భావానికి మునుపు ఎలాంటి భయానక భౌతిక పరిస్థితి తెలంగాణలో ఉండేదో, ఏడాదిగా అదే విధమైన గడ్డుకాలం అన్ని గడపల్లోకి వచ్చిపడింది. అలజడి, ఆందోళన, అణచివేత అంతటా మళ్లీ వర్ధిల్లుతున్నది. పల్లెల్లో ఇనుప బూట్ల కవాతు, లాఠీల కోలాటం, సంకెళ్ల సవ్వడి, తుపాకుల గర్జన మళ్లీ మామూలైపోయింది. అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్ల వార్తలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పుడు తెలంగాణ నిప్పుల కుంపటిని నెత్తిన పెట్టుకొని దుఃఖిస్తున్నది. తెలంగాణకు మళ్లీ ఏ దుస్థితి రాకూడదనుకున్నామో, అదే విషమ పరిస్థితి రాష్ట్రమంతటా విస్తారమైపోయింది. శనివారం నాడు పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర సర్కార్ సాగిస్తున్న దారుణ దమనకాండకు వ్యతిరేకంగా, దేశ రాజధానిలో నిర్వహిస్తున్న సభకు విపక్ష పార్టీల మద్దతు కోరుతూ, తెలంగాణ భవన్‌కు వారొచ్చారు. ఆ సందర్భంగా కేంద్ర సర్కారే కాదు, రేవంత్‌రెడ్డి సర్కార్ కూడా హక్కుల హననంలో ఏడాదిలోనే ఎలా కర్కోటకంగా వ్యవహరిస్తున్నదో వారితో చర్చకు వచ్చింది. ఎన్నికలకు ముందు ఏడో గ్యారెంటీ పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిన స్వేచ్ఛను, నేడు ఎలా చెరసాలల్లో ఖైదు చేస్తున్నారనే అంశంపై లోతైన చర్చే నడిచింది. ఇప్పుడు రాష్ట్రమే ఆంక్షల వలయంలో, నిర్బంధం నీడలో విలవిలలాడుతున్నది. ఈ వికారమైన మార్పును నిలువరించకపోతే, తెలంగాణ స్వాభావిక ఔన్నత్యం మసకబారిపోతుందని అందరం చర్చించుకున్నాం. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి పోరులో, పరుగులో భాగంగా, ప్రభుత్వంలోని వ్యవస్థగత సంస్థల ఏమరుపాటుతో ఒకటో రెండో పొరపాట్లు దొర్లి ఉండవచ్చు. కానీ, వికాసానికి విరుద్ధంగా నేడు రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రయోగిస్తున్న దమనకాండ రాష్ట్రానికి ప్రమాదకరంగా మారిపోయింది. దేశంలో ప్రభుత్వాల పగ్గాలు వివిధ కారణాలతోనో, ప్రేరకాల ప్రభావ రీత్యానో రాజకీయ పార్టీల చేతులు మారడం సాధారణంగా జరిగేదే. కానీ, మారిన ప్రభుత్వం ఏ నమూనా నెత్తిన పెట్టుకొని నడుస్తున్నదనేది తొలి ఏడాది పాలనలో తేటతెల్లమైపోతుంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 2 రూపాయలకు కిలో బియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, బలహీన వర్గాల సంక్షేమం లాంటి అనేక అభ్యుదయ పథకాలు అమలుపరిచిన ఎన్టీఆర్ సర్కార్ కూడా 1989 ఎన్నికల్లో ఓడిపోయింది. కానీ, తదనంతర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను ఎలా తగులబెట్టిందో, తర్వాతి ఎన్నికల్లో ఏం జరిగిందో చరిత్రలో ఉండనే ఉన్నది. కాంగ్రెస్ చరిత్ర, రేవంత్‌రెడ్డి లాంటి వారి నేపథ్యం, స్వభావం తెలిసి తెలిసి, మధ్య తరగతి, బుద్ధి జీవులు మళ్లీ హస్తం పార్టీ విష ప్రచారం వలకు ఎరకావడమే తెలంగాణకు ఇక్కట్లు తెచ్చిపెట్టింది. తెలంగాణ పునాది సమూహమైన సామాజిక వర్గాలకు ఉన్న రాజకీయ స్పష్టత, నాలుగు అడుగులు ముందుకు జరిగిన వర్గాలకు



కరువవ్వడం వల్ల, ఇప్పుడు మళ్లీ తెలంగాణ తల్లడిల్లుతున్నది. కడుక్కున్న చేతులు ప్రదర్శించినంత మాత్రాన, నేర చరిత్ర, స్వభావం ఏ సంస్థ నుంచైనా, అందునా కాంగ్రెస్ నుంచి మాయమైపోతుందా..?. దానివల్లనే కాంగ్రెస్ మార్క్ అమానవీయ పరిపాలనను ఏడాదిగా ఎదుర్కోక తప్పటం లేదు. చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పెంచిన జైళ్లు, పండించిన వంచన, పారించిన నెత్తురు అవగాహనపరులకు తెలియదా..? వృద్ధిని ఉరికొయ్యకు వేలాడదీసే హస్తం పార్టీ ప్రభుత్వాల సహజత్వం, దశాబ్దాలుగా మన దేశం, రాష్ట్రం మోసిన సత్యం మరిస్తే ఎలా..?. ప్రభావితవర్గాల తొందరపాటు, సమాజానికి ఎంత నష్టం చేస్తుందో, తెలంగాణకు అనుభవంలోకి వచ్చింది. సొంత ఊరిలో మాజీ సర్పంచ్ మరణానికి కారణమవ్వడమేకాక, స్వప్రయోజనాల కోసం, సొంత నియోజకవర్గ పేద, గిరిజన రైతులను హింసించి, జైళ్లపాలు చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్, రాష్ట్రాన్ని మాత్రం వదిలేస్తుందా..?. అందుకే ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, న్యాయం అడిగినోళ్లందరికీ బేడీలు తొడిగేస్తున్నది. నిర్బంధాన్ని విస్తరించి, జనాన్ని భయంతో నిలువరించడం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుంది? ప్రజలపై రాజ్యహింస విజయం సాధించిన చరిత్ర ఏ దేశంలో, రాష్ట్రంలోనైనా ఉన్న దా..?. అయినా సరే అవకాశం దొరికిన ప్రతిసారి కాంగ్రెస్ అదే నియంతృత్వ నమూనాను అనుసరించడం సర్వ సాధారణం. ఏడాదిలో ఎన్ని సర్కార్ నేరాలు తెలంగాణలో జరిగా యో లెక్కే లేదు. సీఎం రేవంత్ సొంత జిల్లాలోనే షాద్‌నగర్‌లో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ సంఘటన, నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులపై థర్డ్ డిగ్రీ, బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణ హత్య, లగచర్లలో గిరిజనులపై అమానుషం ఇలా ఎన్నో దారుణాలు యథేచ్ఛగా జరిగిపోయాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, అక్రమ కేసులు షరామామూలైపోయాయి. ప్రధాన విపక్షమైన బీఆర్ఎస్ నేతలపైనే రెండు వేలకు పైగా అక్రమ కేసు లు నమోదు చేసి, కాంగ్రెస్ సర్కార్ తన వికృత నైజాన్ని చూపెట్టింది. ప్రజాసంఘాలు, పౌరహ క్కుల సంస్థలపై సహితం ఉక్కుపాదం మోపు తూ, ప్రజాస్వామ్య నిరసనలపై సర్కారే హింస ను ప్రయోగిస్తున్నది. తెలంగాణ ఉద్యమ సమయంలో థర్డ్ యాక్ట్ అమలులో లేదు. కానీ, రేవంత్ సర్కార్ తెలంగాణ జిల్లాల్లో నెలల పాటు థర్టీ యాక్ట్ అమలుపరుస్తూ, సభలూ, సమావేశాలు, నిరసనలపై ఉక్కుపాదం మోపింది. ఏడాదిలోనే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు ఇలా తెలంగాణ అడవి బూటకపు ఎన్‌కౌంటర్లకు కేంద్రంగా మార్చివేయబడింది. చివరికి ఎదురుకాల్పులపై నిజ నిర్ధారణ కోసం వెళ్లిన పౌరహక్కుల సంఘం నేతలు, మేధావులను అక్రమంగా అరెస్టు చేసేశారు. ఈ విధమైన రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్బంధ విధానం చివరికి సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో నెలకొన్న దుస్థితిని పరిశీలించే హక్కునూ ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు నిరాకరిస్తున్నది. సర్కార్ నిర్లక్ష్యానికి దాదాపు 50 మంది గురుకుల, సంక్షేమ వసతిగృహాల విద్యార్థులు బలైపోయారు. చావు తో యుద్ధం చేసి శైలజ అనే గురుకుల విద్యార్థిని చివరికి నిమ్స్‌లో తనువు చాలించింది. వివిధ రంగాల్లో పేదవర్గాల విద్యార్థులు ఎదిగి, తెలంగాణకు వేల కోట్ల సంపదగా మారాలనే మానవీయ సంకల్పంతో, స్వరాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గురుకులాలను తీర్చిదిద్దింది. అలాంటి ఆధునిక వికాసాలయాలను రేవంత్‌రెడ్డి సర్కార్ విధ్వంసం చేయడానికి వేగంగా పావులు కదుపుతున్నది. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని ఐదుగురు సభ్యుల బృందంలో ఒకడినైన నేనూ, వారితోపాటు క్షేత్రస్థాయి పరిస్థితిని అధ్యయనం చేయడానికి షేరిగూడ గురుకులానికి వెళ్లాను. ఆ సందర్భంగా 'అన్నం సరిగ్గా పెట్టకున్నా సరే చదువు కూడా సరిగ్గా చెప్పకపోతే మా బతుకులు ఏం కావాలి సార్' అని ఒక విద్యార్థి మాతో ఆవేదనగా మాట్లాడుతుంటే, మాకు ఎనలేని బాధ కలిగింది. ఎన్ని కఠిన పరిస్థితులనైనా ఎదుర్కొని, ఎదగాలని ఆశ పడుతున్న వర్గాల విద్యార్థులకు, అవకాశాలనూ సర్కారే నిరాకరిస్తే, దూరం చేస్తే, వారికి నిజంగానే మరో మార్గమేది? నెహ్రూ అన్నట్టు బహుళార్థక సాధక సాగు నీ టి ప్రాజెక్టుల్లాగానే, సంక్షేమ వసతిగృహాలు సైతం ఆధునిక దేవాలయాలే. పేదరికం, వివక్ష తదితర సామాజిక అంతరాల అంతానికి, ఈ రెండూ అత్యంత కీలకమైనవి. అయినా విధ్వంసాన్ని నమ్ముకున్న రేవంత్ సర్కార్, కాళేశ్వరం కూలిపోవాలని కలగంటున్నట్టే, గురుకులాలు కూడా మూతపడాలని ఉబలాటపడకుండా ఉం టుందా..? పాలకుడి నిర్లక్ష్యం, అహంకారం సమాజానికి ఎంత నష్టం చేస్తుందో రేవంత్ సర్కార్ పాలనాతీరుతో తెలిసిపోయింది. 'ఏడాదిలో ఏమవుతుంది/ ఇంకా కొన్నాళ్లాగమంది/ చెల్లాచెదురైన తెలుగు వారంతా/ తెల్లబోయి చూశారు' అని శరచ్చంద్రిక (ఖడ్గ సృష్టి) లో శ్రీశ్రీ గారు రాసినట్టు, నేడు రేవంత్ రెడ్డి సర్కార్ తీరుకు, తెలంగాణ జనమంతా విస్తుపోయి చూస్తున్నారు. గ్యారెంటీల అమలు దేవుడెరుగు, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో, అసహజ వాతావరణాన్ని సర్కారే సృష్టిస్తుండటం దారుణం. ప్రజల పట్ల సానుకూల దృక్పథం లేని వికార స్వభావాన్ని ప్రభుత్వం పదే పదే ప్రదర్శిస్తున్నది. కూల్చివేతలు, కాల్చివేతల విధానాన్ని అవాహ నం చేసుకున్న రేవంత్ సర్కార్, రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచ బ్యాంకు విధానాలకు ప్రయోగశాలగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నది. 'పాలన ఏం పాలన.. ఇది ఫాసిస్ట్ పాలన.. కాంగ్రెస్ పాలన. కర్కశ మూకల పాలన.. పాలన, ఇది ఏమి పాల న' అని ఎనభై దశకంలో జనం పాడుకున్న పాట మళ్లీ యథాతథంగా పాడుకునే పరిస్థితులు పునరావృతమయ్యాయి. వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ, ఉపాధి, సేవల రంగాల్లో సంక్షోభం సృష్టిం చి, వరల్డ్ బ్యాంక్ దయాదాక్షిణ్యాల ఆధారిత రాష్ట్రంగా మలిచే కుట్రలు అమలవుతున్నాయి. పదేండ్ల ప్రగతి కష్టపడి కూడబెట్టుకొని దొంగల పాలు చేసినట్టయింది. అయినా నేడు తిరగబడుతున్న తెలంగాణ మళ్లీ తన ఆత్మగౌరవాన్ని, అస్తి త్వాన్ని కచ్చితంగా నిలబెట్టుకొని తీరుతుంది.

# పురుషులకే ఎక్కువ ముప్పు

ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు మరికొన్ని క్యాన్సర్ల బారినపడుతూ పురుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. క్యాన్సర్‌కు ఆడ, మగ, చిన్న, పెద్ద తేడా లేదు. కానీ, మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకం, జన్యుపరమైన సమస్యల కారణంగా మగవాళ్లు అధికంగా క్యాన్సర్ రోగాల బారినపడుతున్నారు. మగవాళ్లని వెంటాడుతున్న క్యాన్సర్‌లపట్ల వాళ్లకు అవగాహన ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పురుషులకు ఎలాంటి క్యాన్సర్లు ఎక్కువ వస్తున్నాయి? వాటికి కారణాలు, చికిత్సతోపాటు ఆ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నేటి ఊపిరిలో తెలుసుకుందాం. క్యాన్సర్.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. దీని బారినపడుతున్న వాళ్లు ఏటా పెరుగుతున్నారు. ఈ వ్యాధి సోకే సగటు వయసు కూడా తగ్గిపోతున్నది. ఆధునిక వైద్య విధానాలు, సాంకేతిక పద్ధతుల్లో ఎంతో అభివృద్ధి జరిగింది. వీటి ద్వారా క్యాన్సర్‌ని గుర్తించడం, చికిత్స చేయడంలో ఎంతో మార్పు వచ్చింది. అయినా అవగాహనారాహిత్యం వల్ల క్యాన్సర్ మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు నోటి క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, చర్మ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నవాళ్లలో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు.

### సిగ్గుపడితే సమస్యే...

క్యాన్సర్ బారినపడిన పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లే ఎక్కువ. సాధారణ క్యాన్సర్లతోపాటు పురుషులకు మాత్రమే వచ్చే ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడేవాళ్లు పెరగడం ఆందోళన కలిగించే పరిణామం. పురుష జననేంద్రియ వ్యవస్థలో ప్రొస్టేట్ అనే గ్రంథి ఉంటుంది. ఇందులో వీర్యం ఉత్పత్తి అవుతుంది. అలాగే మూత్ర విసర్జన, వీర్యస?లనాలను ఇది నియంత్రిస్తుంది. ఈ గ్రంథి మూత్రం రావడం, మూత్ర విసర్జన ఆపడం వంటి (స్విచ్చింగ్) నియంత్రణలకు ప్రేరణనిస్తుంది. మూత్రాశయానికి కింద, పురుష నాళానికి పైన ప్రొస్టేట్ గ్రంథి కడుపులో అమరి ఉంటుంది. ఇది పురుష జననాంగాలకు సమీపంలో ఉంటుంది. ఈ గ్రంథికి క్యాన్సర్ సోకితే దానిని ప్రొస్టేట్ క్యాన్సర్ అంటారు. ప్రొస్టేట్ గ్రంథి క్యాన్సర్ బారినపడినప్పుడు మూత్రం విసర్జనలో తేడాలుంటాయి. మంట లేదా నొప్పి, మూత్ర విసర్జన పూర్తయిన భావన కలగకపోవడం లాంటి మార్పులుంటాయి. అలసట ఉంటుంది. ఈ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. పరీక్షలు చేయించుకోరు. అందువల్ల ప్రొస్టేట్ క్యాన్సర్‌ని చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. తొలి దశల్లో గుర్తిస్తే ఏ క్యాన్సర్‌ని అయినా తేలిగ్గా నివారించవచ్చు. కానీ, ప్రొస్టేట్ క్యాన్సర్ లక్షణాలు తొందరగా బయటపడకపోవడం, బయటపడినా గుర్తించకపోవడం వల్లనే చివరి దశల్లో ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. కాబట్టి మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి బారినపడకుండా మగవాళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### పరీక్షలే పరిష్కారం...

పురుషుల్లో.. కడుపులో జననాంగాలకు సమీపంలో నొప్పి కలిగితే ఇతర నొప్పి అనుకుని వదిలేస్తుంటారు. కొంతమంది ఆ నొప్పి గురించి అవగాహన లేక, ఉన్నా చెప్పుకోవడానికి సిగ్గుపడతారు. అదే తగ్గిపోతుందిలే అనే భావనతో ఉంటారు. కొన్నాళ్ల తర్వాత సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదిస్తారు. ఇలాంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రొస్టేట్ క్యాన్సర్‌ని గుర్తించే ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ) రక్త పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష క్యాన్సర్‌ని నిర్ధారించలేదు. కాబట్టి ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ స్థాయిని బట్టి తర్వాత ఎం.ఆర్.ఐ., బయాప్సీ పరీక్షలు కూడా చేయించుకోవాలి. సాధారణంగా 50 ఏళు దాటిన పురుషులు ఏడాదికి ఒకసారి ప్రొస్టేట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి. ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష ద్వారా ప్రొస్టేట్ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తారు. ఒకవేళ తండ్రి, తల్లి వైపు రక్తసంబంధీకుల్లో ఎవరైనా ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడితే 40 ఏళ్ల వయసు నుంచే ఏడాదికి ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి.

### పుట్టుమచ్చలతో పొంచి ఉన్న ముప్పు...

స్త్రీ, పురుషుల్లో చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు కొన్ని సందర్భాల్లో చర్మ క్యాన్సర్‌లకు దారితీయొచ్చు. అందుకని చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు పరిమాణంలో, ఆకారంలో మార్పులు గుర్తిస్తే వైద్యులను సంప్రదించాలి. చర్మంపై ఉన్న పుట్టుమచ్చలు సాధారణమైనవా లేక క్యాన్సర్ మచ్చలో నిర్ధారించేందుకు ఏబీసీడీఈ పద్ధతిని అనుసరించాలి. ఏబీసీడీఈ పద్ధతి అంటే ఏ- ఒక పుట్టుమచ్చను రెండు అర్ధ భాగాలుగా విభజించి చూసినప్పుడు రెండు భాగాలు ఒకేలా ఉండకూడదు. బీ- పుట్టుమచ్చ అంచులు లేత రంగులో లేదా గరుకుగా ఉండకూడదు. సీ- పుట్టుమచ్చ రంగులో మార్పు రాకూడదు. డీ- పుట్టుమచ్చ వ్యాసం 1/4 అంగుళం కన్నా ఎక్కువగా ఉండకూడదు. ఈ- పుట్టుమచ్చ చర్మం మీద ఉబ్బెత్తుగా, వాచినట్లుగా ఉండొద్దు. పుట్టుమచ్చను పరిశీలించినప్పుడు పై లక్షణాలు ఉన్నట్లయితే వైద్యుణ్ని సంప్రదించాలి.

### పెద్దపేగు క్యాన్సర్...

పెద్దపేగులో తొలుత చిన్న గుల్లలు ఏర్పడి, అవి క్రమంగా క్యాన్సర్ కణుతులుగా మార్పుచెందే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలు తరచుగా ఎదుర్కొంటుంటే పెద్దపేగు క్యాన్సర్‌గా అనుమానించాలి. ఆలస్యం చేయకుండా వైద్యులతో నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి. దయేరియా, మలబద్ధకం సమస్యలు దీర్ఘకాలంగా ఉండటం. పొత్తికడుపు భాగంలో నొప్పి లేదా పట్టేసినట్లు ఉండటం. ఆకస్మికంగా బరువు తగ్గడం. మలద్వారం వద్ద రక్తస్రావం కావడం, మలంలో రక్తం పడటం. వీరు అప్రమత్తంగా ఉండాలి గతంలో క్యాన్సర్ వచ్చి తగ్గిన వారు. అల్సరేటివ్ కొలైటిస్ ఉన్నవారు. రక్త సంబంధీకుల్లో (తల్లిదండ్రులు, తోడబుట్టినవారు, పిల్లలు)ఎవరికైనా క్యాన్సర్ ఉన్నట్లు తేలితే అప్రమత్తంగా ఉండాలి. ఈ తరహా ఇబ్బందులు ఉన్నట్లయితే ప్రతి మూడేండ్లకు ఒకసారి ఎఫ్‌వోబీటీ, ఫ్లెక్సిబుల్ సిగ్మాయిడో స్కోపి వంటి పరీక్షలు చేయించాలి.



### ఓరల్ క్యాన్సర్...

భారత దేశంలో రోజురోజుకు పెరుగుతున్న పెరుగుతున్న క్యాన్సర్ కేసుల్లో నోటి (ఓరల్) క్యాన్సర్‌లు ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఈ రోగుల్లోనూ పురుషులే అధికంగా ఉన్నారు. అందుకని ప్రతి వ్యక్తికీ నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ ఎంతో అవసరం. సాధారణంగా నోటిలో కలిగే ప్రాథమిక మార్పుల వల్ల కూడా ఈ రుగ్మతను ఆరంభ దశలో గుర్తించవచ్చు. పొగాకు ఉత్పత్తులు తినడం, పొగతాగడం, మద్యపానం తదితర కారణాల వల్ల ఈ నోటి క్యాన్సర్ వస్తుంది.

### చికిత్సా పద్ధతులు...

క్యాన్సర్ సోకిన భాగం, వ్యాధి ఉన్న దశ, రోగి వయసు, మెడికల్ హిస్టరీ ఆధారంగా చికిత్సా పద్ధతులు ఆధారపడి ఉంటాయి. సర్జరీ, రేడియేషన్, కీమో, టార్గెటెడ్ థెరపీతోపాటు కొన్నిరకాల సమ్మేళన థెరపీలను కూడా అవసరానికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుంది. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే స్టేజ్-1, స్టేజ్-2లో కూడా కేవలం సర్జరీతోనే వ్యాధిని శాశ్వతంగా నయం చేయవచ్చు. సర్జరీ తర్వాత పునర్నిర్మాణ శస్త్రచికిత్స అవసరం ఎక్కువగా ఉంటుంది. స్టేజ్-3, 4లో ఉన్న రోగులకు కీమో, రేడియేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. 3 డీసీఆర్‌టీ, వీఎంఏటీ, ఐజీఆర్‌టీ, ఐజీకేటీ, బ్రాకీథెరపీ, బీమ్ థెరపీలాంటి ఆధునిక పద్ధతులతో రేడియోథెరపీ ద్వారా చికిత్స అందించవచ్చు. సాధారణంగా ఈ క్యాన్సర్లకు కీమో థెరపీ పాత్ర తక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. కొన్ని సందర్భాలలో కీమోను మిశ్రమ చికిత్సగా అందిస్తారు.ఉపశమనం కోసం పాలియేటివ్ కేర్‌నూ ఉపయోగించాల్సి వస్తుంది.

### నోటి క్యాన్సర్ హెచ్చరికలు..

నోటిలో మార్పులను నిర్లక్ష్యం చేయకూడదు. వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. మద్యపానం, ధూమపానం, గుట్కా, పాన్ మసాలా నమిలే అలవాటు వెంటనే మానుకోవాలి. నోటిలో ఏవైనా గడ్డలు లేదా అసాధారణ మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి, సకాలంలో చికిత్స తీసుకోవాలి. నోటిలో లేదా గొంతులో, చెంపలపై ఏర్పడే పుండ్లను తేలికగా తీసుకోవద్దు. డాక్టర్ చింతమడక సాయిరామ్ క్లినికల్ ఆంకాలజిస్ట్ ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్.

## 400 నగరాలకు స్విగ్గీ విస్తరణ
## పది నిమిషాల ఫుడ్ డెలివరీ సేవల విస్తరణ..!




ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ల మధ్య రోజురోజుకు పోటీ పెరుగుతోంది. బెంగళూర్ కేంద్రంగా కస్టమర్లకు ఫుడ్ డెలివరీ సేవలందిస్తున్న యాప్ 'స్విగ్గీ ' తన సేవలను విస్తరిస్తోంది. తన పది నిమిషాల ఫుడ్ డెలివరీ సర్వీస్ 'బోల్ట్' సేవలను దేశంలోని 400 పై చిలుకు నగరాలకు విస్తరిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. తొలి దశలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబై, పుణె నగరాల్లో స్విగ్గీ తన బోల్ట్ సేవలను ప్రారంభించింది. క్విక్ కామర్స్ డార్క్ స్టోర్స్ గల జెప్టో గత నెలలో లిమిటెడ్ ఫుడ్ ఐటమ్స్ తో కేఫ్ బిజినెస్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరులోనే స్విష్' అనే పది నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్.. బెంగళూరు నగర పరిధిలోనూ, ఇతర ప్రథమ శ్రేణి నగరాల్లో సేవల విస్తరిస్తోంది. ఇందుకోసం ఎసెల్ నుంచి 20 లక్షల డాలర్ల సీడ్ ఫండ్ సేకరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బోల్ట్ సేవలకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని స్విగ్గీ వెల్లడించింది. తర్వాత హర్యానా, తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల పరిధిలో బోల్ట్ సేవలకు కస్టమర్ల నుంచి ఆదరణ ఉందని వివరించింది. తక్కువ సమయంలో తయారయ్యే ఆహార పదార్థాలను మాత్రమే బోల్ట్ కింద డెలివరీ చేస్తామని స్విగ్గీ తెలిపింది. ఈ తరహా ఆర్డర్లకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సంబంధిత రెస్టారెంట్లతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించిది. డెలివరీ బాయ్స్ భద్రతను దృష్టిలో పెట్టుకుని సాధారణ, బోల్ట్ ఆర్డర్ల డెలివరీ గురించి తెలియజేయడం లేదని పేర్కొంది. ప్రస్తుతం రెండు కి.మీ పరిధిలో మాత్రమే బోల్ట్ సేవలను పరిమితం చేశామని, భవిష్యత్ లో విస్తరిస్తామని వివరించింది. ఈ బోల్ట్ ఆర్డర్ల డెలివరీ కోసం డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని స్పష్టం చేసింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం..
## అదే బాటలో వెండి.. కారణమిదేనా..?!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెండిండ్ల సీజన్ కొనసాగుతున్నది. అయినా, బంగారం, వెండి ధరల్లో అనిశ్చితి కొనసాగుతున్నది. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర (24 క్యారట్స్) రూ.200 పతనమై రూ.79,100లకు చేరుకున్నది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,800 పలికింది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,400 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.79 వేల వద్ద ముగిసింది. ఇక సోమవారం కిలో వెండి ధర రూ.2,200 తగ్గి రూ.90 వేల వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,200 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం ధర రూ.478 పతనమై రూ.75,896లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.574 పడిపోయి 88,307లకు చేరుకున్నది. అంతర్గత ట్రేడింగ్ లో కిలో వెండి ధర రూ.1,081 పడిపోయి రూ.87,800లకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 23.50 డాలర్లు పతనమై 2,657.50 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఇంట్రాడే ట్రేడింగ్ లో పుత్తడి ఔన్స్ ధర 2621 డాలర్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఔన్స్ వెండి ధర 1.36 శాతం తగ్గి, 30.69 డాలర్లు పలికింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్
## మార్కెట్లు 80వేల మార్క్‌ని దాటిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఇటీవల వరుస నష్టాలతో ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు సోమవారం లాభాల బాటలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు పెరిగిన కొనుగోళ్లతో.. సెన్సెక్స్ ప్రారంభంలోనే 500 పాయింట్లకుపైగా పెరిగింది. ముఖ్యంగా చివర సెషన్‌లో మార్కెట్లలో కొనుగోళ్లు కనిపించడంతో సెన్సెక్స్ 80వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 79,743.87 పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 79,308.95 పాయిం కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,337.82 పాయింట్లకు పెరిగింది. చివరకు 445.29 పాయింట్ల నష్టంతో 80,248.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 142.90 పాయింట్ల లాభంతో 24,274 వద్ద ముగిసింది. నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్అండ్‌టీ నష్టపోయాయి. రియాల్టీ, ఫార్మా, మెటల్, ఆటో, మీడియా ఒకశాతం శాతం వృద్ధితో లాభాల్లో ముగిశాయి. బీబీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం శాతం చొప్పున పెరిగాయి.

## రుణ భారం తగ్గేదెలా?




రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించింది. దీంతో రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లు ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ఫలితంగా బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నవారికి ఉపశమనం కలగడం కలగానే మారిపోతున్నది. ముఖ్యంగా గృహ రుణగ్రహీతలపై భారం తడిసి మోపెడవుతున్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అయితే బ్యాంకింగ్ రంగ నిపుణులు ఈ రుణ భారం తగ్గించుకోవడానికి కొన్ని మార్గాలను సూచిస్తున్నారు.

**ఇదీ సంగతి..**

గృహ రుణం వంటి దీర్ఘకాల లోన్లను తీసుకున్నవారికి అధిక వడ్డీరేట్లు శరాఘాతమే అవుతాయి. అయితే రుణ కాలపరిమితిని వీలైనంత తగ్గించుకుంటే వడ్డీ భారం కూడా తక్కువగా పడుతుందని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. చక్రవడ్డీ నుంచి ఉపశమనం లభిస్తుండటమే ఇందుకు కారణం. ఉదాహరణకు పదేండ్ల కాలవ్యవధితో రూ.50 లక్షల రుణాన్ని 9 శాతం వార్షిక వడ్డీరేటుకు తీసుకున్నైట్టైతే రూ.26 లక్షలు అదనంగా చెల్లించాల్సి వస్తున్నది. కానీ ఇదే రుణాన్ని 15 ఏండ్ల కాలవ్యవధితో తీసుకుంటే వడ్డీ భారం రూ.41 లక్షలకు, 20 ఏండ్లకైతే రూ.58 లక్షలకు పెరుగుతున్నది. కాబట్టి వీలున్నప్పుడల్లా కొద్దికొద్దిగా అసలు రుణాన్ని తీర్చుతూపోతే టెన్యూర్‌ను తగ్గించుకోవచ్చు. ఈఎంఐలను మాత్రం తగ్గించుకోకూడదని గుర్తుంచుకోవాలి. ఈఎంఐ తగ్గితే భారం అంతే ఉంటుంది. అలాగే పెరిగే మీ ఆదాయాన్నిబట్టి ఏటా మీ ఈఎంఐలను పెంచుకుంటూపోయినా రుణ భారం తగ్గుతుందని సూచిస్తున్నారు. ఈఎంఐని ఏటా 5 శాతం పెంచుకుంటూపోయినా 20 ఏండ్ల కాలవ్యవధితో ఉన్న గృహ రుణం 18 ఏండ్లకు తగ్గించుకోవచ్చని చెప్తున్నారు. ఈఎంఐ 10 శాతం పెంచుకుంటే 9 శాతం వార్షిక వడ్డీరేటుతో ఉన్న రూ.50 లక్షల రుణం కాలవ్యవధి 10 ఏండ్లకు తగ్గుతుంది.

## వడ్డీ రేట్లు మార్చిన ప్రభుత్వ బ్యాంక్.. డిసెంబర్ 1 నుంచే అమలు.. 5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది?

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంక్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించినట్లు ప్రకటించింది. సవరించిన కొత్త ఎఫ్‌డీ వడ్డీ రేట్లను డిసెంబర్ 1వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చింది. దీంతో గరిష్ఠంగా 7.90 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. మరి గరిష్ఠ వడ్డీ గల టెన్యూర్‌లో రూ.5 లక్షల జమ చేస్తే ఎంతొస్తుంది? లేటెస్ట్ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి? అనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లో ఫ్లాట్లు అమ్మకానికి ఉన్నాయి (ధరలను చూడండి) ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన కెనరా బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. రూ.3 కోట్ల లోపుండే రిటైల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వడ్డీ రేట్లను సవరించినట్లు తెలిపింది. బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం సవరించిన కొత్త వడ్డీ రేట్లను డిసెంబర్ 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది. ఈ సవరణ తర్వాత కెనరా బ్యాంక్ జనరల్ పబ్లిక్‌కు 4 శాతం నుంచి 7.40 శాతం మేర వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు 4 శాతం నుంచి 7.90 శాతం వడ్డీ అందిస్తోంది.





**కెనరా బ్యాంక్ లేటెస్ట్ వడ్డీ రేట్లు..**

కెనరా బ్యాంకులో 7 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ బ్యాంక్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది. 46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లకు 5.25 శాతం, 91 రోజుల నుంచి 179 రోజులకు 5.5 శాతం వడ్డీ ఇస్తోంది. 180 రోజుల నుంచి 269 రోజులకు 6.25 శాతం, 270 రోజుల నుంచి ఏడాదిలోపు డిపాజిట్లకు 6.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఒక సంవత్సరం టెన్యూర్ గల డిపాజిట్లపై 6.85 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఎబిఇక 444 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్ స్కీమ్ ద్వారా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లలోపు డిపాజిట్లకు 6.85 శాతం, 2 ఏళ్ల నుంచి మూడేళ్లలోపు 7.30 శాతం వడ్డీ అందిస్తోంది. ఇక మూడేళ్ల నుంచి 5 ఏళ్లలోపు డిపాజిట్లపై గరిష్ఠంగా 7.40 శాతం వడ్డీ ఇస్తోంది. ఇదే డిపాజిట్లపై సీనియర్ సిటిజనన్లకు 7.90 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 5 ఏళ్ల నుంచి 10 సంవత్సరాల టెన్యూర్ డిపాజిట్లపై 6.70 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

**రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతోస్తుంది?**

కెనరా బ్యాంకులో ప్రస్తుతం మూడేళ్ల నుంచి 5 సంవత్సరాల మధ్య టెన్యూర్ డిపాజిట్లపై గరిష్ఠ వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. జనరల్ పబ్లిక్‌కు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం వడ్డీ అందిస్తోంది. ఇందులో ఒక సాధారణ కస్టమర్ రూ. 5 లక్షలు జమ చేస్తే 5 సంవత్సారల తర్వాత చేతికి అసలు, వడ్డీతో మొత్తం రూ. 6,84,900 వరకు వస్తాయి. ఇక సీనియర్ సిటిజన్లు రూ. 5 లక్షలు జమ చేస్తే 5 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,97,400 వరకు లభిస్తాయి.

## ఊగిసలాటలో మార్కెట్లు!




దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## టాప్-10 సంస్థల్లో తొమ్మిదింటి ఎం-క్యాప్
## రూ.2.29 లక్షల కోట్లు రైజ్.. భారీగా ఎల్ఐసీకి బెనిఫిట్..!

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2,29,589.86 కోట్లు పెరిగింది. ఇందులో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) భారీగా లబ్ధి పొందింది. గతవారం మార్కెట్లలో ర్యాలీ నేపథ్యంలో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 685.68 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు వృద్ధి చెందాయి. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.60,656.72 కోట్లు వృద్ధి చెంది రూ.6,23,202.02 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.39,513.97 కోట్లు పుంజుకుని రూ.13,73,932.11 కోట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.35,860.79 కోట్లు పెరిగి రూ.17,48,991.54 కోట్ల వద్ద ముగిసింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.32,657.06 పెరిగి రూ.9,26,725.90 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20,482 కోట్ల వృద్ధితో 7,48,775.62 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15,858.02 కోట్లు పుంజుకుని రూ.9,17,724.24 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.11,947.67 కోట్లు పెరిగి రూ.5,86,516.72 కోట్ల వద్ద స్థిర పడింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.10,058.28 కోట్లు వృద్ధి చెంది రూ.15,46,207.79 కోట్లకు చేరుకున్నది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.2,555 కోట్లు పెరిగి రూ.5,96,828.28 కోట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,477.5 కోట్లు




వృద్ధి చెంది రూ.7,71,674.33 కోట్లకు చేరింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్ సంస్థగా రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో కొనసాగింది. తర్వాత జాబితాలో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ నిలిచాయి.

## నవంబర్ జీఎస్టీ వసూళ్లలో 8.5 శాతం వృద్ధి..!




దేశీయంగా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి. నవంబర్ నెలలో రూ.1.82 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు రికార్డయ్యాయి. గతేడాది నవంబర్ నెలలో రూ.1.68 లక్షల కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది 8.5 శాతం వృద్ధిరేటు నమోదైంది. ఈ ఏడాది అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు తొమ్మిది శాతం పెరిగి రూ.1.87 లక్షల కోట్లు నమోదు కాగా, ఈ ఏడాది అత్యధికంగా ఏప్రిల్ లో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఏప్రిల్ తర్వాత గరిష్టంగా జీఎస్టీ వసూలు కావడం నవంబర్ నెలలోనే ఫస్ట్ టైం. గత నెలలో వసూలైన రూ.1.82 లక్షల కోట్లలో సీజీఎస్టీ రూ.34,141 కోట్లు, ఎస్జీఎస్టీ రూ.42,047 కోట్లు, ఐజీఎస్టీ రూ.91,828 కోట్లు ఉన్నాయి. సెస్ ల రూపేణా రూ.13,253 కోట్ల వసూళ్లు జరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఫెస్టివ్ సీజన్ కారణంగా గత నెలలో దేశీయ లావాదేవీలు 9.4 శాతం పెరిగి రూ.1.40 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. దిగుమతుల ద్వారా పన్ను వసూళ్లు ఆరు శాతం పెరిగి రూ.42,591 కోట్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే నవంబర్ లో రీఫండ్స్ 8.9 శాతం తగ్గి రూ.19,259 కోట్లకు పరిమితం అయ్యాయి. గతేడాది ఏప్రిల్ %-% నవంబర్ మధ్య కాలంలో రూ.11.81 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదు కాగా, ఈ ఏడాది రూ.12.90 లక్షల కోట్లకు పెరిగింది.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?



ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కప్లైలు కూడా ఇచ్చేస్తుంటాయి.

మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండీషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

# పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్..!




భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర..!ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభంకానున్నది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. దివ్యదక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లంగ యాత్ర పేరుతో స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలో ప్రయాణం నవంబర్ 6న ప్రారంభం కానున్నది. టూర్ ప్యాకేజీలో తొమ్మిదిరోజులు, ఎనిమిది రాత్రుల పాటు పర్యటన కొనసాగుతున్నది. ప్యాకేజీలో తిరువణ్ణామలైలోని అరుణాచలం, రామేశ్వరంలోని రామేశ్వరస్వామి, మధురైలో మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, త్రివేండ్రంలో అనంతపద్మనాభ స్వామి ఆలయం, తిరుచ్చిలో రంగనాథస్వామి, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఈ టూర్ ప్యాకేజీలో పర్యటన హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగులో, కావలి, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలోనూ రైలు ఆగుతుంది. ఇక పర్యటన భారత్ గౌరవ్ టూరిజం రైలులో కొనసాగుతుంది.

### పర్యటన కొనసాగేదిలా..

కార్తీక మాసం ప్రత్యేక దివ్య దక్షిణ్ యాత్ర తొలిరోజు నవంబర్ 6న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదలువుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పర్యాణికులు భారత్ గౌరవ్ రైలులో మొదలవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బోనగిరికి చేరుతుంది. రోజురోజు వేకువ జామున 1.20గంటలకు కావలి రైల్వేస్టేషన్‌కు రైలు వెళ్తుంది. ఉదయం 7.30 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. ఆ తర్వాత హొటల్‌కు చేరుకొని దర్శనాలు పూర్తి చేసుకుంటారు. రాత్రి 10గంటలకు స్టేషన్‌కు చేరుకొని రామేశ్వరానికి ప్రయాణమవుతారు. మూడోరోజు ఉదయం 6.30 గంటలకు కుడాల్‌నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. రామేశ్వర స్వామి దర్శనంతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలకు వీక్షించేందుకు వెళ్తారు. రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగో బస్సు ద్వారా మధురైకి బయలుదేరుతారు. అక్కడ మీనాక్షి అమ్మవారి ఆలయంలో దర్శనాలు చేసుకుంటారు. సాయంత్రం వరకు షాపింగ్ చేసుకోవచ్చు. రాత్రి 11.30గంటలకు కన్యాకుమారికి వెళ్లేందుకు కుడాల్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్తారు. ఐదోరోజు కన్యాకుమారి చేరుకొని హొటల్‌కు వెళ్తారు. ఆ తర్వాత రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్‌ని సందర్శిస్తారు. రాత్రికి కన్యాకుమారిలోనే బస ఉంటుంది. ఆరో రోజు కన్యాకుమారి నుంచి కొచ్వెల్లి చేరుకొని త్రివేండ్రం చేరుకొని అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వెళ్తారు. ఆ తర్వాత కొచ్వెల్లికి చేరుకొని తిరుచిరాపల్లికి వెళ్తారు. ఏడో రోజు శ్రీరంగం చేరుకొని ఆలయానికి వెళ్తారు. లంచ్ చేసుకొని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూరుకి వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. ఎనిమిదో రోజు ఉదయం 8 గంటలకు రేణికుంట చేరుతారు. తొమ్మిదో రోజు వేకువ జామున 2.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

### మూడు కేటగిరిలు.. ప్యాకేజీ ధరలు ఇవే..

ఈ కార్తీక మాసం స్పెషల్ టూర్ ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందిస్తున్నది. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయి. స్లీపర్ కేటగిరికి రూ.14,250, థర్డ్ ఏసీకి రూ.21,900, సెకండ్ ఏసీకి రూ.28,450 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్, హొటల్‌లో బస, బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి. ఇక పర్యాటకులందరికీ ఇన్సురెన్స్ ఉంటుంది. స్లీపర్ కేటగిరిలోని పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. అలాగే, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. థర్డ్ ఏసీలోని వారికి ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం కల్పిస్తారు. కంఫర్ట్ కేటగిరిలోని అందరికీ ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనంలో ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో బుక్ చేసుకునేందుకు %ఐతీఙ్ఙశీబతీఱంఎ.ఞశీఎ% వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది. లేకపోతే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని రైల్వేస్టేషన్లలోని కార్యాలయాల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

# చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.


కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?

అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# ఊగిసలాటలో మార్కెట్లు





దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# మన వంటింట్లో ఉండే ఈ పదార్థాలతోనే కొలెస్ట్రాల్‌ను కడిగేసినట్లు క్లీన్ చేసుకోవచ్చు



రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే గుండెకు ఎంతో కీడు చేస్తాయి. మనం తినే ఆహారాల వల్లే చాలా వరకు రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్, శాచురేటెడ్ కొవ్వులను అధికంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోయి దాంతో గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ బారిన పడతారు. అలాగే ఫైబర్ తక్కువగా తిన్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజువారి దినచర్యలో భాగంగా తీసుకుంటే అధిక కొలెస్ట్రాల్ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల అవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీంతోపాటు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

### వెల్లుల్లి

మనం ఆహారంలో భాగంగా వెల్లుల్లిని అప్పుడప్పుడు తింటుంటాం. అయితే శరీరంలోని కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ లెవల్స్‌ను తగ్గించడంలో వెల్లుల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది. వెల్లుల్లిని రోజూ ఉదయం పరగడుపునే 2 రెబ్బలను తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో ఎల్‌డీఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను, ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గించగలదు. కనుక దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కనుక రోజూ పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినడం అలవాటు చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

### అల్లం

మనం తరచూ అల్లాన్ని కూడా వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పలు రకాల కూరలు, సూప్స్‌తోపాటు టీలోనూ వేస్తుంటాం. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అల్లం గుండె సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అల్లం శరీరంలోని ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తుంది. ఓవరాల్‌గా లిపిడ్ ప్రొఫైల్స్‌ను మెరుగు పరుస్తుంది. కరెంట్ ఫార్మాసూటికల్ డిజైన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ అల్లాన్ని ఏదో ఒక విధంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### పసుపు..

పసుపును కూడా మనం వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇది కూడా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించగలదు. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల పసుపును తింటే గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. రోజూ రాత్రి పాలలో పసుపు కలుపుకుని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో మెంతులు కూడా ఎంతో పనిచేస్తాయి. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మేలు జరుగుతుంది. అదేవిధంగా దాల్చినచెక్క నీళ్లను తాగుతున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె సైతం ఆరోగ్యంగా ఉంటుంది.

# టీ కన్సల్ట్ సదస్సులో 117 ఒప్పందాలు: మంత్రి శ్రీధర్ బాబు



ఆవిష్కర్తలతో పెట్టుబడుదారులను కలిపే సహకార సదస్సు-2024లో 117 ఒప్పందాలు కుదరడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రశంసించారు. టీ కన్సల్ట్ సంస్థ ఆధ్వర్యంలో టీ హబ్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ఆయన శనివారం ప్రారంభించారు. ఆవిష్కర్తలు, పెట్టుబడిదారులను కలిపే ఈ కార్యక్రమం అభివృద్ధికి నూతన మార్గాల అన్వేషణకు సహాయ పడుతున్నదని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. పాలసీ మేకర్లు, ఆవిష్కర్తలు, పరిశ్రమ నేతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సదస్సు ఏర్పాటులో తీవ్రంగా శ్రమించిన టీ కన్సల్ట్ సంస్థ వ్యవస్థాపకుడు సందీప్ మక్తాలను మంత్రి అభినందించారు. కొత్త ఒప్పందాలతో పారిశ్రామిక ప్రగతి దూసుకుపోనున్నదని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఏటీఎమ్ నుంచి పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా ఇది కదా గుడ్ న్యూస్ అంటే




దేశంలో ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ ఖాతా ఉంటుందనే విషయం తెలిసిందే. ఉద్యోగి జీతంలో కొంత మొత్తాన్ని పీఎఫ్ ఖాతాలో జమ చేస్తుంటారు. ఇందుకు వడ్డీని కూడా అందిస్తుంటారు. అయితే పీఎఫ్ ఖాతాలో ఉన్న డబ్బును విత్‌డ్రా చేసుకునే విధానాన్ని మరింత సులభతరం చేసేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందనే విషయం తెలిసిందే. ప్రతీ నెల ఉద్యోగి జీతంలో 12 శాతాన్ని ప్రతీ నెల పీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. యజమాని కంపెనీ కూడా అదే మొత్తంలో జమ చేస్తుంది. పీఎఫ్ ఖాతా అనేది మంచి పొదుపు పథకంలాగా పనిచేస్తుంది. ఇందులో డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీ లభిస్తుంది. ఉద్యోగులకు ఉన్నపలంగా డబ్బు అవసరపడితే ఈ మొత్తాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించారు. సాధారణంగా పీఎఫ్ అకౌంట్‌లో ఉన్న డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి పెద్ద ప్రాసెస్ ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల పనిదినాల తర్వాత అకౌంట్‌లోకి డబ్బు జమ అవుతుంది. ఇదంతా పెద్ద ప్రాసెస్ అయితే ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. సేవింగ్స్ ఖాతా నుంచి ఏటీఎమ్ ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకునే విధంగా పీఎఫ్ ఖాతాలో డబ్బులు విత్‌డ్రా చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఈపీఎఫ్‌వో 3.0 పథకం కింద పీఎఫ్ ఖాతాదారుల కోసం కొత్త సౌకర్యాలను తీసుకువస్తోంది. 3.0 కింద, ఖాతాదారులకు త్వరలో ఏటీమ్ కార్డును పోలిన ఒక కార్డును ఇవ్వనున్నారు. దీని సహాయంతో ఈపీఎఫ్ఓ మెంబర్స్ పీఎఫ్ ఖాతా నుంచి ఏటీఎమ్ నుంచి డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. భారత ప్రభుత్వం త్వరలోనే ఈపీఎఫ్ఓ 3.0 విధానాన్ని అమలు చేయాలని చూస్తోంది. వచ్చే ఏడాది మే-జూన్ నాటికి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఉద్యోగులు పీఎఫ్ మొత్తాన్ని చాలా సులభంగా పొందొచ్చు. అయితే ఇందుకోసం ముందుగా ఏదైనా దరఖాస్తు చేసుకోవాలా.? ఏ అంశాల ఆధారంగా పీఎఫ్ అమౌంట్‌ను అందిస్తారు. లాంటి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ కొత్త విధానానికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# సక్సెస్ అంటే ఇది కదరా మామ రూ.10 వేలతో 32 వేల కోట్ల సామ్రాజ్యం

దేశవ్యాప్తంగా వివాహాల సీజన్ జోరందుకుంది. ముఖ్యంగా భారతీయ వివాహాలు సాంప్రదాయ దుస్తుల గురించి ఆలోచిస్తున్నప్పుడు మన్యవర్ బ్రాండ్ ఇమేజ్ గుర్తుకు వస్తుంది. ఈ ప్రతిష్టాత్మక బ్రాండ్‌ను రవి మోడీ స్థాపించారు. అతను తన సంస్థ వేదాంత్ ఫ్యాషన్స్ ద్వారా సాంప్రదాయ భారతీయ ఫ్యాషన్‌లో ఒక సామ్రాజ్యాన్ని నిర్మించాడు. అతని సక్సెస్ స్టోరీ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. వేదాంత్ ఫ్యాషన్స్ 2002లో కోల్‌కతాలో స్థాపించారు. ఈ కంపెనీ మాన్యవర్, మోహే, మంథన్, మెబాజ్, త్వమేవ్ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ద్వారా అమ్మకాలు సాగిస్తుంది. మోడీ నాయకత్వంలో కంపెనీ కొత్త శిఖరాలకు చేరుకుంది. 2022లో విజయవంతమైన ఐపీఓకు వెళ్లడంతో ఈ విజయం బ్రాండ్ ప్రాముఖ్యతను పెంచడమే కాకుండా భారతదేశంలోని అత్యంత సంపన్న వ్యక్తులలో ఒకరిగా మోడీని చేసింది. రవి మోడీ వ్యవస్థాపక ప్రయాణం చాలా నిరాడంబరంగా ప్రారంభమైంది. 13 సంవత్సరాల వయస్సులో అతను తన తండ్రి బట్టల దుకాణంలో సేల్స్‌పర్సన్‌గా పని చేయడం ప్రారంభించాడు. కొన్ని సంవత్సరాల తరువాత అతను తన సొంత వ్యాపారం ప్రారంభించటానికి తన తల్లి నుంచి రూ. 10,000 అప్పు తీసుకున్నాడు. అలాగే చివరికి వేదాంత్ ఫ్యాషన్స్‌ని స్థాపించాడు. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ మాన్యవర్ షోరూమ్స్‌ను స్థాపించాడు. అలా పెళ్లి, పండుగ దుస్తులకు కొనుగోలు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌గా స్థిరపడింది. మాన్యవర్ షోరూమ్‌లో కుర్తాలు, షేర్వాణీలు, జాకెట్లు, లెహంగాలు, చీరలు కొనుగోలుకు అందుబాటులో ఉంటాయి. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ, రణవీర్ సింగ్, అలియా భట్, కార్తీక్ ఆర్యన్ వంటి బాలీవుడ్ ప్రముఖులు ఈ బ్రాండ్ యాడ్స్ చేయడంతో మాన్యవర్ ద్వారా బ్రాండ్ మరింత ప్రజాదరణ పొందింది. వేదాంత్ ఫ్యాషన్స్ భారతదేశంలోని 248 నగరాల్లో 662 దుకాణాలు, 16 అంతర్జాతీయ అవుట్‌లెట్‌లతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం కంపెనీ విలువ రూ.32,000 కోట్లు కాగా , మోదీ వ్యక్తిగత నికర విలువ దాదాపు రూ.28,000 కోట్లకు చేరుకుంది. ఏప్రిల్ 2023 నాటికి అతను భారతదేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో 64వ స్థానంలో, ఫోర్బ్స్‌కు సంబంధించిన ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 1,238వ స్థానంలో ఉన్నాడు.

# ఆసియా అభివృద్ధి బ్యాంకు వద్ద కేంద్రం 98 మిలియన్ల రుణం ఎందుకంటే




ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) వద్ద కేంద్ర ప్రభుత్వం 98 మిలియన్ డాలర్ల రుణం తీసుకున్నది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపు కోసం కేంద్రం ఈ రుణం తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ శుక్రవారం ప్రకటించింది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపునకు.. ఆయా పంటలకు చీడ పీడల నివారణకు ఈ రుణం ఉపయోగిస్తామని ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 'బిల్డింగ్ ఇండియా'స్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్' అనే అంశంపై జరిగిన ఒప్పందం మీద ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి జుహీ ముఖర్జీ, ఏడీబీ ఇండియా ప్రతినిధి కైవై యేయో సంతకాలు చేశారు. ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత జూహీ ముఖర్జీ స్పందిస్తూ.. 'రైతులకు ఆరోగ్యకరమైన పంటల దిగుబడి పెంచడానికి ఏడీబీ నిధులను వినియోగిస్తాం' అని పేర్కొన్నారు. భారత్ ఆత్మ నిర్భర్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ (సీపీపీ) కింద ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఏడీబీ ప్రతినిధి కైవే యేయో తెలిపారు.

# ఏడు నెలల్లో 50 శాతం పెరిగాయ్ పసిడి రుణాలకు ఫుల్ డిమాండ్: ఆర్బీఐ



బంగారంపై రుణాలు తీసుకునేవారి సంఖ్య భారీగా పెరిగారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడు, అత్యవసర అవసరాలకోసం బంగారమే పరమావధిగా కనిపిస్తున్నది. సామాన్యుడి నుంచి సంపన్నవర్గాల వరకు బంగారం ఉంటేచాలు బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలకాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు కూడా ఈ రుణాలపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థను కూడా నెలకొల్పాయి. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గడిచిన ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతం మేర పెరిగాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అక్టోబర్ 18, 2024 నాటికి పసిడి రుణాలు రూ.1,54,282 కోట్లుగా ఉన్నాయి. మార్చి 2024 నాటికి మొత్తం బంగారం రుణాలు రూ.1,02,562 కోట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైనదాంతో పోలిస్తే గోల్డ్ లోన్లు 56 శాతం అధికమయ్యాయి. గడిచిన ఏడు నెలల్లో బంగారం రుణాలు రాకెట్ వేగంతో దూసుకుపోయాయని, ఇందుకు ప్రధాన కారణం ఎన్‌బీఎఫ్‌సీ సంస్థలు అన్‌సెక్యూర్డ్ లోన్ల కంటే సెక్యూర్డ్ లోన్లపై ప్రత్యేక దృష్టి సారించడం వల్లనే పెరిగాయని బ్యాంకర్ వెల్లడించారు. అలాగే బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోవడంతో రుణ గ్రహీతలు బంగారాన్ని తాకట్టుపెట్టుకొని ఇతర రుణాలను తీర్చుకుంటున్నారని తెలిపారు. పసిడి రుణాల పాలసీలు, విధానాల్లో లోపాలు ఉంటే వచ్చే మూడు నెలల్లో సరిదిద్దుకోవాలని గత నెలలో రిజర్వు బ్యాంక్ అన్ని బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలకు సూచించింది.

### గృహ రుణాలు కూడా..

బంగారం రుణాలతోపాటు గృహ రుణాలకు కూడా డిమాండ్ నెలకొన్నది. గత నెల చివరినాటికి దేశవ్యాప్తంగా రూ.28.7 లక్షల కోట్ల గృహ రుణాలు తీసుకున్నారు. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 12.1 శాతం పెరిగాయి. దీంతోపాటు క్రెడిట్ కార్డు ద్వారా తీసుకునే రుణాలు ఏడాది ప్రాతిపదికన 9.2 శాతం ఎగబాకి రూ.2.81 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆన్‌లైన్ ద్వారా జరిపే లావాదేవీలు అధికంగా ఉండటం ఇందుకు కారణమని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది.

### వ్యక్తిగత రుణాలకు దూరం

బంగారం రుణాలతో పోలిస్తే వ్యక్తిగత రుణాలు తీసుకునేవారు తగ్గుముఖం పడుతున్నారు. ముఖ్యంగా ఈ రుణాలపై రిజర్వు బ్యాంక్ షరతులు విధించడంతో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు ఇవ్వడానికి జంకుతున్నాయి. ఇటీవలకాలంలో దేశవ్యాప్తంగా వ్యక్తిగత రుణాలు మొండి బకాయిలు అధికంగా ఉండటంతో సెంట్రల్ బ్యాంక్ పలు కీలక చర్యలు తీసుకున్నది. దీంతో వ్యక్తిగత రుణాలు 3.3 శాతం తగ్గాయని తెలిపింది. మొత్తంమీద బ్యాంకింగ్ రుణాలు 4.9 శాతం అధికమై రూ.172.4 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# అత్యధికంగా మహిళా ఐటీఆర్ దాఖలు చేసిన రాష్ట్రం ఏదో తెలుసా అన్ని రాష్ట్రాల్లో అదొక్కటి మాత్రం కామన్ పాయింట్



2019-20 నుండి భారతదేశంలో మహిళల ఆదాయపు పన్ను ఫైలర్లు 25% పెరిగారు. మహారాష్ట్ర అత్యధిక వాటాను కలిగి ఉన్నట్లు తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నివేదక విడుదల చేసింది. మహారాష్ట్రలో అత్యధికంగా 6.88 లక్షల మంది మహిళా ఐటీఆర్ దాఖలు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నివేదక విడుదల చేసింది. 2019-20లో 29.94 లక్షల నుండి 2023-24లో 36.83 లక్షలకు పెరిగింది. మహారాష్ట్ర జాతీయ సగటు కంటే 23 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఐటిఆర్ వెబ్‌లో 4.62 లక్షల మంది మహిళలు చేరడంతో ఉత్తరప్రదేశ్ తర్వాతి స్థానంలో ఉంది. ఆ రాష్ట్రం 29 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2019-20లో 15.81 లక్షల నుండి 2023-24లో 20.43 లక్షలకు పెరిగింది. 24 శాతం జంప్‌తో 4.41 లక్షల మంది మహిళా ఐటీఆర్ ఫైలర్లతో గుజరాత్ మూడో స్థానంలో నిలిచింది. 2023-24లో, అత్యధిక మహిళా ఐటీఆర్ దాఖలు చేసిన రాష్ట్రంగా మహారాష్ట్ర (36.83 లక్షలు), గుజరాత్ (22.50 లక్షలు), ఉత్తరప్రదేశ్ (20.43 లక్షలు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అత్యల్ప మూడు ప్రాంతాలు లడఖ్ (205)బీ లక్షద్వీప్ (1,125), మిజోరం (2,090) ఉన్నాయి. అయితే బీజేపీ పాలిత రాష్ట్రాలు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో అధికంగా మహిళలు ఐటీఆర్ దాఖలు చేయడం విశేషం 2019-20లో కూడా ఈ రాష్ట్రాలు %-% మహారాష్ట్ర (29.94 లక్షలు), గుజరాత్ (18.08 లక్షలు), ఉత్తరప్రదేశ్ (15.81 లక్షలు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి లడఖ్ (30), మిజోరం (1,068), లక్షద్వీప్ (1,108) చివరి మూడు స్థానాల్లో ఉన్నాయి. లడఖ్‌లో మహిళా ఐటీఆర్ ఫైలర్ల పెరుగుదల శాతం పరంగా అతిపెద్ద జంప్‌ను చూసింది. 2019-20లో యూనియన్ టెరిటరీలో కేవలం 30 మంది మహిళా ఐటీఆర్ ఫైలర్లు ఉన్నారు. ఇది 2023-24లో 205కి దాదాపు ఏడు రెట్లు పెరిగింది. 2021-22లో లో 269 మంది మహిళా ఐటీఆర్ దాఖలు చేసే వారి సంఖ్య గరిష్ట స్థాయికి చేరుకుంది. మిజోరంలో, 2019-20 (1,068), 2023-24 (2,090) మధ్య మహిళా దాఖలు చేసే వారి సంఖ్య రెట్టింపు అయింది. వారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే వ్యక్తుల సంఖ్యలో స్థిరమైన పెరుగుదల, విస్తరిస్తున్న పన్ను బేస్ కనిపిస్తుంది. అనేది ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయ వివరాలు.. అటువంటి ఆదాయంపై చెల్లించిన పన్నులు ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయబడే నిర్దేశిత ఫారమ్.. ఇది క్యారీ-ఫార్వర్డ్ ఆఫ్ లాస్, క్లెయిమ్ రీఫండ్‌ను ఆదాయపు పన్ను శాఖ నుండి కూడా అనుమతిస్తుంది. నిర్దిష్ట మినహాయింపులు తగ్గింపులను పరిగణనలోకి తీసుకునే ముందు, గరిష్ట మినహాయింపు పరిమితిని మించి ఆదాయం ఉన్న ప్రతి వ్యక్తికి వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయడం తప్పనిసరి.

# దూసుకెళ్తున్న భారత్ చరిత్రలో మొదటి సారిగా రూ. 1 ట్రిలియన్‌కు చేరుకున్న నిధుల సేకరణ



క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ మార్గం ద్వారా నిధుల సేకరణ క్యాలెండర్ ఇయర్ 2024 (24)లో రూ. 1 ట్రిలియన్ (లక్ష కోట్లు) మార్కును దాటింది.. ఈ మార్గం ద్వారా చరిత్రలో ఎన్నడూ లేని అత్యధిక మొత్తం.. ప్రస్తుత సంవత్సరంలో వచ్చింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ డేటా ప్రకారం..24లో ఇప్పటివరకు 80 కంపెనీలు రికార్డు స్థాయిలో రూ. 1.13 ట్రిలియన్‌లను సేకరించాయి.. ఇది 23లో 35 కంపెనీలు రూ. 38,220 కోట్లను సేకరించిన అదే కాలంతో పోలిస్తే మూడు రెట్లు అధికం. 20లో 25 కంపెనీలు మార్గం ద్వారా రూ. 80,816 కోట్లను సమీకరించినప్పుడు మునుపటి గరిష్ట స్థాయి కంటే.. ఎక్కువగా ఉన్నట్లు చూపిస్తోంది. రియల్ ఎస్టేట్ డెవలపర్ గోద్రేజ్ ప్రాపర్టీస్, కేబుల్ వైర్ ఫర్మ్ ఇండస్ట్రీస్ ప్రస్తుత / ఓపెన్ లను (విజయవంతంగా అమలు చేస్తే) పరిగణనలోకి తీసుకుంటే, మొత్తం రూ. 8,000 కోట్లు,24లో మార్గం ద్వారా సేకరించిన మొత్తం రూ. 1.21 ట్రిలియన్ మార్క్ డేటా చూపిస్తుంది. "సెకండరీ మార్కెట్‌లకు 24 మంచి సంవత్సరం, పుష్కలమైన లిక్విడిటీ మధ్య నిధులను సేకరించడానికి ప్రమోటర్లకు గొప్ప సంవత్సరం. చాలా మంది ప్రమోటర్లు అలానే చేసారు సెకండరీ మార్కెట్‌లలోని తేలికను వారి ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారు. భవిష్యత్ ఉపయోగం కోసం నిధులను సేకరించారు" అని స్వతంత్ర మార్కెట్ విశ్లేషకుడు అంబరీష్ బలిగా వివరించారు. అంతకుముందు నవంబర్‌లో, వోకార్డ్, వరుణ్ బెవరేజెస్, జొమాటో కూడా రూ. 17,000 కోట్లను సమీకరించాయి. ప్రస్తుత నెలలో ఇప్పటివరకు సేకరించిన మొత్తం రూ. 25,000 కోట్లకు (గోద్రెజ్ ప్రాపర్టీస్ %-% కెఇఐ ఇండస్ట్రీస్ క్యూఐపిలతో సహా) ఇది రెండవ అత్యధిక మొత్తం. ఒక్క నెలలో గరిష్ట స్థాయికి చేరింది. అక్టోబర్ 2024 వరకు 77 కంపెనీలు క్యూఐపి మార్గం ద్వారా రూ.96,321 కోట్లు సమీకరించాయి. అంతకుముందు ఆగస్టు 2020లో, మొత్తం ఆరు కంపెనీలు రూ. 39,032 కోట్లను సేకరించాయి.. ఇది ఒక్క నెలలో %ుఖా%ల ద్వారా సేకరించిన అత్యధిక మొత్తం డేటా చూపిస్తుంది.

### నిధుల విస్తరణ..

మార్గం ద్వారా నిధులను సేకరించిన చాలా కంపెనీలు ఆదాయాన్ని ప్రధానంగా తిరిగి చెల్లింపు లేదా ముందస్తు చెల్లింపు కోసం ఉపయోగించాలని భావిస్తున్నాయి.. తద్వారా వృద్ధి అవకాశాలను ఉపయోగించుకునేందుకు సంబంధిత బ్యాలెన్స్ షీట్‌లను బలోపేతం చేస్తాయి. అంతే కాకుండా, ఈ కంపెనీలు సేకరించిన ఆదాయాన్ని మూలధన వ్యయం, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కూడా ప్లాన్ చేస్తున్నాయి. "తరచుగా బుల్లిష్ మార్కెట్ల ఉత్పత్తిగా పరిగణిస్తారు.. వాల్యుయేషన్లు ఎక్కువగా ఉన్నప్పుడు, మార్కెట్లు పైకి వెళ్లినప్పుడు లు వృద్ధి చెందుతాయి. ఎందుకంటే వ్యాపారాలు కనిష్ట పలుచనతో ఈక్విటీని పెంచుకోవడానికి ఇది ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది" అని ఈక్వెంటిస్ వెల్త్ అడ్వైజరీ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ గోయెల్ అన్నారు. యొక్క రూ. 8,500 కోట్ల ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో అతిపెద్ద ఇష్యూలలో ఒకటి. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్ కంపెనీ ఆదాయాన్ని డార్క్ స్టోర్స్, వేర్‌హౌస్‌ల ఏర్పాటు, నిర్వహణ కోసం ఖర్చుల కోసం ఉపయోగించాలని ప్రతిపాదిస్తుంది.. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాఫ్ట్‌వేర్, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధితో సహా వ్యాపార సమర్పణలు, సాంకేతిక అవస్థాపన, సామర్థ్యాలలో పెట్టుబడి అంతటా ప్రకటనలు, మార్కెటింగ్, బ్రాండింగ్ కార్యక్రమాల కోసం.. ప్రయత్నిస్తుంది. గోద్రెజ్ ప్రాపర్టీస్, మరోవైపు, భూమి/లేదా భూమి అభివృద్ధి హక్కుల సేకరణ కోసం అలాగే.. సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం రూ. 6,000 కోట్ల ని ప్రారంభించింది.

### ముందుకు అదానీ..

ఇదిలా ఉండగా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఆగస్టులో %ుఖా% ద్వారా రూ. 8,373 కోట్లను సమీకరించింది. ఇది భారతీయ విద్యుత్ రంగంలో అతిపెద్ద నిధుల సేకరణగా నిలిచింది. అదానీ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ కూడా అక్టోబర్‌లో క్యూఐపీ ద్వారా రూ.4,200 కోట్లు సమీకరించింది. వేదాంత రూ. 8,500 కోట్లు సమీకరించింది.. సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ ఈ ఏడాది ప్రారంభంలో %ుఖా% ద్వారా రూ. 4,938 కోట్ల మూలధనాన్ని సమీకరించింది. ఆసక్తికరంగా, జూలై నుంచి 42 కంపెనీలు 72,293 కోట్ల రూపాయలను సేకరించాయి. ఇది %ుఖా% ద్వారా 69 శాతం మొత్తం నిధుల సమీకరణకు కారణమైంది. ఈ కాలంలో, సెన్సెక్స్ దాదాపు 79,000 స్థాయిల వద్ద ఫ్లాట్‌గా ఉంది. బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెప్టెంబర్ 27న తాకిన రికార్డు గరిష్ట స్థాయి 85,978.25 నుంచి 8 శాతం సరిదిద్దుకుంది. "25లో ముందుకు వెళితే, సెకండరీ మార్కెట్లు ఎలా ఉంటాయి అనే దానిపై చాలా ఆధారపడి ఉంటుంది. నిధుల సమీకరణ కోసం మార్గం సంస్థలకు అందుబాటులో ఉండేలా బూయెంట్ మార్కెట్‌లు నిర్ధారిస్తాయి" అని ఈక్వినామిక్స్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, పరిశోధనా అధిపతి జి చొక్కలింగం అన్నారు. రికార్డు ఇన్‌ఫ్లోలు, బలమైన వ్యాపార దృక్పథంతో, మార్కెట్లు, రాబోయే కొద్ది నెలల్లో దాదాపు రూ. 1.5 ట్రిలియన్ల క్యూఐపిని పెంచే అవకాశం ఉందని గోయెల్ చెప్పారు. "పట్టణం %-% ఉత్తమ వేలం పూర్తి స్వింగ్‌లో ఉన్నట్లు అనిపిస్తుంది-"వస్తువులు" (వ్యాపారాలు) గతంలో కంటే మరింత ఆశాజనకంగా కనిపిస్తున్నాయి" అని ఆయన చెప్పారు.

### రూ. 6వేల కోట్లను కోరుతున్న

ముంబైకి చెందిన రియల్ ఎస్టేట్ మేజర్ గోద్రెజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ షేర్ల క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ.6,000 కోట్లను సమీకరించనుంది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం , సూచిక ఇష్యూ పరిమాణం దాదాపు 23.1 మిలియన్ షేర్లు, ఈక్విటీ షేరుకు రూ. 2,595 సూచిక ఆఫర్ ధరతో జారీ చేయబడుతుంది. ప్రీ-ఇష్యూ బాకీ ఉన్న ఈక్విటీ షేర్ క్యాపిటల్ 8.3 శాతం ఉంటుంది. షేర్ల లాక్-అప్ వ్యవధి 30 రోజులు ఉండనుంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ అనేది మూలధనాన్ని పెంచే సాధనం, ఇది ప్రధానంగా భారతదేశంలో, దక్షిణాసియాలోని ఇతర ప్రాంతాలలో ఉపయోగిస్తారు.. క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ ప్లేస్మెంట్ అనేది భారతదేశంలోని లిస్టెడ్ కంపెనీలు ఈక్విటీ షేర్లు, పూర్తిగా లేదా పాక్షికంగా కన్వర్టిబుల్ డిబెంచర్లు లేదా క్వాలిఫైడ్ వివరాలను వెల్లడిస్తుంది.. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ అనేది మూలధనాన్ని పెంచే సాధనంగా పేర్కొంటారు.. అనేది మార్కెట్ రెగ్యులేటర్‌లకు చట్టపరమైన వ్రాతపనిని సమర్పించాల్సిన అవసరం లేకుండానే లిస్టెడ్ కంపెనీలకు మూలధనాన్ని సమీకరించడానికి ఒక మార్గంగా పేర్కొంటారు. దీని ద్వారా లిస్టెడ్ కంపెనీ ఈక్విటీ షేర్‌లను పూర్తిగా, పాక్షికంగా మార్చగలిగేలా జారీ చేయవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com